


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX


పవన్ కల్యాణ్‌కు ధన్యవాదాలు తెలిపిన ముఖ్యమంత్రి చంద్రబాబు




ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 90 | మంగళవారం 31 - 03 -2026 | పేజీలు : 12 | వెల-3


# ఖర్గ్ ద్వీపాన్ని స్వాధీనం చేసుకుంటాం




## అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంచలన ప్రకటన

ఇరాన్‌కు అత్యంత కీలకమైన, ఆర్థిక జీవనాడి అయిన ఖర్గ్ ద్వీపాన్ని అమెరికా స్వాధీనం చేసుకునే అవకాశం ఉందని అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఒక్కసారి తీవ్ర దాడులు మొదలుపెడితే, ఖర్గ్ ద్వీపాన్ని చాలా తేలికగా స్వాధీనం చేసుకుంటామని అన్నారు. 'ఖర్గ్ ద్వీపాన్ని స్వాధీనం చేసుకోవడం అమెరికాకు పెద్ద విషయం కాదు. మా ఎదుట చాలా ఆప్షన్లు ఉన్నాయి. ఆ ద్వీపాన్ని మేం స్వాధీనం చేసుకోవచ్చు.. చేసుకోకపోవచ్చు. కొన్నాళ్లు మా ఆధీనంలో ఉంచుకోవచ్చు. ఇరాన్ వద్ద ఆత్మరక్షణ కోసం ఇంకేమీ మిగలలేదని అనుకోవడం లేదు. కానీ, ఒక్కసారి మేం దాడి మొదలుపెడితే.. ఖర్గ్ ద్వీపాన్ని చాలా సులభంగా స్వాధీనం చేసుకుంటాం. ఇరాన్‌పై భూతల దాడులు చిట్టచివరి ఆప్షన్ మాత్రమే' అని ట్రంప్ పేర్కొన్నారు అంతేకాదు.. ఇరాన్ హర్మూజ్‌లో టోలు వసూలుచేస్తున్నట్లు వచ్చిన వార్తల పైనా ట్రంప్ స్పందించారు.




### హైదరాబాద్,చెన్నైని మించి అమరావతి అభివృద్ధి

# నాయుడుపేటలో ఇళ్ల పంపిణీ

- యువత రాజకీయాల్లోకి రావాలి...
- టిడిపి అవకాశం ఇస్తుంది
- పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యం
- సూల్లూరుపేటలో టిడ్కో ఇళ్లను పంపిణీ
- రాష్ట్రవ్యాప్తంగా 2,50,893 మందికి సొంతిల్లు
- ఇండ్ల పండగ జరుగుతోందన్న సిఎం చంద్రబాబు
- గత వైసిపిది పనికిమాలిన ప్రభుత్వం అంటూ విమర్శలు

రాజధాని అమరావతిని హైదరాబాద్, చెన్నై కంటే గొప్పగా తయారు చేసే బాధ్యత మేము తీసుకుంటాం అని సిఎం చంద్రబాబు అన్నారు. యువతకు ఇదే ఆహ్వానం. టీడీపీలోకి వస్తే అవకాశాలు కల్పిస్తాం అన్నారు. యువత రాజకీయాల్లోకి రావాలన్నారు. వైసీపీలాంటి పనికిమాలిన ప్రభుత్వాన్ని ఎప్పుడూ

## మూలపేట పోర్టు 70శాతం పూర్తి చేశాం

- వైసిపి క్రెడిట్ చోరీకి యత్నిస్తోంది
- హోంమంత్రి వంగలపూడి అనిత



## పెరంబూర్ నుంచి విజయ్ నామినేషన్

- భారీగా తరలివచ్చిన అభిమానులు
- డిఎంకె పాలనలో ప్రజలకు రక్షణ లేదని విమర్శలు
- 404 కోట్ల స్థిరచరాస్థులు ఉన్నట్లు అఫిడవిట్ దాఖలు




## మూలపోర్టు పట్ల కూటమి నిర్లక్ష్యం

### మాజీమంత్రి బొత్స విమర్శలు

కూటమి నేతలు స్వార్థంతో వ్యవహరిస్తున్నారని వైసిపి మాజీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ఆరోపించారు. వైసిపి హయాంలో నాలుగు పోర్టుల నిర్మాణం చేపట్టామని, ప్రభుత్వానికి కనువిప్పు కలగాలనే ఈ సభ పెట్టామని అన్నారు. ఈ సందర్భంగా నౌపాడ, శ్రీకాకుళం జిల్లా లో ఆయన మీడియాతో



# నక్సలిజం దాదాపు అంతమైంది:

### లోక్ సభలో అమిత్ షా ప్రకటన

నక్సలిజం దాదాపు అంతమైందని కేంద్రమంత్రి అమిత్ షా తెలిపారు. ఆయుధాలు పట్టుకుంటే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని నక్సలిజాన్ని సమర్థించేవాళ్లు తెలుసుకోవాలని హితవు పలికారు. ఆపరేషన్ కగార్, నక్సలిజం నిర్మూలన చర్యలపై ఆయన లోక్‌సభలో మాట్లాడుతూ, మావోయిస్టులకు



# లక్ష కోట్ల ప్రజాధనం వృథా

### కాళేశ్వరం ప్రాజెక్టుపై కేంద్రమంత్రి సంచలన వ్యాఖ్యలు

కాళేశ్వరం ప్రాజెక్టుపై కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ ప్రాజెక్టుపై రాజ్యసభలో ఆయన మాట్లాడుతూ, లక్ష కోట్ల ప్రజాధనం వృథాగా నీళ్లలో పోశారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు లోపాలను కేంద్ర బృందం అధ్యయనం చేస్తున్నట్లు తెలిపారు. కాళేశ్వరం వైఫల్యానికి ప్లానింగ్,



# దక్షిణ సూడాన్‌లో నరమేధం... 70 మంది మృతి

దక్షిణ సూడాన్‌లో మారణహోమం చోటుచేసుకుంది. రాజధాని జుబాకు సుమారు 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న జెబెల్ ఇరాక్ బంగారు గని వద్ద గుర్తుతెలియని సాయుధ దుండగులు జరిపిన దాడిలో 70 మందికి పైగా పౌరులు ప్రాణాలు కోల్పోయారు. మృతుల సంఖ్య 85 వరకు ఉండొచ్చని కొన్ని అనధికారిక వర్గాలు చెబుతున్నాయి. ప్రాథమిక నివేదికల ప్రకారం, బంగారు గని వద్ద తలెత్తిన ఒక వివాదమే ఈ దాడికి కారణమైంది.



# థ్యాంక్యూ త్రిస్సూర్..

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన కేరళ పర్యటనను విజయవంతంగా ముగించారు. ఈసందర్భంగా త్రిస్సూర్ ప్రజలు తనకు అందించిన అపూర్వ స్వాగతంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. త్రిస్సూర్‌లో ఆదివారం జరిగిన ర్యాలీ భారీ విజయం సాధించడంపై అక్కడి ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ,



# మూలపోర్టు పట్ల కూటమి నిర్లక్ష్యం

మాట్లాడుతూ.. మూలాపేట పోర్టు రాష్ట్ర అభివృద్ధికి కీలమని, వలసలు నివారించేందుకే మూలాపేట పోర్టును మాజీ సిఎం వైసిపి జగన్ మోహన్ రెడ్డి నిర్మించారని, తమ హయాంలోనే 70 శాతం పోర్టు నిర్మాణం జరిగిందని బొత్స తెలియజేశారు. జగన్ కు క్రెడిట్ వస్తుందనే పనులు నిలిపివేయడం దారుణమని విమర్శించారు. రైతులకు కనీసం ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వడం లేదని, పేరుకే సూపర్ హిట్, ఒక్క పేదవాడికి న్యాయం జరగలేదని మండిపడ్డారు. పోర్టు చూస్తామంటే టిడిపికేంటి బాధ టిడిపి ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బంది ఏంటి? అని ప్రశ్నించారు. వైసిపి ప్రభుత్వాన్ని ఎందుకు ఆపుతున్నారు? భయంతో ఎన్నాళ్లు పాలిస్తారు? అని ప్రశ్నించారు. విశాఖకు డేటా సెంటర్ ను ఎవరు తెచ్చారో అదానే చెప్పారని బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు.

# నక్సలిజం దాదాపు అంతమైంది:

ఒకప్పుడు కంచుకోటగా ఉన్న ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్‌లో నక్సలిజం దాదాపు అంతమైందని తెలిపారు. సమాజంలో అన్యాయాలకు పరిష్కార మార్గాలు రాజ్యాంగంలో ఉన్నాయని తెలిపారు. ఆయుధాలు పట్టడం సరైన చర్య కాదని ఆయన పేర్కొన్నారు. చర్చల ద్వారా సమస్యలు పరిష్కారమవుతాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సుదీర్ఘ కాలం అధికారంలో ఉన్నా, ఆదివాసీల జీవితాల్లో ఎలాంటి మార్పు రాలేదని విమర్శించారు. ఎన్డీయే వచ్చాక గిరిజనుల జీవితాల్లో మార్పులు వచ్చాయని అన్నారు. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో ఎందుకు అభివృద్ధి జరగలేదో చెప్పాలని నిలదీశారు.నక్సలిజం పేదరికం వల్ల విస్తరించలేదని అమిత్ షా పేర్కొన్నారు. మావోయిస్టులు పలు ప్రాంతాల్లో సమాంతర ప్రభుత్వాన్ని నడిపారని, అభివృద్ధి పనులను అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను ఓటు వేయకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. మావోయిస్టులతో చర్చలు జరపాలని కొందరు కోరుతున్నారని, కానీ వారి హింసకు బలైన వారి గురించి మాట్లాడటం లేదని విమర్శించారు.నక్సలిజాన్ని దెబ్బతీసిన ఘనత ప్రధానంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బలగాలకే దక్కుతుందని అన్నారు. "సమస్యలను ఆయుధాల ద్వారా కాదు, చర్చల ద్వారానే పరిష్కరించగలం" అని ఆయన పిలుపునిచ్చారు. అయితే ఆయుధాలు విడిచిపెట్టిన వారితో మాత్రమే చర్చలు జరుపుతామని స్పష్టం చేశారు. బస్తర్‌లోని ఆదివాసీలకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలను అందిస్తోందని అన్నారు. ఇది మోదీ ప్రభుత్వమని, ఆయుధాలు పట్టుకుంటామంటే కుదరదని స్పష్టం చేశారు. ఆదివాసీల అభివద్ధి జరగలేదని కాంగ్రెస్ నాయకులు అంటున్నారని, కానీ 60 ఏళ్లు వారే పాలించారని గుర్తించాలని ఎద్దేవా చేశారు. ఇప్పుడు తమపై నిందలు మోపే ప్రయత్నం సరికాదని అన్నారు. ఏడాది కాలంలో 706 మంది మావోయిస్టులు మృతి చెందారని, 4800 మంది లొంగిపోయారని అమిత్ షా ప్రకటించారు.

# లక్ష కోట్ల ప్రజాధనం వృథా:

డిజైన్ లోపాలు కారణమని అన్నారు. కాళేశ్వరంను జాతీయ ప్రాజెక్టుగా చేపట్టాలని రాజ్యసభలో బీఆర్ఎస్ ఎంపీ సురేశ్ రెడ్డి కోరారు. ఈ నేపథ్యంలో కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో ప్రజాధనం వృథా అయిందని ఆరోపించారు. కాగా, ఈ ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై సీబీఐతో విచారణ జరిపించాలని ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ ఇంకా మాట్లాడుతూ, జల్ జీవన్ నిధుల వినియోగంలో తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం మూడేళ్ళుగా ఒక్క ప్రతిపాదన పంపించలేదని అన్నారు. తెలంగాణ వద్ద జల్ జీవన్ మిషన్ నిధులు రూ.873 కోట్లు ఉన్నట్లు తెలిపారు. అంత పెద్ద మొత్తంలో నిధులు ఉన్నప్పటికీ రూ.194 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారని విమర్శించారు.

# థ్యాంక్యూ త్రిస్సూర్..

ఈ స్పందన కేరళ రాజకీయాల్లో రాబోయే మార్పునకు సంకేతమని అభివర్ణించారు. ఈ మేరకు తన పర్యటనకు సంబంధించిన ఓ ప్రత్యేక వీడియోను తన అధికారిక 'ఎక్స్' ఖాతాలో పంచుకున్నారు. త్రిస్సూర్ వీధుల్లో ఆదివారం జరిగిన రోడ్ షో, బహిరంగ సభకు వేలాదిగా తరలివచ్చిన ప్రజలకు ప్రధాని తన వీడియో సందేశంలో హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కేరళ ప్రజల ఆశీస్సులు తనకు కొత్త శక్తిని ఇచ్చాయని పేర్కొన్నారు. రాష్ట్రంలోని యువత, మహిళలు అభివృద్ధి, సుపరిపాలనపై ఉంచిన నమ్మకానికి ఈ ర్యాలీ నిదర్శనమని అన్నారు. కేరళ సంస్కృతి, ఆధ్యాత్మిక వారసత్వాన్ని ప్రశంసించిన మోదీ, రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పునరుద్ఘాటించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కేరళలో పట్టు సాధించాలని బీజేపీ తీవ్రంగా ప్రయత్నిస్తున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా త్రిస్సూర్ ప్రాంతంపై పార్టీ ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఈ క్రమంలో ప్రధాని పర్యటనకు లభించిన అనూహ్య స్పందన, పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

## దక్షిణ సూడాన్‌లో నరమేధం... 70 మంది మృతి

సాయుధ దుండగులు ఒక్కసారిగా పౌరులపై విచక్షణారహితంగా కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో అనేక మంది తీవ్రంగా గాయపడగా, వారిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. ఈ ప్రాంతంలోని గనిపై దాడి జరగడం ఇది రెండోసారి. దక్షిణ సూడాన్‌లో 2018 శాంతి ఒప్పందం ఉల్లంఘనలు పెరిగిపోతున్న నేపథ్యంలో ఇలాంటి హింసాత్మక ఘటనలు సాధారణమయ్యాయని విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ గనుల తవ్వకాలు, స్థానిక యువత మధ్య విభేదాలు, వివిధ సాయుధ గ్రూపుల ఆధిపత్య పోరు వంటివి తరచూ ఘర్షణలకు దారితీస్తున్నాయి. ఈ ఘటనపై దక్షిణ సూడాన్ ప్రభుత్వం ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. అయితే, దేశ మైనింగ్ మంత్రిత్వ శాఖ ఈ దాడిపై పూర్తిస్థాయి విచారణకు ఆదేశించినట్లు సమాచారం. ఈ దాడి దేశంలోని బలహీనమైన శాంతి ప్రక్రియకు మరింత విఘాతం కలిగిస్తుందని అంతర్జాతీయ సమాజం ఆందోళన వ్యక్తం చేస్తోంది. దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి.

## ఆర్థిక సంవత్సరం చివరి రోజున... కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు

ఈ ఆర్థిక సంవత్సరం చివరి ట్రేడింగ్ రోజున భారత స్టాక్ మార్కెట్లు భారీ నష్టాలతో ముగిశాయి. మధ్యప్రాచ్యంలో పెరుగుతున్న ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయంగా నెలకొన్న ఆందోళనలు దేశీయ సూచీలపై తీవ్ర ప్రభావం చూపాయి. ఈ పరిణామాలతో పెట్టుబడిదారులు అమ్మకాలకు మొగ్గు చూపడంతో సెన్సెక్స్, నిఫ్టీ కుప్పకూలాయి. సోమవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి, సెన్సెక్స్ 1,635.67 పాయింట్లు నష్టపోయి 71,947.55 వద్ద స్థిరపడింది. అదేవిధంగా, నిఫ్టీ 488.20 పాయింట్లు పతనమై 22,331.40 వద్ద ముగిసింది. టెక్నికల్‌గా చూస్తే, నిఫ్టీ కీలకమైన 22,500 మద్దతు స్థాయిని కోల్పోవడం మార్కెట్‌లో మరింత బలహీనతకు సంకేతమని విశ్లేషకులు చెబుతున్నారు. 22,500–22,600 స్థాయి నిఫ్టీకి తక్షణ నిరోధకంగా మారవచ్చని అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా బ్యాంకింగ్, ఫైనాన్షియల్ రంగ షేర్లలో అమ్మకాల ఒత్తిడి స్పష్టంగా కనిపించింది. బజాజ్ ఫైనాన్స్, శ్రీరామ్ ఫైనాన్స్, ఎస్‌బీఐ షేర్లు నిఫ్టీలో టాప్ లూజర్లుగా నిలిచాయి. సెన్సెక్స్ ప్యాక్‌లో టెక్ మహీంద్రా, పవర్ గ్రిడ్ మాత్రమే లాభపడగా.. బజాజ్ ఫైనాన్స్, ఇండిగో, బజాజ్ ఫిన్‌సర్వ్, యాక్సిస్ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్ వంటి షేర్లు భారీగా నష్టపోయాయి. లార్జ్‌క్యాప్ షేర్లతో పాటు బ్రాడర్ మార్కెట్లు కూడా పతనమయ్యాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 2.68 శాతం, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 2.66 శాతం చొప్పున నష్టపోయాయి. రంగాల వారీగా చూస్తే నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్, నిఫ్టీ బ్యాంక్, నిఫ్టీ ఫైనాన్షియల్ సర్వీసెస్ సూచీలు అత్యధికంగా నష్టపోయాయి. మిడిల్ ఈస్ట్‌లో ఇరాన్ దాడులు విస్తరించడం, ఘర్షణల్లోకి హౌతీలు ప్రవేశించడం, అమెరికా బలగాల మోహరింపు వంటి పరిణామాలు ద్రవ్యోల్బణంపై ఆందోళనలను పెంచాయని, దీంతో ఇన్వెస్టర్లు సురక్షిత పెట్టుబడుల వైపు మళ్లారని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు.



# నది అలలపై తెలుగు కవిత



నది గలగలల కన్నా గొప్ప సంగీతం ఉంటుందా. అలల సవ్వడిలో తడిసిపోని కవీ ఉండడు. నది చేసే గాయాలకూ నది చుట్టూ రాజకీయాలకూ కొదువ లేదు. నదిని దోసిట్లోకి తీసు కుంటే ఎన్ని పాటలో! నది పాడే పాటల్లో జీవం, జీవనం, గమనం, గమ్యం.. ఎన్నెన్ని చరణాలో! కలం నిండా నదిని నింపుకుని కవిత్వమై ప్రవహించిన కొన్ని చరణాలనైనా వినిపించాలని ఈ ప్రయత్నం. నదినీ జీవితాన్నీ ఒక తాత్విక చట్రంలో కలిపి చూపిన దాట్ల దేవదానంరాజు కవిత 'నాలోకి నదిని ప్రవహించనీయండి'లోని పంక్తులతో మొదలుపెడతాను: "నదీతీరం వెంట నడుస్తున్నపుడు/ నిదురించే నదిలోకి పడవెళ్లిపోతున్న దృశ్యం/ నీటిదారిలో వెండి జలతారు ముక్కలు/ నేనే నురగైపోతాను చేపపిల్లై చిందులేస్తాను./ జలకాలాటల సయ్యాటలు.// అలల నదిలో కలల ఒడి/ తడిసి వణుకుతున్న చంద్రబింబం/ నేనూ తడవకుండా మునకలేస్తాను./ ఆరని చెమ్మ ఊరిస్తుంటే/ నదీ ఆకాశం కలిసేచోటును కనుగొన్నాను." "పుడితే నదిగానే పుట్టాలి" అంటారు బెల్లి యాదయ్య 'నదీ.. చెట్టూ' కవితలో: "నదీ చెట్టూ తోబుట్టువుల్లా కన్పిస్తాయి నాకు/ ఘనాకార పచ్చదనం చెట్టు/ ప్రవహించే పత్రహరితం నది// చెట్టుకూ నదికీ మధ్య దర్జాగా నడిచే వసంతమే మనిషి," ఇలా నదినీ మనిషినీ అంటుకడతాడు కవి. "నదికీ ఒక భాష ఉంది" అన్నది గౌరునాయుడు మాస్టారి మాట: "నదికొక భాష ఉంది. నదికొక నాగరికత ఉంది. నదికొక బాధ్యతా ఉంది.// అక్షరాల్ని దిద్దినట్టు అలల్ని దిద్దుకోకపోతే, కెరటాలతో కరచాలనం చెయ్యకపోతే, లహరుల లయ విన్యాసాలను లోతుగా అధ్యయనం చేయకపోతే నది ఎప్పటికీ అర్థం కాదు". నాగావళి, వంశధారల యుగళ వేదన కంచరాన భుజంగరావు కవిత: "ఎక్కడెక్కడ ఏ రూపు చూపినా/ పారే నీళ్ళల్లో ప్రతిబింబాలన్నీ నాగధార కన్నీటి చారలే// అలల తూలికల్లోనే నిదురిస్తున్నా/ వలసదారుల రద్దు కలగంటూనే ఉంది నాగధార". నదీ కేంద్రంగా నడిచే రాజకీయాల్ని ఆక్రోశిస్తారు కవి జూలూరు గౌరీశంకర్: "కవి లోతు, నది లోతు బైటకు కనపడదు/ నా పక్కనుంచే నా కాళ్ళ ముంగిటనుంచే/ గలగలా పాక్కుంటూ పోయినవు/ నన్ను సవతికొడుకునే చేసింద్రు/ నీకు తెగిపడ్డ తల్లిపేగు రోదన తెలుసు/ ఈ బిడ్డకు పాలిచ్చిపోవే గోదావరీ// నువ్వు అవనికే అందానివే/ కానీ నాకు మట్టుకు/ మా నోటికి అన్నం పెట్టే/ నీళ్ళ కంచానివి కమ్మంటున్నా". నీటి ప్రాజెక్టుల మీద 'నీటి పువ్వు' కవితను రాసారు ఒద్దిరాజు: "నది అంటే నడుస్తున్న సంపద/ నీటిని మూట గట్టి/ పొలాల్లో విప్పితే/ అది సీతాకోక చిలుకల గుంపవుతుంది," అంటూనే నిధులు, నియామకాలు, నీళ్ళు నినాదాలుగా నడిచిన ప్రత్యేకరాష్ట్ర ఉద్యమస్ఫూర్తిని ఎగదోస్తారిలా: "నది ఒకప్పుడు మనకు ఎండమావి/ ఇప్పుడు మేడిగడ్డ నుంచి కన్నెపల్లి మీదుగా/ తరలివస్తున్న పాలపొదుగు/ నది ఒకప్పుడు చుట్టపు చూపు/ ఇవ్వాళ ఒట్టిపోయిన చెరువుల్లో/ జలసిరులు కురిపించే ప్రజల కలల నీటి పువ్వు". అనంత 'నదీ నిర్వేదముద్ర'ను వినిపిస్తాడు యువ కవిత్వకెరటం కొత్తపల్లి సురేష్: "రోజూ నేనొక నదిమీద కన్నీరై ప్రవహిస్తుంటాను; అది ఖాయిలా పడ్డ నది! నీటిచుక్క జాడలేని శుద్ధ స్మశానవీధి! ఆ బీదనదీ ఎదసొద వింటూ రోజూ నేనొక నదిమీద బధిరగానమై సాగుతుంటాను// నీళ్లను చూడడం నా సీమ కన్నుల వేడుక/ ఈ నేలకొక అపురూప దృశ్యభంగురం/ బండ్లు కట్టుకొని వెళ్లిచూసే నిషా ఇక్కడ నీళ్లంటే!/ జాతర ముగిసిన మూణ్ణాలకి/ గుండెపగుళ్ళ తీరాల నిశ్శబ్ద స్వరాలను వినే నదిది యథా నిర్వేదముద్ర!" సీమ కవి కొత్తపల్లిది నది కోసం కలవరింపు కాదు. "పేజీ లుగా రోజులను తోసుకుంటూ వెళ్లిన/ గుండెలను తడుపుకుంటూ వెళ్లిన నదీ,/ నీ చూపుల అలల తీరాలను తాకని/ యుగాల చెమట పాదాలపై ఒక్క చినుకువై కురిసిపో!" అని పూటకో సారైనా చెప్పుకునే నదీ పాఠం. మరో సీమ కవి మల్లెల నరసింహమూర్తి 'జల స్వప్నం' ఇప్పుడు 'మాకూ ఒక నది కావాలి' అనే సామూహిక ఆకాంక్షగా, రాజకీయ డిమాండ్‌గా మారింది. "కొన్ని యుద్ధాల్ని స్వప్నిస్తా. కేవలం నీళ్ళ గురించి, కొన్ని ఉద్యమాల్ని నిర్మిస్తా. కేవలం నీళ్ళ గురించి". వాన వచ్చి వెళ్ళిన తర్వాత ఊళ్ళ కన్నీటి గాథలతో బరువెక్కే నది హృదయాన్ని కవిత్వంలోకి తోడుతాడు బాలసుధాకర్: "దుఃఖపు తడి అంటుకున్న అలల పాటల్లో/ వానకి నీళ్ళపాలైన అన్నంగింజల శోకం/ ఆకలి నిప్పుల మీద కాగి కాగి ఆవిరౌతుంది". నదిని మురికి కూపంగా మార్చిన నిర్లక్ష్యం గురించి కూడా మాట్లాడుకోవాలి.ముగింపుకు ముందు మళ్ళీ నదీ ఆకాశం కలిసేచోటును కనుగొన్నాను అన్న కవి (దాట్ల) వాక్యం దగ్గరకొస్తాను.: "ప్రాకృతిక సంలీనం.. మనిషితనం/ నది కెరటాల చిరు సవ్వడులు/ కరచాలనాలు.. ఆత్మీయ ఆలింగనాలు// లోలోపలి వెలుగుల్ని తీరానికి చేరుస్తున్నపుడు/ బతుకు చెమ్మల హృదయం విశాలమౌతుంది/ నాలోకి నదిని ప్రవహించనీయండి/ కాలం తీరాన అలలుగా ఊరేగుతూ ఊగుతూ/ విలువల జగత్తులో భాగమౌతాను".బిందువుగా మొదలై సింధువై సాగే నది ప్రతి మలుపునీ తెలుగు కవులు అక్షరాల్లో కూడబెట్టారు. కవి వాడ్రేవు చినవీరభద్రుడి వాక్యాలతో మిగిలిపోయిన ఒక్క మలుపునీ జోడిస్తాను: "నది ప్రవహిస్తూనే ఉంది. తీరాలు పంకిలాలై కంపుకొడుతున్నాయి. దూకితే నదీ గర్భంలోకి దూకాలి. వెచ్చగానో.. చల్లగానో.. అద్భుతమో.. అనుభవమో.. అది.. కాని ఈ నది వొడ్డున, ఈ దుమ్ములో.. దుర్గంధంలో.. నది ఏమర్థమవుతుంది? ప్రవాహం ఏం సందేశానిస్తుంది..? అయినా.. ఆశ నిండిన కళ్ళతోనే నదిని చూస్తాను. ఇది నా విధి. బహుశా ఇది ఒక్కటే అన్ని విధుల్లోకి ఆనందకరమైన విధి అనుకుంటాను." నది ఒక కవిత్వగని. తవ్వుతున్నకొద్దీ కవిత్వం కాల్వలు కడుతుంది. రూపాయి నాణెం విసిరి చేతులు జోడించే సగటు మనిషి నుండి నదిని నినాదంగా పిడికిట్లో పట్టుకున్న దార్శనిక కవి వరకూ, వల విసిరి బతుకును వెళ్లదీసే జాలరి మొదలు నదిని ఆర్తిగా గుండెల్లో పొదువుకునే తాత్వికుడి వరకూ.. ఎన్నో కవిత్వపాయలు.

## రూపాయి భారీ పతనం.. డాలర్ మారకంతో 95 స్థాయికి పడిపోయిన రూపాయి

భారత కరెన్సీ రూపాయి సోమవారం నాడు డాలర్ మారకంతో ఆల్‌టైమ్ కనిష్ఠాన్ని తాకింది. అంతర్జాతీయ పరిణామాలతో రూపాయి రోజురోజు నష్టపోతోంది. ఈరోజు డాలర్ మారకంతో 95.14 వద్ద కనిష్ఠస్థాయికి పడిపోయింది. రూపాయి 95 స్థాయికి పడిపోవడం ఇది మొదటిసారి. గతవారం కనిష్ఠస్థాయికి పడిపోయిన రూపాయి ఈరోజు ఉదయం కాస్త కోలుకుంది. ఈరోజు ప్రారంభంలో 130 పైసలు లాభపడి 93.59 వద్ద ప్రారంభమైంది. కానీ సెషన్ ముగిసేసరికి ఆల్‌టైమ్ కనిష్ఠానికి చేరుకుంది. రూపాయి బలహీనతకు ఎన్నో కారణాలు ఉన్నాయి. పశ్చిమాసియా యుద్ధం కారణంగా అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు పెరుగుతున్నాయి. బ్రెంట్ క్రూడాయిల్ ధర బ్యారెల్‌కు 109 డాలర్లకు పైన ఉంది. దీనితో విదేశీ పెట్టుబడిదారులు దేశీయ మార్కెట్ల నుంచి నిధులను ఉపసంహరించుకుంటున్నారు. ఈ నెలలో విదేశీ పెట్టుబడిదారులు దేశీయ మార్కెట్ల నుంచి సుమారు 11.5 బిలియన్ డాలర్లను వెనక్కి తీసుకున్నట్లు తెలుస్తోంది. గత శుక్రవారం సుమారు రూ.850 కోట్ల విలువైన ప్రభుత్వ సెక్యూరిటీలను విదేశీ పెట్టుబడిదారులు విక్రయించారు. ఇలా వివిధ కారణాలతో రూపాయి అత్యంత బలహీనమవుతోంది.



# నాయుడుపేటలో ఇళ్లపంపిణీ

చూడలేదు. ప్రజలకు కోపం రావడం వల్లే వైసీపీని 11 సీట్లకు పరిమితం చేశారని అన్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గం నాయుడుపేట వేదికగా 2.50 లక్షల ఇళ్లను లబ్దిదారులకు సీఎం నారా చంద్రబాబు నాయుడు పంపిణీ చేశారు. 2,50,893 పేద కుటుంబాలకు ఇళ్లను పంపిణీ చేసి వారితో గృహ ప్రవేశం చేయించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఇంత భారీ మొత్తంలో గృహ ప్రవేశాలు చేయించడం ఇది రెండోసారి. మొదటి విడత కింద 12 నవంబర్ 2025న 3,00,192 ఇళ్లను పంపిణీ చేసింది. తాజాగా నేడు 1,00,875 టిడ్కో ఇళ్లతోపాటు మరో 1,50,018 ఇళ్లను మొత్తం 2,50,893 గృహాలను పేదలకు సీఎం చంద్రబాబు సర్కార్ అందించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు భారీ బహిరంగ సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ..'మార్చి నెలలో మొన్ననే ఉగాది, నిన్న రంజాన్ జరుపుకున్నాం. ఇవాళ 2,50,893 మందికి ఇళ్ల పండుగ జరుపు కుంటున్నాం. ఇది ఒక చరిత్ర. మీ అందరిలో ఆనందం చూస్తుంటే, నా జన్మ ధన్యమైందని అనిపిస్తోందని అన్నారు. భవిష్యత్తులో మీకన్నీ శుభాలే జరగాలని, అంతా మంచే జరగాలని కోరుకుంటున్నా. ఒకప్పుడు గుడిసెల్లో ఉండేవారం. ప్రతి ఒక్కరికీ పక్కా ఇల్లు ఇవ్వాలని, పక్కా ఇళ్ల నిర్మాణాలకి యుగపురుషుడు ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారు. ప్రతి ఒక్కరికీ ఇల్లు ఉండాలనేది టీడీపీ సిద్ధాంతం. ప్రతి ఒక్కరికీ ఇల్లు ఇచ్చే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. గత వైసిపి ప్రభుత్వంలో వ్యవస్థలని అస్తవ్యస్తం చేశారు. అన్నింటినీ సరిచేస్తున్నాం. ధనికవర్గాలు ఉండే మాదిరిగా టిడ్కో ఇళ్లని నిర్మించిన ఘనత టీడీపీదే. మంచి ఇళ్లు కడితే పాడు చేశారు. పేదల పొట్ట కొట్టారు. ఈ ఏడాది చివరికి పది లక్షల ఇళ్లు ప్రజలకి అందివ్వడమే లక్ష్యం అన్నారు. గత ప్రభుత్వం ప్రజావేదిక విధ్వంసంతో మొదలెట్టి రాష్ట్రం మొత్తాన్ని విధ్వంసం చేసింది. ఎక్కడ చూసినా అవినీతి, అధికార దుర్వినియోగం. రూ.174కోట్లు లబ్దిదారులు కడితే వాటినీ మాయం చేశారు. 82 వేల కుటుంబాలకి ఆ డబ్బును అకౌంట్లలో వేస్తాం. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులని దారి మళ్లించారు. నివాస యోగ్యంకాని స్థలాల్లో ఇళ్లు కట్టించారు. వైజాగ్‌లో ప్యాలెస్ నిర్మించుకున్నారు కానీ పేదలకి ఇళ్లు ఇవ్వడానికి మనసు రాలేదు. అంత పనికిమాలిన ప్రభుత్వాన్ని నేను నా జీవితంలో చూడలేదు. పేదలు ఉండాల్సింది మురికివాడల్లో కాదు. ఇలాంటి టిడ్కో ఇళ్లలో ఉండాలి. మీలో ఆశలు చిగురించాలి. ఇంటి జాగాలేని వారికి జాగా ఇస్తాం. బ్రహ్మాండంగా ఇళ్లు కట్టించి, పేదలకి ఒక ఆస్తి కల్పిస్తాం. ప్రతి ఇంటికీ ఆజాడ కనెక్షన్ ఉండాలి. దానికి కూడా రాయితీ ఇస్తాం. ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి ఉండాలి. ప్రతి ఇంటికీ తాగునీరు ఇవ్వాలని పథకం మొదలెడితే దాన్నీ పాడు చేశారు. ప్రతి ఒక్క కుటుంబానికి కుళాయి ద్వారా తాగునీరు అందిస్తాం. ప్రతి ఇంట్లో ఎక్కడికక్కడ విద్యుత్ తయారు చేసుకునే అవకాశం కల్పించాం. ఎస్సీలు, ఎస్టీలకి ఉచితంగా విద్యుత్ ఇస్తున్నాం. బీసీలకి రూ.20 వేలు రాయితీ ఇస్తున్నాం. సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశాం. ఈ ఏడాది 5 లక్షల మంది మహిళలని పారిశ్రామికవేత్తలని చేస్తాం. రాబోయే ఎన్నికల్లో మహిళలకి సీట్లు పెరగబోతున్నాయి. వైసీపీ పాలనలో పోలవరాన్ని నాశనం చేశారు. గోదావరి పుష్కరాలకంటే ముందుగానే పోలవరాన్ని పూర్తి చేస్తాం. ఏప్రిల్ నుంచి ఆకస్మిక తనిఖీలు చేస్తాం. బాగా పనిచేయని అధికారులను ప్రజల ముందే నిలదీస్తాం. ప్రజలు మెచ్చేలా నాయకులు, అధికారులు పనిచేయాలి. ఎమ్మెల్యేల పనితీరు బాగాలేకపోతే ఊరుకునేది లేదు. టెక్నాలజీ ఉపయోగించి సంక్షేమ పథకాల అమలు చేస్తున్నాం. పెన్షన్ల పంపిణీని రియల్‌టైమ్ మానిటర్ చేస్తున్నాం. బాగా పనిచేస్తున్న అధికారులను అభినందిస్తాం. పనిచేయని అధికారులతో పని చేయించడం మా బాధ్యతని అన్నారు.

## ఖర్గ్ ద్వీపాన్ని స్వాధీనం చేసుకుంటాం

అదే నిజమైతే అమెరికా దానిని రెండు నిమిషాల్లో మూసేయిస్తాయని భరోసా ఇచ్చారు. సౌదీ, ఖతార్, యూఏఈ, బహ్రెయిన్ దేశాలు ఇరాన్‌పై తిరగబడుతున్నాయన్నారు. ఇక అమెరికా యుద్ధనౌక యూఎస్ఎస్ ట్రిపోలి దాదాపు 3,500 మంది మెరైన్లతో పశ్చిమాసియాకు చేరుకొంది. ఇది ఈనెల 27న తమ సెంట్రల్ కమాండ్ పరిధిలోకి వచ్చినట్లు అధికారులు ధ్రువీకరించారు. యూఎస్ఎస్ ట్రిపోలిపై ఎఫ్–31లు సహా పలు యుద్ధ విమానాలను మోహరించవచ్చు. యూఎస్ఎస్ బాక్సర్‌తోపాటు శాన్‌డిగో నుంచి వచ్చిన ఇతర నౌకాదళ యూనిట్లు, అదనపు బలగాలూ పశ్చిమాసియాకు చేరుకున్నాయి.

## మూలపేట పోర్టు 70శాతం పూర్తి చేశాం

ఏపీలో లా అండ్ ఆర్డర్ విషయంలో పటిష్ఠంగా పని చేస్తున్నామని హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. ఈవ్ టీజింగ్ జరగకుండా శక్తి టీమ్స్ పనిచేస్తున్నాయని తెలిపారు. సోమవారం హోంమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. మూలపేట పోర్టు 70 శాతం పూర్తి చేసింది కూటమి ప్రభుత్వమే అని అన్నారు. ప్రతీ విషయంలో 'క్రెడిట్' చోరీ చేయాలని వైసీపీ నేతలు ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. 'మాది పని చేస్తున్న ప్రభుత్వం.. వాటాలు అడగని ప్రభుత్వం' అని తేల్చిచెప్పారు. గతంలో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో చాలా ప్రాజెక్టులను ఎత్తేసిన పరిస్థితి ఏర్పడిందని అనిత విమర్శించారు. వైసీపీ వాళ్లు వాటాలు, భాగస్వామ్యం అడిగారు కాబట్టే చాలా ప్రాజెక్టులు వెనక్కి వెళ్లిపోయాయన్నారు. రాజధాని అమరావతిపై మండలిలో కూడా తీర్మానం చేయాలని వైసీపీ నేతలు చెబుతున్నారని.. ఇంతకీ వారు రాజధానిగా అమరావతిని ఒప్పుకుంటున్నారా? లేదా? సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఒకవేళ స్వాగతిస్తే ఎందుకు అసెంబ్లీకి రావట్లేదని నిలదీశారు. 'ప్రాజెక్టుల కోసం ఏ రైతు కూడా కన్నీరు కారుస్తూ భూమి ఇవ్వకూడదు. అది మా పాలసీ' అని స్పష్టం చేశారు. అభివృద్ధి, సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అహర్నిశలు కష్టపడుతున్నారని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

# పెరంబూర్ నుంచి విజయ్ నామినేషన్

తమిళగ వెట్రి కళగం అధినేత విజయ్ పెరంబూర్ నియోజకవర్గం నుంచి పోటీకి సోమవారంనాడు నామినేషన్ వేశారు. తూర్పు తిరుచ్చి నుంచి కూడా ఆయన పోటీలో ఉన్నారు. పెరంబూర్‌లో నామినేషన్ వేసేందుకు వచ్చిన విజయ్‌ను చూసేందుకు పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున అక్కడకు వచ్చారు. నామినేషన్ అనంతరం పెరంబూర్‌లో ఓపెన్ టాప్ వాహనంలో ప్రచారం సాగించారు. డీఎంకే ఒక దుష్టశక్తి అని మరోసారి విజయ్ విమర్శించారు. డీఎంకే హయాంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, మాదకద్రవ్యాల బెడద ఉందని ఉన్నారు. ఈ దుస్థితికి దుష్టశక్తి డీఎంకే, స్టాలిన్ కారణమని విమర్శించారు. తమిళనాడును తాము కాపాడతామని, సాఫీగా తన జీవితం సాగుతున్నప్పటికీ ప్రజల కోసం రాజకీయాల్లోకి వచ్చానని, ప్రజాసేవతో వారి రుణం తీర్చుకుంటున్నానని చెప్పారు. ప్రజలకు తాను అబద్దాలు చెప్పనని, వంచనకు పాల్పడనని విజయ్ హామీ ఇచ్చారు. రాష్ట్రంలో మత్తుపదార్థాల వాడకాలతో హింసాత్మక దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. డీఎంకే దుష్టశక్తి పాలనలో భద్రత ఉందా? మీ పిల్లలు క్షేమంగా ఉండగలరా? మీరు ప్రశాంతంగా బతకగలరా? అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని లిక్కర్ కార్పొరేషన్ టీఏఎస్ఎంఏసీలో రూ.1,000 కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. డీఎంకే ప్రభుత్వంలో భద్రత కానీ, ఉపాధి కానీ లేదని, టీవీకే 'విజిల్' గట్టిగా ఊది డీఎంకేను ఈ ఎన్నికల్లో తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఇకపోతే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారి పోటీ చేస్తున్న టీవీకే అధినేత విజయ్ జోసెఫ్ తన ఆస్తుల వివరాలను వెల్లడించారు. పెరంబూర్ స్థానానికి నామినేషన్ దాఖలు చేసిన సందర్భంగా ఆస్తుల వివరాలను అఫిడవిట్‌లో పొందుపరిచారు. మొత్తం రూ.404.58 కోట్ల విలువైన చరాస్తులు ఉన్నట్లు పేర్కొన్నారు. బ్యాంకు డిపాజిట్లు, స్థిరాస్తులు, వాహనాలు వంటి ఇతర వివరాలనూ పొందుపరిచారు. నగదు రూపంలో తన వద్ద రూ.2 లక్షలు, భార్య సంగీత వద్ద రూ.1 లక్ష ఉన్నట్లు విజయ్ తన ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్నారు. వివిధ బ్యాంకుల్లో సేవింగ్స్, ఫిక్స్‌డ్ డిపాజిట్ల రూపంలో రూ.213 కోట్లు ఉన్నట్లు తెలిపారు. తన వద్ద బీఎండబ్ల్యూ 530, బీఎండబ్ల్యూ ఐ7, టయోటా లెక్సస్ 350, టయోటా వెల్గ్÷ర్ వంటి ఖరీదైన కార్లు ఉన్నట్లు పేర్కొన్నారు. మారుతీ సుజుకీ స్విఫ్ట్, టీవీఎస్ ఎక్స్ఎల్ సూపర్ కూడా ఉన్నట్లు విజయ్ పేర్కొనడం గమనార్హం. వాహనాల మొత్తం విలువ రూ.14.35 కోట్లుగా పేర్కొన్నారు. తన వద్ద 883 గ్రాముల బంగారం విలువ ఉందని, దాని విలువ సుమారు రూ.1.20 కోట్లు ఉంటుందని పేర్కొన్నారు. రూ.15 లక్షల విలువైన వెండి వస్తువులు ఉన్నట్లు పేర్కొన్నారు. ఇవి కాకుండా రూ.198 కోట్ల విలువైన స్థిరాస్తులు ఉన్నట్లు విజయ్ తన అఫిడవిట్‌లో పేర్కొన్నారు. ఇందులో కొన్ని సొంతంగా కొనుగోలు చేసినవి కాగా.. మరికొన్ని వారసత్వంగా సంక్రమించినవి ఉన్నాయి. భార్య సంగీత పేరు మీద రూ.15 కోట్ల విలువైన స్థిరాస్తులు ఉన్నట్లు వెల్లడించారు. తనకు అప్పులు ఏవీ లేవని తెలిపారు. స్వయం ఉపాధి, వడ్డీ, ఆస్తుల నుంచి వచ్చే అ÷–దదె ఆదాయాలను తన ప్రధాన ఆదాయ వనరులుగా పేర్కొన్నారు. 234 శాసనసభ స్థానాలున్న తమిళనాడులో ఏప్రిల్ 23న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మే 4న ఫలితాలు వెలువడనున్నాయి.

# లబ్ధి దారులకు నిర్మించిన నూతన ఇళ్లల్లోకి గృహ ప్రవేశ కార్యక్రమం.





## హాజరైన డోన్ ఎంఎల్ఎ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి.

**బేతంచెర్ల మార్చి 30 ( నందిపత్రిక )** బేతంచర్ల పట్టణంలోని శేషారెడ్డి నగర్ నందు లబ్ధిదారులకు నిర్మించిన నూతన ఇళ్లలో గృహ ప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి కొత్త ఇళ్లను అందుకున్న కుటుంబాలను అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం 2029 నాటికి రాష్ట్రంలో అర్హ త గల ప్రతి కుటుంబానికీ సొంత ఇల్లు కల్పించాలనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి లక్ష్యాన్ని వేగంగా కార్యరూపంలోకి తీసుకు వస్తున్నదని,ప్రజల సంక్షేమమే లక్ష్యంగా గృహనిర్మాణ రంగంలో ప్రభుత్వం భారీ స్థాయిలో పనులు చేపట్టింది. ఈ క్రమంలో ప్రభుత్వ కట్టుబాటును ప్రతిబింబిస్తూ, మొదటి విడతలో 2025 నవంబర్ 12వ తేదీన మొత్తం 3,00,192 ఇళ్లను లబ్ధిదారులకు అందజేసింది. ఈ ఇళ్ల పంపిణీతో లక్షలాది కుటుంబాల జీవితాల్లో వెలుగు నింపిన కూటమి ప్రభుత్వం, 2026 మార్చి 30 న,రెండో విడతగా మరొక 2,50,893 గృహాలను పేద, మధ్య తరగతి కుటుంబాలకు పంపిణీ చేస్తోంది. గృహవసతి హక్కును ప్రజలకు అందించడంలో ఇదే ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక అడుగు అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన గృహ వసతి కల్పించడం, మా ప్రభుత్వ ప్రాధాన్యత.ముఖ్య మంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌లో సామాజిక సమానత్వం, జీవన ప్రమాణాల పెరుగుదల స్పష్టంగా కనిపిస్తోంది.ఇల్లు అన్నది ఒక కుటుంబానికి భద్రత, ఒక తరం ఎదగడానికి పునాది.ఆ పునాదిని బలపరచడమే మన ప్రభుత్వం లక్ష్యం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, పేద కుటుంబాల అభివృద్ధి కోసం ప్రభుత్వం భవిష్యత్తులో మరిన్ని ప్రజాహిత కార్యక్రమాలను అమలులోకి తెస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో బేతంచెర్ల మండల తహసీల్దార్ నాగమణి ఎంపీడీఓ ఫజుల్ రహమాన్, ప్రజా పరిషత్ సిబ్బంది, బేతంచెర్ల నగర పంచాయితి కమీషనర్ హరిప్రసాద్ టిడిపి బేతంచెర్ల మండల కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య, మాజీ ఎంపీపీ బొల్లవరం సోమశేఖర్ రెడ్డి,పట్టణ కన్వీనర్ బుగ్గన ప్రసన్నలక్ష్మి, టిడిపి నాయకులు బుగ్గన ఆనంద రెడ్డి, భీమేశ్వర రెడ్డి,హుసేనాపురం వెంకటేశ్వర రెడ్డి, రవీంద్ర నాయక్,మేకల నాగ రాజు, నజీర్, అధికార సిబ్బంది, టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.





# 30 లక్షల రోడ్లుడ్రైనేజ్ పనులు ప్రారంభం.

### ప్రారంభించిన డోన్ ఎం ఎల్ ఎ కోట్ల.



**బేతంచెర్ల మార్చి 30 ( నందిపత్రిక).** బేతంచర్ల పట్టణంలోని 6వ కౌన్సిల్ వార్డులో 30 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న రోడ్లు మరియు కాలువల నిర్మాణ పనులకు సోమవారం నాడు డోన్ నియోజక వర్గ శాసన సభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి భూమి పూజ చేశారు. స్థానిక ప్రజా ప్రతినిధులతో,వార్డు కౌన్సిలర్లతో, ప్రజలతో కలిసి భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ స్థానిక ప్రజలకు సంవత్సరాలుగా ఎదురవుతున్న పరిశుభ్రత, రాకపోకలు గణనీయంగా మెరుగుపడతాయని, అభివృద్ధి పనులు ప్రతి ప్రాంతంలో సమానంగా జరుగేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజల సౌకర్యం కోసం మౌలిక వసతుల అభివృద్ధిని ప్రాధాన్యతగా తీసుకుని, మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను త్వరలో చేపట్టనున్నట్టు ఎమ్మెల్యే తెలియజేశారు.అవసరాలను ప్రతిపాదిస్తూ వచ్చిన వార్డుల ప్రజలకు భరోసా ఇస్తూ, బేతంచర్ల పట్టణం మొత్తం అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. నగర పంచాయితి కమీషనర్ హరిప్రసాద్ & పంచాయితి సిబ్బంది, మండల స్థాయి అధికారులు టిడిపి నాయకులు,కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



## నామినేషన్ దాఖలు చేసిన ముఖ్యమంత్రి స్టాలిన్

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో, ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, టీవీకే అధ్యక్షుడు విజయ్ నామినేషన్లు దాఖలు చేశారు. ముఖ్యమంత్రి స్టాలిన్ వరుసగా మూడుసార్లు కొళత్తూరు నియోజకవర్గం నుంచి గెలుపొందారు. ఆయన ఈసారి కూడా అక్కడి నుంచే బరిలోకి దిగుతున్నారు. నామినేషన్ పత్రాలను సమర్పించిన అనంతరం ముఖ్యమంత్రి రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఢిల్లీకి వ్యతిరేకంగా తమిళనాడు పోరాడుతోందని అన్నారు. ఈసారి గొప్ప విజయాన్ని అందుకోబోతున్నామని కార్యకర్తలను, అభిమానులను ఉద్దేశించి అన్నారు. కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిన నటుడు, టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ రెండు అసెంబ్లీ స్థానాల నుంచి పోటీ చేస్తున్నారు. పెరంబూరు, తూర్పు తిరుచ్చి నుంచి బరిలోకి దిగుతున్న విజయ్, తాజాగా పెరంబూరు నుంచి నామినేషన్ దాఖలు చేశారు.

## నాయకత్వమే ఆకర్షణకోట్ల ప్రభావంతో భారీగా టీడీపీలో చేరికలు.

### బేతంచర్లలో రాజకీయ సంచలనం.



**బేతంచెర్ల మార్చి 30 ( నందిపత్రిక ).** బేతంచర్ల పట్టణతెలుగు దేశం పార్టి అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్న లక్ష్మీ ఆధ్వర్యంలో సోమవారం బేతంచర్ల పట్టణంలోని సుబ్బారెడ్డి నగర్ కు చెందిన శ్రీరాములు, సులోచన ,వరాలు, లక్ష్మీదేవి, మంగమ్మ తదితరులతో కలిసి సుమారు 100 కుటుంబాలు వైఎస్సార్‌సీపీని వీడి, తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గౌరవనీయులు డోన్ నియోజక వర్గ శాసన సభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి కొత్తగా తెలుగు దేశం పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి హర్షపూర్వకంగా ఆహ్వానించారు. రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు మరియు సంక్షేమ పథకాలపై, విశ్వాసంతోనే ప్రజలు పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



## మెట్రోల జాబితాలోకి హైదరాబాద్, బెంగళూరు.. పెరగనున్న టేక్-హోమ్ శాలరీ

వేతన జీవులకు, ముఖ్యంగా హైదరాబాద్ వంటి నగరాల్లో అధిక అద్దెలు చెల్లిస్తున్న వారికి ఆదాయపు పన్ను శాఖ భారీ ఊరట కల్పించింది. ఇంటి అద్దె భత్యం (హెచ్ఆర్ఏ)పై పన్ను మినహాయింపు నిబంధనలను సవరిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. కేవలం రెండు రోజుల్లో, అంటే ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానున్న ఈ కొత్త నిబంధన ప్రకారం హైదరాబాద్, బెంగళూరు, పుణె, అహ్మదాబాద్ వంటి నగరాల్లో నివసించే వారు కూడా ఇకపై 50 శాతం హెచ్ఆర్ఏ మినహాయింపు పొందేందుకు అర్హులు. ఇప్పటివరకు ఈ సౌకర్యం ఢిల్లీ, ముంబై, చెన్నై, కోల్‌కతా వంటి నాలుగు ప్రధాన మెట్రో నగరాలకే పరిమితమై ఉండేది. ఈ మార్పుతో వేలాది మంది ఉద్యోగుల టేక్-హోమ్ శాలరీ భారీగా పెరిగే అవకాశం ఉంది. గత కొన్నేళ్లుగా హైదరాబాద్ వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో ఇంటి అద్దెలు విపరీతంగా పెరిగాయి. అయితే, పన్ను మినహాయింపు పరిమితి తక్కువగా ఉండటంతో ఉద్యోగులు అధిక అద్దెలు చెల్లిస్తున్నప్పటికీ పూర్తి ప్రయోజనం పొందలేకపోయారు. ఈ వ్యత్యాసాన్ని సరిదిద్దేందుకే ప్రభుత్వం ఈ కొత్త మార్పును తీసుకొచ్చింది. దీనివల్ల ఉద్యోగులు చెల్లిస్తున్న అద్దెకు, పొందుతున్న పన్ను మినహాయింపునకు మధ్య సమతుల్యం ఏర్పడుతుంది.

**ప్రయోజనం ఎవరికి?.. ఎలా లెక్కిస్తారు?** ఈ ప్రయోజనం కేవలం పాత పన్ను విధానాన్ని ఎంచుకున్న వారికి మాత్రమే వర్తిస్తుందని గమనించాలి.

# బేతంచెర్ల నగరం బండ్ల మెట్ట సంత మార్కెట్ లకు బహిరంగ వేలం.



**బేతంచెర్ల మార్చి 30 ( నందిపత్రిక )** బేతంచెర్ల పట్టణం నందు 2026 - 2027 కు సంభందించి బండ్ల మెట్ట,దిన సరి, వారపు సంత మార్కెట్,కబేళా తదితర రుసుములను వసూలు చేసుకొనుటకు 31/3/2026 మంగళవారం ఉదయం గం.10-30 ని.లకు నగర పంచాయితి కార్యాలయం దగ్గర బహిరంగ వేలము నిర్వహించడం జరుగునని నగర పంచాయితి కమీషనర్ డి. హరిప్రసాద్ సోమవారం ప్రకటన ద్వారా తెలియ జేశారు.కమీషనర్ ద్వారా అధికారము పొందిన వారు బహిరంగ వేలంలో పాల్గొన వలయునని ఆయన తెలిపారు.ఆసక్తి గల వారు రుసుము చెల్లించి వేలంలో పాల్గొన వలయునని ఆయన తెలియ జేశారు.

# సిమెంటు రోడ్లను ప్రారంభించిన కలెక్టర్, ఎమ్మెల్యే బుడ్డా



**బండి ఆత్మకూరు నంది పత్రిక మార్చి 30:** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న సంత జూటూరు గాలి చెన్నయ్యపాలెం గ్రామాలలో నిర్మించిన సిమెంట్ రోడ్లను నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. సంత జూటూరు గ్రామంలో 93 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్డును ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు ఎమ్మెల్యే బుడ్డాకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచి ఎలగాల రామచంద్రుడు, మహేశ్వర్ రెడ్డి, పంచాయతీరాజ్ డిఇ అయాజ్,అసిస్టెంట్ ఇంజనీరింగ్ వెంకట్రాముడు తహసిల్దార్ పద్మావతమ్మ, ఎంపీడీవో గాయత్రి,ఉపాధి హామీ పథకం ఏపీవో డాక్టర్ వసుధా రెడ్డి,డిప్యూటీ ఎంపీడీవో అన్నం పురుషోత్తం తోపాటు వివిధ గ్రామాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**గాలి చెన్నయ్యపాలెంలో** గాలి చెన్నయ్యపాలెం గ్రామంలో 63 లక్షల రూపాయలతో నిర్మించిన సిమెంటు రోడ్డులను నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియాతో కలిసి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారు. కలెక్టర్ ఎమ్మెల్యే రాక సందర్భంగా చిన్నారులు సాంప్రదాయ నృత్యాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ క్లస్టర్ కంచర్ల లింగారెడ్డి, గ్రామ సర్పంచి శోభారాణి తదితరులు పాల్గొన్నారు



# పార్నపల్లెలో శక్తి టీం సిబ్బంది



**బండి ఆత్మకూరు నంది పత్రిక మార్చి 30:** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న పార్నపల్లె గ్రామంలో నంద్యాల సబ్ డివిజన్ శక్తి టీం సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ డివిఎన్ ప్రసాద్,వెంకటేశ్వర్లు,రఫీ పర్యటించారు. నంద్యాల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ ఉత్తర్వుల మేరకు పార్నపల్లె గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థినిలకు ఎమర్జెన్సీ కాల్ 112 గురించి నోటచ్ గురించి వివరించారు. గుర్తు తెలియని వ్యక్తులతో అపరిచిత వ్యక్తులతో అమ్మాయిలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు వారు ఏదైనా తినుబండారపు వస్తువులు ఇస్తే అమ్మాయిలు తినరాదని పేర్కొన్నారు తెలిసిన వ్యక్తులు గాని తెలియని వ్యక్తులు గాని అమ్మాయిలు పట్ల చెడుగా ప్రవర్తించిన, తల్లిదండ్రులకు,తోటి ఉపాధ్యాయులకు తెలపాలని లేనిపక్షంలో 112 కు ఫోన్ చేయవలెనని పేర్కొన్నారు. అపరిచిత వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే,పోలీసులకు వెంటనే సమాచారం అంది ఇవ్వాలని పేర్కొన్నారు. పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులకు శక్తి యాప్ గురించి వివరించి శక్తి యాప్ డౌన్లోడ్ చేయించి అవగాహన కల్పించారు.



# అమరావతిపై అసెంబ్లీ తీర్మానం





## అభివృద్ధి వ్యూహమా? రాజకీయ డ్రామాలా?.. ఎమ్మెల్సీ ఇసాక్ బాష

**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 30 ( నంది పత్రిక )** ఏపీ రాజకీయాల్లో మళ్లీ అమరావతి ప్రకంపనలు మొదలయ్యాయి. ఒకవైపు 2028 కల్లా రాజధానిని పూర్తి చేస్తామని కూటమి ప్రభుత్వం చెబుతుంటే.. మరోవైపు ఇదంతా ఒక 'డైవర్షన్ పాలిటిక్స్' అని వైసీపీ ప్రతిపక్షం మండిపడుతోంది. అసెంబ్లీలో తీర్మానం చేయడం కేవలం రెండో విడత ల్యాండ్ పూలింగ్ కోసం ఆడుతున్న డ్రామా అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. అసలు అమరావతిలో జరుగుతున్నదేంటి? అభివృద్ధియా లేక కేవలం అప్పుల కుప్పా? ఈ అంశంపై నేడు నంద్యాల వైసీపీ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఇసాక్ బాష అధ్యక్షతన వైసీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా నేతలు మీడియా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్సీ ఇసాక్ బాషా , వైసీపీ నేతలు మాట్లాడుతూ..."అమరావతిపై ప్రభుత్వం తాజాగా ప్రవేశపెట్టిన తీర్మానం ఇప్పుడు చర్చనీయాంశంగా మారిందన్నారు. అధికారంలో ఉండి, అడ్డుకునే వారు ఎవరూ లేకపోయినా.. తీర్మానాల పేరుతో కాలయాపన చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా 2028 గడువు విధిస్తూనే, 'రాజధానిని ఎవరైనా మార్చేస్తారు' అనే ప్రచారం చేయడం.. కూటమి ప్రభుత్వం నేతలకు వారిపైనే నమ్మకం లేదని సూచిస్తోందని ఆరోపించారు." రాజధాని అమరావతి నిర్మాణం కొరకు ఖర్చుల లెక్కలు మొదటి దశకే లక్ష కోట్లు, రెండో దశకు మరో 50 వేల కోట్లు.. ఇలా దాదాపు 2 లక్షల కోట్ల రూపాయల భారాన్ని రాష్ట్రం మోయగలదా? అని కూటమి నేతలు సూటిగా ప్రశ్నించారు. టెండర్ల పారదర్శకతలో స్క్వేర్ ఫీట్‌కు 11వేల రూపాయలు ఖర్చు చూపడం వెనుక ఉన్న మతలబు ఏంటి? 4% ఎక్సెస్‌తో తమ అనుచరులకే కాంట్రాక్టులు కట్టబెడుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతు న్నాయని విమర్శించారు. ప్లాట్లు ఎక్కడున్నాయో తెలియదు, రోడ్లు లేవు, అభివృద్ధి లేదు. అమరావతి పేరుతో రైతులను మభ్యపెడుతున్నారని విమర్శించారు. సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్ అని చెబుతూనే 47వేల కోట్ల అప్పులు చేయడం, 5వేల కోట్లు మొబిలైజేషన్ అడ్వాన్స్‌లుగా ఇవ్వడంపై అనేక అనుమానాలు రేకెత్తుతున్నాయని పేర్కొన్నారు. విపక్షాల ప్రధాన ఆరోపణ, అమరావతి నిజంగానే ఆంధ్రుల ఆత్మగౌరవ కేంద్రంగా మారుతుందా లేక అవినీతికి అడ్డాగా మారుతుందా? ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. రెండో విడత పూలింగ్ వెనుక అసలు మాస్టర్ ప్లాన్ ఏంటి?లక్షల కోట్ల ఖర్చు.. అప్పుల భారం.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై నీలినీడలు ముసురు తున్నాయన్నారు. రాజధాని నిర్మాణం టెండర్లలో గూడుపుఠాణి ఉందని, 4% ఎక్సెస్ వేయడం అవినీతికి తార్కాణం అన్నారు. అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్ అయితే 47వేల కోట్ల అప్పు ఎందుకన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైసిపి కౌన్సిల్ మెంబర్స్ గోపవరం సాయినాథ్ రెడ్డి, రామలింగారెడ్డి, రాష్ట్ర అగ్రికల్చర్ జాయింట్ సెక్రెటరీ రత్నబాబు చౌదరి, రాష్ట్ర మహిళా విభాగం సెక్రటరీ శశికళ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మాభూన్నిసా, నంద్యాల జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు దాల్మిల్ అమీర్, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి అనిల్ అమృతరాజ్, వైసిపి జిల్లా మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు టైలర్ శివ, వైసిపి లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు రామసుబ్బయ్య, వైసిపి జిల్లా మేధావుల సంఘం అధ్యక్షుడు రసూల్ ఆజాద్, వైసిపి జిల్లా సెక్రటరీలు దేవ నగర్ బాషా, శివ నాగిరెడ్డి. మరియు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాల ఏర్పాటు

### వేసవి నేపథ్యంలో వడదెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - కలెక్టర్ కార్యాలయంలో చలివేంద్రం ప్రారంభించిన - జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలు, నంది పత్రిక**...ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. సోమవారం జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఆవరణ లో ఏర్పాటు చేసిన తాగునీరు, మజ్జిగ పంపిణీ చలివేంద్రం ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున, వివిధ పనుల నిమిత్తం కలెక్టరేట్‌కు వచ్చే ప్రజలకు, సిబ్బంది కోసం చలివేంద్రంను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. వేసవి కాలం ముగిసే వరకు ఈ చలివేంద్రం ద్వారా స్వచ్ఛమైన తాగునీటితో పాటు చల్లని మజ్జిగను నిరంతరం అందుబాటులో ఉంచుతామన్నారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున జిల్లాలోని ప్రధాన కూడళ్లలో స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకు వచ్చి మరిన్ని చలివేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎండల నేపథ్యంలో వడదెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు..కార్యక్రమంలో హౌసింగ్ పిడి చిరంజీవి, టూరిజం అధికారి నారాయణ, సెట్కూర్ సీఈవో వేణుగోపాల్,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల నియోజకవర్గంలో ఘనంగా గృహ ప్రవేశాల ఉత్సవం

### లబ్ధిదారులకు ఇళ్లను పంపిణీ చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్





**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 30 ( నంది పత్రిక )** నంద్యాల నియోజకవర్గ పరిధి రైతు నగరంలోని శిల్పా నగర్ నందు నిర్మించిన గృహాలను ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు ఎన్ఎండి ఫరూక్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన 2,50,893 లక్షల ఇళ్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా నంద్యాలలో ఈ ఉత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి గృహ ప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మంత్రి ఫరూక్ మాట్లాడుతూ పేదవాడి సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ ధ్యేయమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ గృహ సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. సొంత ఇల్లు పొందిన లబ్ధిదారులు ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ గారికి మరియు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్, నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న, కోమలి హోటల్ మధు, నంద్యాల మండల టిడిపి కన్వీనర్ మునగాల విశ్వనాథ్ రెడ్డి , పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు, లబ్ధిదారులు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన సమాజమే ముఖ్యమంత్రి ఆలోచన





### కలెక్టర్ రాజకుమారి గనియా ఎమ్మెల్యే బుడ్డా

**బండి ఆత్మకూరు నంది పత్రిక మార్చి 30:** రాష్ట్రంలో ఆరోగ్యకరమైన సమాజాన్ని చూడాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచన విధానమని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ అన్నారు. పి 4 కార్యక్రమంలో భాగంగా సోమవారం బండి ఆత్మకూరు మండలం పరిధిలో ఉన్న గాలి చెన్నయ్యపాలెం గ్రామానికి సమీపంలో ఉన్న నెమళ్ల కుంట చెంచుగూడెంలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్మించిన కమ్యూనిటీ హాలును, ఆర్ఓ ప్లాంట్ ను, నూతనంగా నిర్మించిన గృహాలను వారు ఇరువురు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిసి పాలెం సర్పంచి కంచర్ల శోభారాణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కలెక్టర్ రాజకుమారి గని యా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 2 లక్షల 50 వేల గృహాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించడం జరిగిందని, నంద్యాల జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో 1987 గృహాలను ప్రారంభించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గృహాలు ప్రారంభమైన తర్వాత మీ ఇంటికి మేమే వచ్చి పూజలు నిర్వహించి కొత్త బట్టలు ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక విధాలుగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ ఉందని వాటిని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. ఎప్పటికప్పుడు వాటిని అందిపుచ్చుకొని జీవనోపాధిని మెరుగుపరుచుకొని, ఉన్నతమైన జీవన ప్రమాణాలను కలిగి ఉండాలని అన్నారు. ఆరోగ్యకరమైన సమాజాన్ని చూడాలన్నది ముఖ్యమంత్రి ఉద్దేశమని దానికి మన వైపు నుండి మన వంతు కృషి చేయాలని అన్నారు. గ్రామాలు మండలాలు జిల్లాల వారీగా కృషి చేస్తే రాష్ట్రం అభివృద్ధి పదం వైపు పరుగులు పెడుతుందని అన్నారు. అట్టడుగు స్థాయి ఉన్నవారికి పై స్థాయిలో ఉన్నవారు సహాయం చేస్తే, వారికి మీరే మార్గదర్శకులుగా ఉంటారని అన్నారు. దీని ద్వారా మరి కొంతమందికి సహాయం చేస్తే స్ఫూర్తిదాయకంగా ఉంటారని దిశా నిర్దేశం చేస్తారని అన్నారు.

**అవకాశాలు సద్వినియోగం చేసుకోండి**

**ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి** రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి గిరిజనులకు సూచించారు. 2024 సంవత్సరంలో విద్యాశాఖ మంత్రి లోకేష్ నియోజకవర్గంలో పాదయాత్ర చేసినప్పుడు చెంచులతో ప్రత్యేకంగా ఒక సమావేశం ఏర్పాటు చేయమని అప్పట్లో కోరడం జరిగింది అన్నారు. నియోజకవర్గంలో చెంచుల పరిస్థితి చాలా దయనీయంగా ఉందని ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించాలని లోకేష్ కు సూచించడం జరిగింది అన్నారు. ఆరోజు ఇచ్చిన హామీ మేరకు గిరిజన గూడెంలలో నూతన గృహాలు కట్టించి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంపూర్ణ సహకారాలు అందిస్తూ ఉన్నాయని అన్నారు. నెమళ్ల కుంట చెంచుగూడెంలో ఇప్పటికే 26 గృహాలు పూర్తి చేయించడం జరిగిందని, మిగతా 13 గృహాలు కూడా కట్టించి ఇవ్వడం జరుగుతుందని అన్నారు. చెంచు కుటుంబాలు బాగుపడాలన్న ఉద్దేశంతో నాటి స్వర్గీయ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ప్రత్యేకంగా ఐటీడీఏ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఆనాడు నందమూరి తారక రామారావు, నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 40 సంవత్సరాలుగా ఉన్నత స్థాయికి తెచ్చారని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే పథకాలను వినియోగించుకొని సమాన స్థాయికి అభివృద్ధిలోకి రావాలని ఎమ్మెల్యే బుడ్డా సూచించారు. మీరు అభివృద్ధిలోకి రండి, మేము మీకు తోడుగా అండగా ఉంటామని ఎమ్మెల్యే బుడ్డా గిరిజనులకు భరోసా ఇచ్చారు. నెమళ్ల కుంట తోపాటు, మండలంలోని నారపురెడ్డి కుంటను కూడా కలెక్టర్ దత్తత తీసుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. నారపరెడ్డి కుంటను కూడా దత్తతను తీసుకుంటానని కలెక్టర్ హామీ ఇవ్వాలని ఎమ్మెల్యే కోరిన మేరకు కలెక్టర్ అంగీకరించారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి రెండు చెంచుగూడెంలలో కలెక్టర్ పర్యటిస్తే గిరిజనుల కుటుంబాలు బాగుపడే అవకాశం ఉంటుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలో ఉన్నన్నాళ్ళు కలెక్టర్ ను ఇక్కడి నుండి పోనివ్వమని, జిల్లాలో కలెక్టర్ సేవలను వినియోగించుకుంటామని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఎస్ ఈ నాగరాజు, డి ఇ, ఏఈలు అయాజ్ వెంకట్రాముడు, స్పెషల్ ఆఫీసర్ లీలావతి, తాసిల్దార్ పద్మావతమ్మ, ఎంపీడీవో గాయత్రి, ఏపీవో వసుధ రెడ్డి, ఎస్ఐ జగన్మోహన్ ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ లక్ష్మీనరసింహ, డిప్యూటీ ఎంపీడీవో అన్నం పురుషోత్తం, తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జి కంచర్ల లింగారెడ్డి తోపాటు వివిధ గ్రామాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





### విద్య సంవత్సరం ప్రారంభం కాకముందే ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు సెకండ్ ఇయర్ తరగతుల నిర్వహిస్తున్న శ్రీ చైతన్య, నారాయణ, కళాశాలల యాజమాన్యం పై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి.

**సి.అశోక్ ఏఐఎస్ఎఫ్,**

**కర్నూలు నగర కార్యదర్శి**



**కర్నూలు నంది పత్రిక**.....స్థానిక కర్నూల్ నగరంలో ఉన్న ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలు యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ఇంటర్ విద్యార్థులకు వేసవి కాలం సెలవులు ఇవ్వకుండా. ఇంటర్ ఫస్టియర్ పూర్తి అయినా కనీసం వాళ్లు తమ రిజల్ట్స్ నీ కూడా చూడనివ్వకుండా ఇంటర్ ఫస్టియర్ విద్యార్థులకు సెకండ్ ఇయర్ తరగతులు నిర్వహిస్తూ విద్యార్థుల జీవితాలతో చలగాటమాడుతున్నారు.ఏఐఎస్ఎఫ్, కర్నూలు నగర కార్యదర్శి అశోక్ మాట్లాడుతూ నగరంలోని ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి మరి బరితెగించి విద్యార్థులు జీవితాలను లెక్కచేయకుండా విద్యార్థులు ప్రాణాలతో చలగాటమాడుతూన్నా గాని కనీసం జిల్లా విద్యాశాఖ అధికారి ( ఆర్ ఐ ఓ ) స్పందించకపోవడం సిగ్గుచేటు అన్నారు. తక్షణమే ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలల యజమానంపై కఠినమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు అభి నగర నాయకులు అరవింద్ నవీన్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం ...





**కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 98 ఫిర్యాదులు.**

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన ... జిల్లా ఎస్పీ.**

**కర్నూలు నంది పత్రిక....** కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ గారు మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 98 ఫిర్యాదులు వచ్చాయి.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...** 1) హైదరాబాద్ లో ఈదర వెంకట రమేష్ డైరెక్షన్ డిపార్ట్మెంట్ ప్రోగ్రామర్ గా పనిచేస్తున్నాడు, నేను శేఖర్ డాన్స్ మాస్టర్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్నపుడు పరిచయం అయ్యాడు . పలు టీవీ లలో డైరెక్షన్ డిపార్ట్మెంట్ లలో ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి రూ.11 లక్షల 13 వేలు తీసుకొని మోసం చేశాడని కర్నూలు, వెంకటరమణ కాలనీకి చెందిన లోకేష్ ఫిర్యాదు చేశారు. 2) ఎస్సీ బ్యాక్ లాగ్ పోస్టులలో ఒక అటెండర్ పోస్టు ఖాళీ గా ఉందని, ఆ ఒక్క ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి గవర్నమెంట్ పాలిటెక్నిక్ లో పనిచేసే ఒక అడ్మినిస్ట్రేషన్ అధికారి రూ. 3 లక్షలు తీసుకొని మోసం చేశాడని కర్నూల్, గౌలీగేరి కి చెందిన అర్జున్ ఫిర్యాదు చేశారు. 3) ప్రభుత్వ పాఠశాలలలో విద్యాంజలి పథకం కింద కాంట్రాక్టు బేసిక్ ప్రకారము కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగశీ ఇప్పిస్తానని చెప్పి గూడూరుకు చెందిన కరుణాకర్ రూ.3 లక్షలు తీసుకొని ఒక నెలలో జాయినింగ్ లెటర్ వస్తుందని చెప్పి మోసం చేశాడని కర్నూలు, ముజఫర్ నగర్ కు చెందిన శివకుమార్ ఫిర్యాదు చేశారు. 4) కర్నూల్ ఆగ్రో స్కై కంపెనీకి చెందిన ఒక వ్యక్తి రూ. 5 లక్షల 95 వేలకు అగ్రికల్చర్ స్ప్రేయింగ్ డ్రోన్ ఇప్పిస్తామని , ఉపాధి , శిక్షణ కూడా ఇప్పిస్తామని, నెలకు లక్ష దాకా ఆదాయం వస్తుందని మోసపూరిత మాటలు చెప్పి ఫేక్ డ్రోన్ ప్రోడక్ట్ ఇచ్చి మోసం చేశాడని కర్నూలు, రేమట చెందిన కు ప్రభాకర్ శెట్టి ఫిర్యాదు చేశారు. 5) మిర్చి పంటను కొనుగోలు చేసి డబ్బులు ఇవ్వకుండా మోసాలకు పాల్పడుతున్న వారి పై చర్యలు తీసుకోవాలని కల్లూరు మండలం కు చెందిన హుస్సేన్ ఫిర్యాదు చేశారు. 6) నాకు ఇద్దరు కుమారులు ఉన్నారు, నా భర్త గుండెపోటుతో చనిపోతే వచ్చిన (ఇన్సూరెన్స్) భీమా డబ్బులు ఇవ్వకుండా నా మరిది , అత్త కలిసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని న్యాయం చేయాలని ఆలూరుకు చెందిన సుగుణ ఫిర్యాదు చేశారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హామీ ఇచ్చారు.ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా , సిఐలు శివ శంకర్, విజయలక్ష్మి పాల్గొన్నారు.

## రాష్ట్రంలో తీవ్రమవుతున్న నిరుద్యోగ సమస్యలను పరిష్కరించండి -ఏఐవైఎఫ్



**కర్నూలు నంది పత్రిక.....** విద్యార్థియువజన సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ వినతిపత్రాలు ఇవ్వాలని పిలుపులో భాగంగా కర్నూలులో ప్రజా సమస్య ల పరిష్కార వేదికలో డి ఆర్ ఓ (ఇ=ా) వెంకట నారాయణమ్మ గారి ఏఐవైఎఫ్ ఆధ్వర్యం లో వినతిపత్రం సమర్పించారు ఈ కార్యక్రమం లో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు, నగర అధ్యక్ష కార్యదర్శులు నాగరాజు, బిసన్న లు పాల్గొన్నారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో ఉన్నత విద్యను పూర్తి చేసిన లక్షలాది మంది యువతకు సరైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకపోవడం బాధాకరం అన్నారు రాష్ట్ర లో ఉపాధి అవకాశాల లేమి కారణంగా యువత ఇతర రాష్ట్రాలు, గల్ఫ్ దేశాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల సమయంలో ప్రభుత్వం నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. రాష్ట్రంలో వేలాది ప్రభుత్వ పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయడంలో నిర్లక్ష్యం కొనసాగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న సుమారు నిధి పోర్టల్ తక్షణమే భర్తీ చేయాల్సిన 99,000 పోస్టులను భర్తీ చేస్తూ రెండు లక్షల 30 వేల పైచిలుకు ఉన్న ఉద్యోగాలతో సమగ్ర మెగా జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న 19,000 పోస్టులను భర్తీ చేసి అభ్యర్థుల గరిష్ట వయోపరిమితిని 35 సంవత్సరాలకు పెంచాలని, ఇతర అన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు గరిష్ట వయోపరిమితిని 47 సంవత్సరాలకు పెంచాలని వారు డిమాండ్ చేశారు వీటితోపాటు అర్హులైన నిరుద్యోగులకు నెలకు రూ.3,000 నిరుద్యోగ భృతి చెల్లించడంతో పాటు విద్యుత్, దేవాదాయ, వ్యవసాయ, ఎక్సైజ్, మహిళాశిశు సంక్షేమం, అటవీ తదితర శాఖల్లో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. వాలంటీర్లకు కనీసం రూ.10,000 గౌరవ వేతనం ఇవ్వాలని కోరారు. పేద నిరుద్యోగ యువతకు ఉచిత స్టడీ సర్కిల్స్, స్టడీ మెటీరియల్ అందించి, పారిశ్రామిక శిక్షణతో పాటు ఆర్థిక ప్రోత్సాహకాలు అందించి స్వయం ఉపాధి దిశగా ప్రోత్సహించాలని వారు డిమాండ్ చేశారు .ప్రభుత్వం వెంటనే స్పందించి నిరుద్యోగ సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థియువజనులను ఐక్యం చేసి దశలవారీ ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అవసరమైతే "చలో అమరావతి" కార్యక్రమానికి పిలుపునిస్తామని, దానికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించవలసి ఉంటుందని వారు హెచ్చరించారు.

## ప్రజల ఫిర్యాదులను నాణ్యతతో, వేగవంతంగా పరిష్కరించండి

### డిఆర్ఓ సి. వెంకట నారాయణమ్మ



**కర్నూలు, నంది పత్రిక.....**ప్రజా ఫిర్యాదులను నాణ్యతతో, వేగవంతంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ సి. వెంకట నారాయణమ్మ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా డిఆర్ఓ ప్రజల నుండి సమస్యల వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, ప్రతి దరఖాస్తును పరిశీలించి పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఓపెన్ చేసి పరిశీలించి పరిష్కరించాలన్నారు.. అర్జీదారులకు అందజేసే ఎండార్స్‌మెంట్లు స్పష్టంగా ఉండాలని పేర్కొన్నారు. రీ-ఓపెన్ అయిన అర్జీలపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని, అవి మళ్లీ పెండింగ్‌లో పడకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టీ-హబ్‌లో 'టెకిషో ఏఐ గ్రోత్ సమ్మిట్ 2026' ఘనంగా నిర్వహణ





### నూతన ఏఐ ఉత్పత్తుల ఆవిష్కరణ

**హైదరాబాద్, నంది పత్రిక....** నగరంలోని టీ-హబ్ వేదికగా టెకిషో ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో 'టెకిషో ఏఐ గ్రోత్ సమ్మిట్ 2026' ఘనంగా జరిగింది. కృత్రిమ మేధ (ూా×) ఆవిష్కరణలు, ఉత్పత్తి అభివృద్ధి మరియు సంస్థాగత పరివర్తన ప్రధాన అజెండాగా సాగిన ఈ సదస్సులో పలువురు ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలు మరియు సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు. శాసనసభ సమావేశాల కారణంగా ఈ కార్యక్రమానికి ప్రత్యక్షంగా హాజరుకాలేకపోయిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వీడియో సందేశం ద్వారా తన మద్దతును తెలియజేశారు. తెలంగాణ ప్రభుత్వం సాంకేతికత మరియు ఆవిష్కరణలకు ఇస్తున్న ప్రాధాన్యతను ఆయన ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

ఈ సదస్సులో టీ-హబ్ మాజీ సీఈఓ శ్రీనివాసరావు మహంకాళి (మీా=) మాట్లాడుతూ.. ఏఐ ఉత్పత్తుల ఆవిష్కరణలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ప్రొఫెసర్ అర్జున్ రావు కుతాడి స్టార్టప్ వ్యవస్థ బలోపేతంపై, కిరణ్ కుమార్ కొమట్ల సాంకేతిక పరివర్తనపై ప్రసంగించారు. దిలీప్ బిల్డ్‌కాన్ సీఐఓ సత్యనారాయణ కస్తూరి, ఫైనాన్షియల్ సాఫ్ట్‌వేర్ అండ్ సిస్టమ్స్ ప్రతినిధి డాక్టర్ ఆశిష్ శ్రీవాస్తవ, ఆగ్మెటెక్ వ్యవస్థాపకులు సంజీవ్ ఆర్కాట్, సర్వీస్ నౌ ప్రతినిధి ప్రభాస్ సిన్హా, ఫ్రంట్‌లైన్ ప్రతినిధి రోనాల్డ్ జోసెఫ్, ఆర్ఎక్స్ బెనిఫిట్స్ ఇండియా జీసీసీ ప్రతినిధి సౌరభ్ అగర్వాల్ వంటి ప్రముఖులు పాల్గొని చర్చల్లో కీలక భూమిక పోషించారు. కార్యక్రమంలో భాగంగా టెకిషో సంస్థ తమ వినూత్న ఏఐ ఉత్పత్తులైన మరియు లను ప్రదర్శించింది. సంస్థ ఫ్లాగ్‌షిప్ ప్రోడక్ట్ ' బీటా వెర్షన్‌ను ఈ వేదికపై లాంచ్ చేయడం విశేషం. వ్యాపార సమావేశాలు, ఈవెంట్లలో ఏర్పడే పరిచయాలను అర్థవంతమైన వ్యాపార అవకాశాలుగా మార్చడంలో ఈ సాఫ్ట్‌వేర్ కీలకపాత్ర పోషిస్తుందని ప్రతినిధులు తెలిపారు. ఇది కేవలం సమాచారాన్ని సేకరించడమే కాకుండా, సందర్భోచితంగా ఫాలో-అప్ చేయడంలో వ్యాపార సంస్థలకు తోడ్పడుతుంది. త్వరలోనే ఈ యాప్ గూగుల్ ప్లే స్టోర్ మరియు ఆపిల్ యాప్ స్టోర్‌లలో అందుబాటులోకి రానుంది. తమ సంస్థలోని యువ బృందాలు మెంటార్ల పర్యవేక్షణలో అద్భుతమైన ఏఐ పరిష్కారాలను రూపొందిస్తున్నాయని టెకిషో ప్రతినిధులు పేర్కొన్నారు. హైదరాబాద్ కేంద్రంగా అంతర్జాతీయ స్థాయి ఏఐ ఉత్పత్తులను అందిస్తూ, భారత సాంకేతిక వ్యవస్థలో కీలక భాగస్వామిగా ఎదుగుతామని సంస్థ ధీమా వ్యక్తం చేసింది.

## ఒక్క ఉద్యోగం కుటుంబాన్ని పోషిస్తుంది

### ప్రతి మూడు నెలలకోసారి జాబ్‌మేళా నిర్వహిస్తున్నాం

### యువత ఉద్యోగాలు పొందేందుకు నైపుణ్యాలు నేర్చుకోవాలి

### కర్నూలులో జాబ్‌మేళా ప్రారంభించిన మంత్రి టీజీ భరత్ గుప్తా




**కర్నూలు నంది పత్రిక....** ఒక్కరికి ఉద్యోగం వస్తే ఆ కుటుంబం మొత్తం సంతోషంగా ఉంటుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా అన్నారు. కర్నూలు నగరంలోని బి.క్యాంపు ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కాలేజీలో జాబ్‌మేళాను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 17 కంపెనీల్లో 1125 ఉద్యోగాలను ఈ జాబ్‌మేళా ద్వారా భర్తీ చేస్తున్నట్లు చెప్పారు. యువతీ, యువకులు తగిన నైపుణ్యాలతో ఉద్యోగాలు సాధించాలని సూచించారు. ఉద్యోగాలు సాధించిన యువత ఆ తర్వాత అదే కంపెనీలో స్థిరంగా ఉద్యోగం చేయాలన్నారు. కంపెనీలో పనికి తగ్గట్టు స్కిల్స్ కూడా పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఓర్వకల్లుకు గతంలో ఎన్నడూ లేనివిధంగా కంపెనీలు తీసుకొస్తున్నామన్నారు. జైరాజ్ ఇస్పాత్ కంపెనీని అప్పట్లో సీఎం నారా చంద్రబాబు నాయుడు తీసుకొచ్చారని, ఇప్పుడు అదే కంపెనీ మరో రూ.6వేల కోట్లతో పెట్టుబడి పెడుతోందన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా తాము పనిచేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అవసరమైన మేరకు ప్రభుత్వ ఉద్యోగాలు సైతం భర్తీ చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ దీప్తి, కళాశాల ప్రిన్సిపాల్ నాగస్వామి నాయక్, ఏపీఐఐసీ డైరెక్టర్ జగదీష్ గుప్తా, డీఎస్పీ మెహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్ ఎమ్మెల్యేలకు ఘన స్వాగతం

**బండి ఆత్మకూరు నంది పత్రిక మార్చి 30:** నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి ఘన స్వాగతం లభించింది. సోమవారం బండి ఆత్మకూరు మండలం పరిధిలో ఉన్న గాలి చెన్నయ్యపాలెం, నెమళ్ళ కుంట చెంచుగూడెంలో సిమెంటు రోడ్లు, కమ్యూనిటీ హాలు, నూతన పక్క గృహాలు, ఆర్వో ప్లాంట్ ప్రారంభోత్సవాలకు కలెక్టర్, ఎమ్మెల్యే ఇక్కడికి చేరుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శోభారాణి, తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జి కంచర్ల లింగారెడ్డి, కలెక్టర్ రాజకుమారి గలియాను, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. ఇరువురిని గ్రామ పొలిమేర నుండి మేళ తాళాల మధ్య స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన నృత్య కోలాటం ఆకర్షణగా నిలిచింది.



## విశ్వబ్రాహ్మణ సంక్షేమానికి కృషి చేస్తాం

### ఘనంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ల ప్రమాణస్వీకార మహోత్సవశీ



**కర్నూలు నంది పత్రిక....** గొల్లపూడి బీసీ సంక్షేమ భవన్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ల ప్రమాణస్వీకార మహోత్సవ కార్యక్రమము ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ ఆధ్వర్యంలో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ జి. ఉమాదేవి అధ్యక్షతన వైభవోపేతంగా జరిగింది. విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి కృషి చేస్తామని డైరెక్టర్లు తెలియజేశారు.ఈ కార్యక్రమమునకు ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను , మరియు విశ్వబ్రాహ్మణ సంఘ రాష్ట్ర నాయకులు మరియు విశ్వబ్రాహ్మణ సంఘస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...



# పేదవాడి సొంతింటి కలను సాకారం చేయడమే

# రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత లక్ష్యం




### జిల్లాలో ఘనంగా లబ్ధిదారుల గృహ ప్రవేశాలు

### రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టీ.జీ.భరత్

**కర్నూలు, నంది పత్రిక.....**పేదవాడి సొంతింటి కలను సాకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత లక్ష్యమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టీ.జీ.భరత్ తెలిపారు. సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా 2.50 లక్షల గృహ ప్రవేశాల సందర్భంగా జోహరాపురం లోని నజీబున్నిస బేగం, షేక్ గౌస్ బాషా ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టీ.జీ.భరత్, జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పాల్గొని సంప్రదాయబద్ధంగా ప్రభుత్వం తరపున కొత్త బట్టలను లబ్ధిదారులకు బహూకరించారు. అనంతరం లబ్ధిదారులతో మాట్లాడుతూ గతంలో అద్దె ఇళ్లకు నెలకు ఎంత కిరాయి చెల్లించేవారు, ఇప్పుడు సొంత ఇళ్లు గృహ ప్రవేశం చేసుకున్న తర్వాత ఎలా అనిపిస్తుందని లబ్ధిదారులను ఆరా తీశారు.. గతంలో అద్దె ఇళ్లలో నెలకు కిరాయి చెల్లించడానికి చాలా ఇబ్బందులు పడేవారమని, అటువంటి తరుణంలో 2025 నవంబర్ లో సచివాలయంలో దరఖాస్తు చేసుకోగా వెంటనే మాకు శాంక్షన్ అయిన డబ్బుతో గృహమును నిర్మించుకొని ఈరోజు గృహ ప్రవేశం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి జీవితాంతం రుణపడి ఉంటామని లబ్ధిదారులు తమ యొక్క ఆనందాన్ని మంత్రి, కలెక్టర్ లతో పంచుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ సొంత ఇళ్లు కట్టించుకోవడం అనేది ఒక కల అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇళ్లను ఒక ఎమోషన్‌గా పరిగణిస్తూ, వీటికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పేదవాడి ఇళ్ల నిర్మాణాల కలను సాకారం చేస్తున్నారన్నారు. ౹ాహీౕ (ప్రధాన మంత్రి ఆవాస్ యోజన) పథకాలను సరిగ్గా వినియోగించుకుంటే, లబ్ధిదారులకు రూ. 2.5 లక్షల వరకు లబ్ధి చేకూరుతుందన్నారు. అర్హత ఉన్న వారందరూ దరఖాస్తు చేసుకుని లబ్ధి పొందాలన్నారు. ఇప్పటికే ఇళ్లు పూర్తి చేసుకున్న వారు గృహప్రవేశం చేసుకొని చాలా సంతోషంగా ఉన్నారన్నారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పురసేవ (౹ాబతీఋువఋు) యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని మంత్రి కోరారు. ఈ యాప్ లో నమోదైన సమస్యలు నేరుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డ్యాష్‌బోర్డ్ కు అనుసంధానించబడి ఉంటాయని, దీనివల్ల జవాబుదారీతనం మరింత పెరుగుతుందని మంత్రి వివరించారు

జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర ఏ 2047 10 సూత్రాలలో భాగంగా ప్రతి ఒక్కరికీ సొంత ఇళ్లు ఉండాలనేదే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు. అందులో భాగంగానే ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో ఇంకా 17 వేల మందికి ఇళ్ల స్థలాలు కావలసిన అవసరం ఉందని, దానికి సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపడం జరిగిందన్నారు. ౹ాహీౕ 2.0 అర్బన్ కింద ఈరోజు లబ్ధిదారుల గృహ ప్రవేశాలు చేయడం జరిగిందన్నారు. ౹ాహీౕ 2.0 అర్బన్ లో వార్షిక ఆదాయం 3 లక్షల లోపు ఉండి, సొంత స్థలం ఉన్న వారికి రూ. 2.50 లక్షల ఆర్థిక సాయం ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఇప్పటివరకు ప్రస్తుతం జిల్లాలో 2,600 ఇళ్లు



మంజూరయ్యాయి, అందులో 1,000 ఇళ్లు గ్రౌండింగ్ చేయడం జరిగిందన్నారు. మిగిలిన పనులను అక్టోబర్ లోపు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరికైనా ఇంటి స్థలం ఉండి 3 లక్షల లోపు వార్షిక ఆదాయం ఉన్నట్లయితే సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ ప్రజలకు అవగాహన కల్పించారు. ౹ాహీౕ 2.0 గ్రామీణ కింద స్వీకరించిన దరఖాస్తులలో 30,000 మంది అర్హులుగా ఉన్నారన్నారు. సంబంధిత వారికి యూనిట్ ధర 2.39 లక్షలతో ఇళ్లు మంజూరు చేయబడతాయన్నారు. ౹ాహీౕ 1.0 కి సంబంధించి గతంలో మంజూరైన 53,000 ఇళ్లలో 30,000 పూర్తయ్యాయన్నారు. మిగిలిన 20,000 ఇళ్లను సెప్టెంబర్ 2026 లోపు పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ౹ాజ, దీజ మరియు ౹ా లబ్ధిదారులకు అదనంగా ₹50,000 నుండి ₹70,000 వరకు సాయం అందించామన్నారు.. అంతకముందు కర్నూలు నగరంలోని శరీన్ నగర్ లో నాగన్న, లక్ష్మీదేవి ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమమును కలెక్టర్ ప్రారంభించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం లబ్ధిదారులకు సంప్రదాయబద్ధంగా ప్రభుత్వం తరపున కొత్త బట్టలను కలెక్టర్ బహూకరించారు. కార్యక్రమంలో హౌసింగ్ పిడి చిరంజీవి, మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా వివాహానికి ఆర్థిక సహాయం అందజేసిన వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు



**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 30 ( నంది పత్రిక )** నంద్యాల టౌన్ 38వ వార్డు నందమూరి నగర్ నందు నివాసం ఉంటున్న పేద ముస్లిం మహిళా వివాహానికి స్థానిక మంత్రి వర్యులు చీ.వీ.ఎ.ఫరూక్ వారి కుమారులు చీ.వీ.ఎ.ఫిరోజ్, చీ.వీ.ఎ.ఫయాజ్ గారి ఆదేశాల మేరకు వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బుగ్గరాముడు మాట్లాడుతూ వార్డు నందు ఎవరు మరణించిన, వార్డు నందు ఎవరి వివాహం జరిగిన వారికి ఆర్థిక సహాయం చేయడం జరుతుంది అని ఆయన అన్నారు. ఇప్పటికి దాదాపుగా వార్డు నందు 45 వివాహాలకు 30మంది మరణించిన కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయడం జరిగింది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కుటుంబ సభ్యులు మరియు స్థానిక టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన నంద్యాల జిల్లా చదరంగం జట్టు

### 15 సంవత్సరాల లోపు జిల్లాస్థాయి ఓపెన్ బాల,బాలికల చెస్ పోటీల విజేతలకు బహుమతి ప్రదానం చేసిన డాక్టర్ రవి కృష్ణ




**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 30 ( నంది పత్రిక )** నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో స్థానిక పాలిటెక్నిక్ కళాశాల జింకా ఆడిటోరియం లో నిర్వహించిన 15 సంవత్సరాల లోపు బాల,బాలికల నంద్యాల జిల్లా చదరంగం జట్ల ఎంపిక పోటీలలో విజేతలుగా నిలిచిన వారు రాష్ట్రస్థాయి పోటీలలో జిల్లా జట్టు తరుపున పాల్గొనడానికి ఎంపికయ్యారు. బాలుర విభాగంలో మొదటి స్థానం శివ కార్తికేయ,రెండవ స్థానం హర్షిత్,మూడో స్థానం రషీద్ మహమ్మద్,నాలుగవ స్థానం భువన కార్తికేయ సాధించి బహుమతులు అందుకున్నారు.

**బాలికల విభాగంలో మొదటి స్థానం వెంకట దీక్ష శ్రీ,** రెండవ స్థానం పద్మ నాగ నిఖిల,తృతీయ స్థానం ఆశ్రిత భారతి,నాలుగవ స్థానం తపస్య సాధించి జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ,ప్రధాన కార్యదర్శి జి.రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ జూన్ నెలలో గుడివాడలో జరగనున్న రాష్ట్రస్థాయి చెస్ పోటీలలో ఎంపికైన జట్లు నంద్యాల జిల్లా తరపున పాల్గొంటారని తెలిపారు. గెలిచినవారు భవిష్యత్తు టోర్నమెంట్ లలో మళ్లీ గెలవడానికి, విజయం సాధించని వారు తదుపరి పోటీలలో విజయం సాధించడానికి క్రమశిక్షణతో కూడిన నిరంతర సాధన అవసరమని అన్నారు. జిల్లా జట్టుకు ఎంపికైన వారు కాకుండా వివిధ విభాగాలలో ప్రథమ,ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన క్రీడాకారులకు ట్రోఫీలు, పతకాలు అందజేశారు. ఈ బహుమతి ప్రధానోత్సవం లో డాక్టర్ రవి కృష్ణ తో పాటు జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామసుబ్బారెడ్డి,ప్రకాశం డిస్ట్రిక్ట్ చెస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొండారెడ్డి,ఎన్ ఆర్ జి అకాడమీ వైస్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి ఆర్బిటర్ సుజాత, క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పేదలకు సొంతిల్లు కలను నెరవేర్చిన ప్రభుత్వం ఎమ్మిగనూరులో అభివృద్ధికి నూతన దిశ.



### ఎమ్మిగనూరు శాసన సభ్యులు డాక్టర్ జయ నాగేశ్వర రెడ్డి.

**కర్నూలు, నంది పత్రిక.....** కూటమి ప్రభుత్వం ద్వారా పేదలకు సొంతిల్లు కలను నెరవేర్చిందని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ జయ నాగేశ్వర రెడ్డి పేర్కొన్నారు.సోమవారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న టిడ్కో గృహాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఎమ్మిగనూరు పట్టణంలోని శివన్న నగర్‌లో 1008 మంది లబ్ధిదారులకు గృహాల పంపిణీ సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి పైలాన్ ఆవిష్కరించి, రిబ్బన్ కట్ చేసి అనంతరం లబ్ధిదారులకు ఇంటి మంజూరు పత్రాలు మరియు ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా ఇంటిని నిర్మించుకున్న వారికి పత్రాలను అందజేసి, టిడ్కో లబ్ధి దారులకు మెగా తాళాలను స్థానిక శాసన సభ్యులు డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర రెడ్డి , జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ అందజేశారు.సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... పేదలకు సొంతిల్లు లేని లోటును కూటమి ప్రభుత్వం తీర్చిందని పేర్కొన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం పని చేస్తూ, అర్హులైన ప్రతి కుటుంబానికి నివాస హక్కు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని తెలిపారు. 2014-19 కాలంలో ఎమ్మిగనూరు ప్రజలు తనను మొదటిసారిగా శాసనసభ్యునిగా ఎన్నుకున్న సందర్భాన్ని గుర్తుచేసుకుంటూ, అప్పటి మంత్రి దివంగత వివి మోహన్ రెడ్డి హయాంలో ఇళ్లులేని స్థానిక ప్రజలకు వేల సంఖ్యలో ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన విషయాన్ని వివరించారు. 2011లో తన తండ్రి మరణానంతరం ఇంటింటికీ తిరిగిన సమయంలో ప్రజలు సొంతిల్లు కోసం చేసిన విన్నపాలు తనను ఎంతో ప్రభావితం చేశాయని చెప్పారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి సమస్యను తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించి ఎమ్మిగనూరుకు దాదాపు నాలుగు వేల టిడ్కో గృహాలను మంజూరు చేసినట్లు తెలిపారు. 2014-19 కాలంలో సుమారు 80 శాతం గృహ నిర్మాణ పనులు పూర్తిచేసినప్పటికీ, అనంతరం వచ్చిన ప్రభుత్వం ఆ పనులను పూర్తి చేయకుండా నిర్వీర్యం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మిగనూరులో నివసించే ప్రజల్లో అధిక శాతం చేనేత కార్మికులే ఉన్నారని, వారి జీవనోపాధి కోసం మగ్గాలకు ప్రత్యేక స్థలం అవసరమని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించి దాదాపు ఒక ఎకరా స్థలాన్ని మంజూరు చేసినట్లు తెలిపారు. పార్టీలకు అతీతంగా అర్హులైన వారందరికీ గృహాలను మంజూరు చేస్తున్నామని, సామాజిక న్యాయం, పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో ఈ ప్రాంతాన్ని సమగ్ర అభివృద్ధి చేయడానికి పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, పార్కులు వంటి అన్ని అవసరమైన సదుపాయాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ ప్రాంతం భవిష్యత్తులో ఒక సమగ్ర, ఆధునిక నివాస సముదాయంగా ఎదిగి నూతన ఎమ్మిగనూరు గా పేరుగాంచుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రతి లబ్ధిదారునికి దాదాపు రూ.10 లక్షల విలువైన ఇంటిని ఉచితంగా అందిస్తున్నామని, భవిష్యత్తులో 100 అడుగుల వెడల్పు గల రహదారి నిర్మాణం కూడా చేపడతామని తెలిపారు. ప్రస్తుతం ఉన్న డంప్ యార్డ్‌ను బనవాసి ప్రాంతానికి తరలించే చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఎమ్మిగనూరు ప్రజలకు 24 గంటల శుద్ధి చేసిన త్రాగునీరు అందించేందుకు గాజులదిన్నె ప్రాజెక్టు నుండి రూ.156 కోట్లతో టెండర్ ప్రక్రియ జరిగినది, త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభించి పూర్తిస్థాయిలో నీటి సరఫరా అందించేలా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. తన తండ్రి కలగా ప్రారంభమైన పేదలకు ఇంటి స్థలాల పంపిణీ కార్యక్రమాన్ని, ఇప్పుడు తాను ఎమ్మెల్యేగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో గృహ నిర్మాణాల ద్వారా సాకారం చేయడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.

**ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలతో పేదలకు సొంతిల్లు.** జిల్లాలో పేదల గృహ కలలను సాకారం చేయడంలో ప్రభుత్వం కీలక పాత్ర పోషిస్తోందని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ తెలిపారు. ఎమ్మిగనూరు పట్టణంలోని శివన్న నగర్‌లో నిర్మించిన 1008 టిడ్కో గృహాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, ప్రతి భారతీయుడి జీవితంలో సొంతింటి కల ఒక ప్రధాన ఆకాంక్ష అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎమ్మిగనూరులో ఒకే చోట 1008 గృహాల ప్రారంభం జరగడం ఎంతో ఆనందదాయకమని తెలిపారు. ఈ గృహాలు అత్యంత సైంటిఫిక్



విధానంలో నిర్మించబడి, అన్ని వసతులతో కూడి ఉన్నాయని వివరించారు. కిచెన్, బెడ్‌రూమ్, బాత్‌రూమ్ వంటి అవసరమైన అన్ని భాగాలను సమర్థవంతంగా ఒకే యూనిట్‌లో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో నాణ్యమైన గృహాలు నిర్మించబడటం ప్రజలకు ఎంతో మేలు చేస్తోందని పేర్కొన్నారు. ఒకే ప్రాంతంలో 2000 పైగా గృహాలు నిర్మించబడటం అంటే అది ఒక చిన్న ఊరు తో సమానమని తెలిపారు. ఈ గృహ సముదాయంలో రాబోయే రోజుల్లో స్కూళ్లు, అంగన్‌వాడీ కేంద్రాలు, రోజువారీ అవసరాల కోసం షాపులు వంటి అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రజలు ఇక్కడ స్థిర నివాసం ఏర్పాటు చేసుకుంటే, మరింత అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా పరిశీలిస్తే, ఎమ్మిగనూరు నియోజకవర్గంలోనే 4000కు పైగా గృహాలు నిర్మించబడటం ఒక గొప్ప సాధనగా పేర్కొన్నారు. ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన (౹ాహీౕ-ఋతీఝుఅ) కింద 500కు పైగా గృహాలు మంజూరు చేయగా, గ్రామీణ ప్రాంతాల్లో కూడా గృహ నిర్మాణాలు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. అదనంగా కొత్త గృహాల మంజూరుకు సంబంధించి సర్వే కార్యక్రమాలు కొనసాగుతున్నాయని వివరించారు. టిడ్కో గృహాల సముదాయంలో రహదారులు, తాగునీటి సౌకర్యం, విద్యుత్ వంటి మౌలిక వసతులను ఉచితంగా అందిస్తున్నామని, లబ్ధిదారులు ఈ గృహాలలో నివాసం ఏర్పాటు చేసుకొని ప్రభుత్వ లక్ష్యాలను సఫలీకృతం చేయాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ కోరారు. ఈ కార్యక్రమంలో టిడ్కో సూపరింటెండింగ్ ఇంజనీర్ శేష సాయి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సూర్యనారాయణ, డిప్యూటీ ఇంజనీర్ విక్టర్, మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, కుర్ని కార్పొరేషన్ చైర్మన్ మిన్నప్ప, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్, తహసీల్దార్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ గృహం ప్రారంభించిన ఎంపీడీఓ



**శిరివెళ్ల : (నంది పత్రిక)** సిరివెళ్ల మండల పరిధిలోని యర్రగుంట్ల గ్రామంలో గృహ నిర్మాణ శాఖ ఏఈ యోగి ఆదిత్య రావు అధ్యక్షతన ఎంపీడీవో సి శివమల్లేశ్వరప్ప ఇతర ప్రజాప్రతినిధులు అధికారులు ఎన్టీఆర్ గృహాన్ని ప్రారంభించారు. ఎర్రగుంట్ల గ్రామంలోని చాకలి బంగారయ్యగారి సుబ్బారాయుడు ఎన్టీఆర్ గృహకల్ప పథకం కింద నూతన ఇంటి నిర్మాణం చేపట్టి నివసించేందుకు సిద్ధంగా ఉండగా అధికారులు సోమవారం ప్రారంభించి లబ్ధిదారులతో గృహప్రవేశం చేపించారు. ఈ సందర్భంగా కమతం జయరాంరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ హయాంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ గృహకల్ప పథకం కింద గృహాలు మంజూరు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారి ఆదేశాల మేరకు నేడు ఎన్టీఆర్ గృహాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కమతం జయరాంరెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు లక్ష్మీ రెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ మౌలాలి ఇతర గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## రమాదేవి కులకర్ణి కథల సంపుటి గగ్గమ్మ పుస్తకావిష్కరణ.

**హైదరాబాద్,మార్చి 30** హైదరాబాద్ కూకట్ పల్లి పుచ్చల పల్లి సుందరయ్య విజ్ఞాన్ భవన్ లో తపస్వి మనోహరం అంతర్జాల మాస, వార పత్రిక, పబ్లికేషన్స్ సంస్థ,5వ వార్షికోత్సవ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా ప్రముఖ రచయిత్రి, కవయిత్రి వ్యక్తిత్వ, వికాస నిపుణులు, తపస్వి మనోహరిలో "కాసేపు నాతో "శీర్షిక కాలమిస్ట్, రమాదేవి కులకర్ణి కథల సంపుటి "గగ్గమ్మ" పుస్తకావిష్కరణ ఘనంగా చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్, శ్రీ చంద్రప్రతాప్, కంతేటి, ప్రముఖ కవి, నటులు, సినీ గేయ రచయిత,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ స్వర్ణ నంది,ఉగాది పురస్కార గ్రహీత, ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత, తెలుగు విశ్వవిద్యాలయ బంగారు పతక విజేతశ్రీ సాదనాల వెంకట స్వామీ నాయుడు,ప్రముఖ నవలా రచయిత, కథ, నవల, రేడియో, బుల్లితెర, సినిమా రచయిత, నటుడు, కేంద్ర సాహిత్య అకాడమి పురస్కార గ్రహీత, కళా రత్న, నంది అవార్డుల గ్రహీత శ్రీ పి. చంద్రశేఖర ఆజాద్,తపస్వి సంస్థ సిఈఓ నిమ్మగడ్డ అవినాష్ కార్తిక్, డైరెక్టర్స్ అఖిల, బుజ్జమ్మ, విజయ పాల్గొన్నారు. రచయిత్రి వివిధ పోటీలలో ప్రథమ బహుమతి గెలుచుకున్న ఇరవై రెండు కథల సమాహారమే గగ్గమ్మ అని విశ్లేషించారు. ఈ కార్యక్రమంలో కవులు కళా కారులు తదితరులు పాల్గొన్నారు.



# కస్తూరిబా స్కూల్ ఎస్ ఓ మృతి

**శిరివెళ్ల :(నంది పత్రిక)** సిరివెళ్ల మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యా వసతి గృహ (ఎస్ఓ) ప్రిన్సిపల్ జ్యోతి సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. సుమారు నాలుగు సంవత్సరాలకు పైగా సిరివెళ్ల కస్తూరిబా పాఠశాల ఎస్ఓగా విధులు నిర్వహిస్తూ పాఠశాల అభివృద్ధికి కృషి చేశారని విద్యార్థి నీల తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు ఇంటర్ మీడియట్ కళాశాల మంజూరు అయ్యిందని కస్తూర్బా పాఠశాలకు చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం జరిగిందని



రహదారి సౌకర్యం ఏర్పడిందని విద్యార్థినిల తల్లిదండ్రులు తెలియజేశారు పాఠశాల అభివృద్ధికి విద్యార్థినిలకు ప్రతిరోజు వడ్డించే మెనూ క్వాలిటీ లో రాజీ పడకుండా నీతి నిజాయితీగా ఎస్వో గా విధులు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఎస్ ఓ జ్యోతి మృతి చెందడం పట్ల పాఠశాలలోని పలువురు ఉపాధ్యాయులు సిబ్బంది తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పాఠశాలలో తీవ్ర విషాదం నెలకొన్నది.

స్వగ్రామం గోస్పాడు మండలం దీబగుంట్ల గ్రామంలో అంతక్రియలు ఏర్పాటు చేయనున్నట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు.

# సచివాలయాల ద్వారా మెరుగైన సేవలు





## -గిరిజనులకు త్రాగునీటికోసం ఓహెచ్ ఆర్ ట్యాంక్ ప్రారంభం - ఎమ్మెల్యే గిత్త జయసూర్య

**కొత్తపల్లి - నంది పత్రిక :** సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించబడతాయని ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని భ్రమరాంభ గిరిజన గూడెం నందు ఓవర్హెడ్ ట్యాంకును ఆర్ డబ్ల్యూఎస్ ఎఈ జూబేర్, నూతన సచివాలయాన్ని ఎంపిడిఓ మేరీ, రైతుసేవా కేంద్రాన్ని మండల వ్యవసాయాధికారి అమిరున్నీసా బేగంల ఆధ్వర్యంలో ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజనులతో పాటు గ్రామంలోని ప్రజలకు నీటి వసతి కల్పించేందుకు ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకును 77.50 లక్షల రూ.నిర్మాణం పూర్తిచేశామన్నారు. అదేవిధంగా ప్రజలకు గ్రామాల్లో మెరుగైన సేవలు అందించేందుకు రూ 45 లక్షలతో సచివాలయం, రైతుల సౌకర్యార్థం రూ.25 లక్షల వ్యయంతో ఆర్ఎస్ కేంద్రాలను నిర్మాణాలు పూర్తి చేసి ప్రజలకు, రైతులకు అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు.

**ఎమ్మెల్యేసార్ రోడ్డు వేయించండి....** మండలంలోని గువ్వలకుంట్ల గ్రామం నుంచి పాలెం చెరువు గూడెంకు రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్నామని ఎమ్మెల్యేసార్ దయవుంచి మాకు రోడ్డు వేయించాలని గిరిజనులు ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. ఉన్నరోడ్డు గుంతల మయంగా, పెద్ద పెద్ద కంకర రాళ్ల తేలి ప్రయాణానికి ఇబ్బందిగా ఉందని, దీంతో ఆటోలో రావాలంటే సుమారు 300 రూపాయాల నుంచి 500 వరకు ప్రత్యేక బాడుగ ఇస్తున్నామని వాపోయారు స్పందించిన ఎమ్మెల్యే వెంటనే అదికారులతో మాట్లాదారు. కాగా ఇప్పటికి గువ్వలకుంట్ల నుండి పాలెంచెరువు గూడెంకు రోడ్డు మంజూరు అయిందని కాంట్రాక్టర్లను ఏర్పాటుచేసి బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టి గిరిజనులకు రవాణా ఇబ్బందిలేకుండా చూస్తారని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచు లక్ష్మీదేవి, ఆర్ బ్ల్యూఎస్ డి ఈఈ శ్రీనివాసరెడ్డి పీఆర్ ఎఈ మద్దిలేటి. డిప్యూటీ తహసీల్దార్ ఆరుణ, నాగంపల్లి సోసైటీ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్, తదితర శాఖల అధికారులు ఉన్నారు



# వైఎస్సీపీ జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి ని కలిసి కృతజ్ఞతలు తెలిపిన చాపాటి లక్ష్మి నారాయణ రెడ్డి



**పోరుమామిళ్ల మార్చి 30 (నంది పత్రిక):** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార విభాగం సంయుక్త కార్యదర్శిగా చాపాటి లక్ష్మి నారాయణ రెడ్డి నియమితులైన సందర్భంగా, కడప జిల్లా వైఎస్సీపీ జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ, లక్ష్మి నారాయణ రెడ్డి కృషికి తగిన ఫలితం దక్కిందని అభినందించారు. ఇదే విధంగా పార్టీ ప్రయోజనాల కోసం డిసి గోవింద రెడ్డి ఆశీషులతో కష్టపడి పనిచేసి, పార్టీకి మరింత సేవ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చంద్ర ఓబుల్ రెడ్డి , చాపాటి సాయి నారాయణ రెడ్డి , చాపాటి నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

# విధులు నిర్వహించని మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) వెంకటయ్య ని సస్పెండ్ చెయ్యాలి. ఎస్ఎఫ్ఐ





**పోరుమామిళ్ల, మార్చి 30 (నంది పత్రిక):** మండలంలోని విద్యా వ్యవస్థ సక్రమంగా కొనసాగేందుకు కీలక పాత్ర పోషించాల్సిన మండల విద్యాశాఖ అధికారి ( ఎం ఈ ఓ ) వెంకటయ్య తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించకుండా దుమ్మాలు కొడుతూ బయట షికారులు కొడుతున్నారని సోమవారం పోరుమామిళ్ల విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్ద ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి. అన్నారు

**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....** పాఠశాలల పర్యవేక్షణలో నిర్లక్ష్యం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ఆలస్యం, విద్యార్థుల విద్యా ప్రమాణాలపై తగిన శ్రద్ధ లేకపోవడం వంటి అనేక సమస్యలు వెలుగులోకి వస్తున్నాయి. ప్రభుత్వం నిర్దేశించిన విధానాలు, పథకాలు పాఠశాల స్థాయికి సక్రమంగా చేరడం లేదు. దీనివల్ల విద్యార్థులు నష్టపోతున్నారు. అలాగే, పాఠశాలల్లో మౌలిక వసతుల లోపాలు ఉన్నందున వారికి దృష్టికి తీసుకువెళ్లే సందర్భంలో ఎన్నోసార్లు చెబుదామని వెళ్లిన సందర్భంలో ఆఫీసులకు దుమ్మా కొడుతూ బయట శిఖర్లకు అలవాటు పడుతున్న ఎంఈఓ 1 వెంకటయ్య గారి పై వెంటనే చర్యలు తీసుకోవాలని అదేవిధంగా పోరుమామిళ్ల మండలంలోని సమస్యలు అనేకమార్లు తీసుకువెళ్లిన ఇంతవరకు వాటి పరిష్కారం కోసం ఏమాత్రం కృషి చేయడానికి ముందుకు రావట్లేదని వారన్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే స్పందించి మండల విద్యాశాఖ అధికారిపై విచారణ జరిపించి, తగిన చర్యలు తీసుకోవాలని మా విజ్ఞప్తి. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా బాధ్యతాయుతంగా వ్యవహరించే అధికారులను నియమించాలని కోరుతున్నాము.

# తెల్లపురి గ్రామంలో ఘనంగా అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం మరియు శంకుస్థాపనలు చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్





**నంద్యాల సిటీ బ్యూరో.గోస్పాడు మార్చి 30, 2026 ( నంది పత్రిక)** నంద్యాల నియోజకవర్గం గోస్పాడు మండలం తెల్లపురి గ్రామ పంచాయతీ పరిధిలో సోమవారం నాడు భారీ ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథిగా విచ్చేసి పలు అభివృద్ధి పనులను ప్రారంభించడంతో పాటు కొత్త పనులకు భూమిపూజ చేశారు.

**మంత్రి ఫరూక్ గ్రామంలో పూర్తయిన 9 రకాల అభివృద్ధి పనులను ప్రారంభించారు.** తెల్లపురి కుందు నది నుండి దస్తగిరి స్వామి వరకు నూతనంగా నిర్మించిన సి.సి. రోడ్డు, జె.జె.ఎమ్ నిధుల కింద ఏర్పాటు చేసిన వాటర్ స్కీమ్, ఎస్.సి. కాలనీలలో సి.సి. రోడ్లు, డ్రైనేజీ కాలువలు మరియు స్మశాన వాటికకు రోడ్డు సౌకర్యం, గ్రామ సచివాలయం, అంగన్‌వాడీ స్కూళ్లు మరియు పాఠశాలల అభివృద్ధి పనులు.

**నూతన పనులకు భూమిపూజ:** మంత్రి ఫరూక్ గారు సుమారు 1.25 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థాన పునరుద్ధరణ (జీర్ణోద్ధారణ) పనులకు భూమిపూజ నిర్వహించారు. వీటితో పాటు ఆర్.ఓ. వాటర్ ప్లాంట్ మరియు మరికొన్ని సి.సి. రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం మరియు శంకుస్థాపన చేసిన అనంతరం మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ "రాష్ట్ర ప్రభుత్వం పల్లెల అభ్యున్నతికి పెద్దపీట వేస్తోందని .

ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు . తెల్లపురి గ్రామ పంచాయతీలో నేడు సుమారు 9 అభివృద్ధి పనులను ప్రారంభించుకోవడం, మరిన్ని కొత్త పనులకు శ్రీకారం చుట్టడం సంతోషకరం." అని తెలిపారు. "సుమారు 1.25 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థాన జీర్ణోద్ధారణ పనులు చేపట్టడం జరిగిందని . గ్రామాల్లో భక్తిభావం, ఆధ్యాత్మికత పెంపొందేలా ఆలయాల పునరుద్ధరణకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందన్నారు. గ్రామంలో సి.సి. రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, మరియు సురక్షితమైన తాగునీటి కోసం వాటర్ ప్లాంట్ వంటి పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తామన్నారు. ముఖ్యంగా పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధి ద్వారా భావి తరాలకు మెరుగైన విద్యను అందిస్తామన్నారు అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని అధికారులను ఆదేశించడమైనదని

. గ్రామ ప్రజలు కూడా అభివృద్ధి పనుల్లో భాగస్వాములై, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి. రాబోయే రోజుల్లో తెల్లపురిని ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామన్నారు ఈ కార్యక్రమంలో తెల్లపురి గ్రామ సర్పంచ్ శ్రీమతి కాటంరెడ్డి సుధామణి, కే.సి. కెనాల్ డి.సి. ఛైర్మన్ మరియు గోస్పాడు మండల టి.డి.పి. అధ్యక్షులు కాటంరెడ్డి తులసీశ్వర రెడ్డి , టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , గ్రామ పెద్దలు, టీడీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది మరియు భారీ సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఖాసీం వల్లి కి మదర్ థెరిసా సేవా రత్న పురస్కారం



**కాశినాయన మార్చి 30 (నంది పత్రిక):** కాశినాయన మండలం లోని మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల, బాలాయ పల్లె నందు సెకండరీ గ్రేడు ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న ఖాసీం వల్లి 2026 సంవత్సరానికి గాను మదర్ థెరిస్సా ఫౌండేషన్ (పోరుమామిళ్ల )ద్వారా "మదర్ థెరిస్సా సేవా రత్న "పురస్కారం అందుకున్నారు. విద్య మరియు సామాజిక రంగాలలో ఖాసీం వల్లి చేస్తున్న కృషిని గుర్తించి ఫౌండేషన్ వారు ఈ పురస్కారానికి ఎంపిక చేయడం జరిగింది. ఈ పురస్కారానికి 14 రంగాలలో బెస్ట్ సర్వీస్ అందించిన వారిని ఎంపిక చేయడం జరిగింది. ఈ పురస్కారం తో తన పట్ల మరింత బాధ్యత పెరిగిందని, తనకు పురస్కారానికి ఎన్నిక చేసిన మదర్ థెరిస్సా ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. పురస్కారం అందుకోవడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు పల్లా. దస్తగిరి బాబు, మండల విద్యాధికారులు మహమ్మద్ షఫీ, నిర్మల, జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యవర్గ సభ్యులు దాదాపీర్, గఫార్,లైబ్రరియన్ పఠాన్ ఆఫ్రిది, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# నూతన గృహాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి



**మంత్రాలయం , న్యూస్ :-** మంత్రాలయం మండల పరిధిలోని వగరూర్ గ్రామంలో కురువ గోవిందమ్మ జగనన్న కాలనీలో నూతనంగా నిర్మించిన గృహాన్ని మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి సోమవారం రిబ్బన్ కట్ ప్రారంభించారు. అంతకు ముందు గ్రామానికి చేరుకున్న ఆయనకు వైఎస్సార్ సీపీ నాయకులు , కార్యకర్తలు పూల వర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు. అనంతరం కురువ గోవిందమ్మ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి కి శాలువా కప్పి పూలమాలలు వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రమాదేవి , వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షులు భీంరెడ్డి , వైఎస్సార్ సీపీ మండల ఇన్చార్జ్ విశ్వనాథ్ రెడ్డి , వైఎస్సార్ సీపీ నాయకులు , కార్యకర్తలు , సచివాలయం అధికారులు ఉన్నారు. మాజీ సర్పంచ్ శ్రీను ను పరామర్శించిన ఎమ్మెల్యే :- వగరూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ శ్రీను గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ,వైఎస్ఆర్సిపి మండలాధ్యక్షుడు భీమిరెడ్డి ,ఇన్చార్జి విశ్వనాథ్ రెడ్డి తో కలిసి ఇంటికి వెళ్లి పరామర్శించి , ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడవద్దని ధైర్యంగా ఉండాలన్ని , ఎల్లప్పుడు అండగా ఉంటామన్నారు.

# డప్పుచర్మకారులకు భూమి, స్థలం కేటాయించాలి: రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్

## కళాకారులకు ఐడీ కార్డులు, డప్పులుడ్రెస్‌లు అందించి ఉపాధి అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి

**బద్వేల్, మార్చి 30 (నంది పత్రిక):** డప్పు కళాకారులు మరియు చర్మకారులకు ప్రభుత్వ గుర్తింపు, భూమి, ఉపాధి అవకాశాలు కల్పించాలని డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కరుణాకర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి కుటుంబానికి 3 సెంట్లు స్థలం, 3 ఎకరాల భూమి కేటాయించాలని కోరారు. అలాగే కళాకారులందరికీ ఐడెంటిటీ కార్డులు, డప్పులు, డ్రెస్సులు, గజ్జలు అందించాలని విజ్ఞప్తి చేశారు. బద్వేల్ పట్టణంలోని పెన్షన్ కార్యాలయంలో డప్పు కళాకారుల సంఘం, చర్మకార వృత్తిదారుల సంఘం (కేవీపీఎస్ అనుబంధం) ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో ఈ డిమాండ్లు చేశారు. ఈ సమావేశానికి కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండి జకరయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కరుణాకర్ మాట్లాడుతూ, డప్పు కళాకారులు, చర్మకారులు వంటి వృత్తిదారులు సమాజంలో వివక్షకు గురవుతున్నారని అన్నారు. వారి సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని సూచించారు. డప్పు కళ భారతీయ ప్రజా జీవనంలో కీలక పాత్ర పోషిస్తుందని, ఇది కేవలం సంగీత వాయిద్యం మాత్రమే కాకుండా సామాజిక చైతన్యానికి ప్రతీక అని వివరించారు. చర్మకార వృత్తి మనిషి నాగరికత ప్రారంభం నుంచే కీలకమైనదని, అయితే నేటి పరిస్థితుల్లో ఈ వృత్తిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో వీరు కనీస వసతులు లేకుండా దయనీయ పరిస్థితుల్లో జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాల ప్రచారంలో డప్పు కళాకారులకు అవకాశాలు కల్పించి, వారికి ఉపాధి మార్గాలు చూపించాలని ఆయన డిమాండ్ చేశారు. చర్మకారులకు న్యాయం జరిగే వరకు పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని, చర్మకారుల సంఘం అధ్యక్షుడు శిఖామణి, దళిత నాయకులు కేశవయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# పేదరిక నిర్మూలనకు 'పీ4' పునాది

## నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ తొలి వార్షికోత్సవంలో మార్గదర్శకులకు ప్రశంసా పత్రాలు



**కర్నూలు నంది పత్రిక.....** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టనర్షిప్ (పీ4) కార్యక్రమం పేదరిక నిర్మూలనకు బలమైన పునాదిగా నిలుస్తుందని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అన్నారు. స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో పీ4 పథక తొలి వార్షికోత్సవాన్ని నిర్వహించారు. మార్గదర్శకులు క్రిష్ణకిషోర్, షా ఫహద్ సయ్యద్, సోమిశెట్టి శ్రీకాంత్, కే.శేషగిరి శెట్టిలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. పలువురు బంగారు కుటుంబాలు తమకు కలిగిన లబ్దిని వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పీ4 కార్యక్రమం ద్వారా ప్రభుత్వంతో పాటు ప్రజలు, ప్రైవేట్ సంస్థలు కలిసి పని చేయడం వల్ల సమాజంలో స్థిరమైన మార్పులు తీసుకురావచ్చన్నారు. పేద కుటుంబాల ఆర్థిక స్థితి మెరుగుపడటానికి ఈ విధానాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని, ఉన్నత స్థానాల్లో ఉన్న పారిశ్రామికవేత్తలు, ఎన్ఆర్ఐలు, ఇతరత్రా వర్గాల ప్రజలు మార్గదర్శకులుగా నమోదు చేసుకోవాలని కమిషనర్ సూచించారు.

## శ్రీ మద్దిలేటి స్వామి.దేవస్థానం నందు హక్కు భుక్తముల కొరకు వేలం పాట



**బేతంచెర్ల మార్చి 30 ( నందిపత్రిక ).** బేతంచెర్ల మండలం ఆర్ ఎస్ రంగాపురం గ్రామ పరిధిలో గల శ్రీ మద్దులేటీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం నందు 31/3 /2026 తేదీ మంగళవారం ఉదయము ఎనిమిది గంటల నుండి హుండి కౌంటింగ్ నిర్వహించబడును. అదేవిధంగా ఉదయము 11:30 గంటల నుంచి దేవస్థానం కు సంబంధించిన కొన్ని హక్కుభుక్తముల కొరకు వేలంపాట నిర్వహించబడును కావున ఆసక్తి గల అభ్యర్థులు పాల్గొనవలసిందిగా ఉప కమీషనర్ & శ్రీ మద్దులేటీ స్వామి దేవస్థానం కార్య నిర్వహణ అధికారి ఎం. రామాంజనేయులు ప్రకటన ద్వారా సోమవారం తెలియజేశారు.

# డిపో హై స్కూల్‌లో పదవ తరగతి పరీక్షలపై అధికారుల ముమ్మర తనిఖీలు



**వెలుగోడు, మార్చి30 (నంది పత్రిక):** వెలుగోడు పట్టణంలోని డిపోల్ హై స్కూల్‌లో పదవ తరగతి వార్షిక పరీక్షలపై అధికారులు సోమవారం ముమ్మర తనిఖీలు నిర్వహించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ సంజామల ఎంఈఓ రమణారెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ మాధవ పరీక్షా కేంద్రాన్ని సందర్శించి పరీక్షల నిర్వహణను సమీక్షించారు. ప్రతి పరీక్షా గదిని పరిశీలించడం, విద్యార్థుల తనిఖీలు నిర్వహించడం ఎలాంటి అవకతవకలు జరగకుండా పర్యవేక్షించడం. పరీక్షలు పగడ్బందీగా, ప్రశాంత వాతావరణంలో విద్యార్థుల క్రమశిక్షణతో తీరుపై అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. నియమాలను పాటిస్తూ విద్యార్థులు పరీక్షలు రాస్తుండటం అభినందనీయమని. ఈ సందర్భంగా స్థానిక ఎంఓ బ్రహ్మం నాయక్, అధికారుల తనిఖీలు పరీక్షల నిర్వహణలో మరింత స్పష్టంగా, కట్టుదిట్టమైన పర్యవేక్షణకు దోహదపడుతున్నట్లు తెలిపారు. పరీక్షా విధులు నిర్వహిస్తున్న సిబ్బంది కృషిని ఆయన ప్రశంసించారు.

# పెంచిన వంటగ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలి

### పెట్రోలు డీజిల్ కొరత తీర్చాలి
### సిటీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా

**కర్నూలు నందిపత్రిక** బిజెపి ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలు వెంటనే తగ్గించి పెట్రోల్ డీజిల్ ను అందుబాటులోకి తేవాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బి క్రాంతి నాయుడు కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. సోమవారం పెంచిన వంటగ్యాస్ ధరలకు వ్యతిరేకంగా కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సిటీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు షేక్ జిలాని భాష ఆధ్వర్యంలో జరిగిన ధర్నా కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బి క్రాంతి నాయుడు మాట్లాడుతూ ఎల్పీజీ, పెట్రోల్ మరియు డీజిల్ ధరల పెరుగుదలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలోని అధిక పన్నుల విధానం కారణంగా ఇంధన ధరలు సామాన్య ప్రజలకు భారంగా మారాయని, పేద మరియు మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలతో రవాణా ఖర్చులు పెరిగి, అవసరమైన వస్తువుల ధరలు కూడాఅధికమవుతున్నాయని, రైతులు మరియు చిన్న వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సుంకాలను తగ్గించాలని, ఎల్పీజీ సబ్సిడీ పునరుద్ధరించాలనీ, పెట్రోల్ మరియు డీజిల్‌ను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలని, అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యాట్ తగ్గించి ప్రజలకు ఉపశమనం కల్పించాలని క్రాంతి నాయుడు డిమాండ్ చేశారు. అనంతరం సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష మాట్లాడుతూ గత 15 రోజులుగా గ్యాస్ బుక్ చేస్తే ఇంత వరకు గ్యాస్ వచ్చే పరిస్థితి లేదనీ వంట గ్యాస్ సిలిండర్ పై 60 రూపాయలు పెంచి ఈ ప్రభుత్వము సామాన్యుడి నడుము విరిసి సామాన్యుడి జీవితాలతో ఆటలాడుతూ ట్రంప్ ఎలాగా ఆడిస్తే అలా నరేంద్ర మోదీ ఆడుతున్నారనీ నరేంద్ర మోదీ ఈ దేశ ప్రజల జీవితాలతోఆడుకుంటున్నాడు. విదేశాల నుంచి మన దేశానికి నౌకలు బయలు దేరి వచ్చాయని చెప్తున్నారు. మరి మన దేశ నౌకలు బయలుదేరి వచ్చినప్పుడు ఎందుకు గ్యాస్ కొరత ఉంది, ఎందుకు అత్యవసర సమావేశాలు ముఖ్య మంత్రులు మిట్టింగ్ లు పెడ్తున్నారని జిలాని భాష ప్రశ్నించారు. ఎందుకు మీరు సెంట్రల్ మినిస్టర్లతో అత్యవసర మిట్టింగ్ లు పెడ్తున్నారు. హైదరాబాద్ లో గత వారం రోజులుగా వందల సంఖ్యలో వాహనాలు క్యులు కడుతున్నారు. బైకులు, కార్లు పెట్రోలు కొరత లేనపుడు ఎందుకు ప్రజలు బయపడ్తున్నారు. ఎందుకు మీరు ఒక్క నమ్మకం ఇవ్వలేక పోతున్నారని కాంగ్రెస్ పార్టీ తరఫున అడుగుతున్నామని, ప్రజలకు నరేంద్ర మోడీ గారు ట్రంప్ కి సరేండర్ అయినారు ఏఫష్టిన్ ఫైల్ లో తన పేరు ఉందని తన పేరు ఎక్కడ బైట పెడతారో అని మోడీని ఎక్కడ ఇబ్బంది పెడతారో అని బయపడి ఈ దేశ ప్రజల మీద పన్నులు వేస్తున్నారో నరేంద్ర మోదీ వెంటనే ఉపశమహరించు కోవాలనీ, ఉపసంహరించుకున్న తర్వాతనే ముందుకు వెళ్లాలని ఈ సందర్భంగా మేము తెలియ జేసుకుంటున్నాము. దీనికన్నా ముందు నోట్ల రద్దుతో జనాలు ఇబ్బందులు పడ్డారు. మోడీ పాలనలో జనాలు క్యూలో నిలవడం అలవాటైపోయిందని ఈ పద్ధతి మార్చుకోవాలని నరేంద్ర మోడీ ని గట్టిగా హెచ్చరిస్తున్నానని జిలాని భాష తెలియజేశారు. నరేంద్ర మోడీ ఈ దేశ ప్రజలకు మాయమాటలు చెప్పి అందలం ఎక్కినారని దేశంలో ఎటువంటి పురోగతి లేదని ప్రభుత్వ సంస్థలను, ప్రైవేటుపరం చేస్తున్నారని, ఎల్ఐసి, రైల్వేలను, రోడ్ల అ మ్ముతున్నాడని నరేంద్ర మోడీ కి పరిపాలన చేతకాకపోతే వెంటనే రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీలో రాహుల్ గాంధీ కి బాధ్యతలు అప్పగించాలని ఈ దేశాన్ని ముందుకు తీసుకు వెళ్లే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని ఈ సందర్భంగా జిలాని భాష తెలియజేశారు. ముందుగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ జెండాలు, ప్లకార్డులు చేతబట్టి బిజెపి డౌన్ డౌన్ నరేంద్ర మోడీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ కలెక్టరేట్ వద్ద గల మహాత్మా గాంధీ విగ్రహం ముందు నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్ టి యు సీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఖాద్రి బాషా, కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్సి బజారన్న, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఏ సూర్య ప్రకాష్ రెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్ ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రజాక్, నంద్యాల మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ జాకీర్ హుస్సేన్, ఐఎన్టియుసి రాష్ట్ర కార్యదర్శి ఎం సుంకన్న, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కే రాఘవేందర్ రెడ్డి, డిసిసి మాజీ ఉపాధ్యక్షులు కే వెంకటరెడ్డి, డిసిసి మాజీ ప్రధాన కార్యదర్శులు రియాజుద్దీన్, సయ్యద్ నవీద్, ఐఎన్టీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ కిషోర్, సి సిటీ అధ్యక్షులు సిటీ రేపల్లె ప్రతాప్, డిసిసి మాజీ కార్యదర్శులు బి సుబ్రహ్మణ్యం ఎస్సీ సెల్ సిటీ అధ్యక్షులు డబ్ల్యూ.సత్యరాజు వార్డు ఇన్చార్జీలు షబ్బీర్ జావీద్ కాంగ్రెస్ నాయకులు, వశీ భాష, ఆసిఫ్ అలీ రంగస్వామి, పాల్గొన్నారు.



## పీ4 "అంటే కేవలం నగదు బదిలీ కాదు..
## భావి తరాల జీవన ప్రమాణాల మార్పు!
### రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టీజీ భరత్ గుప్తా




**కర్నూలు, నంది పత్రిక.....**బంగారు కుటుంబాల' అభివృద్ధి అంటే కేవలం నగదు బదిలీ కాదని.. వారి పిల్లల ఉన్నత భవిష్యత్తు, ఆలోచనా విధానం మరియు జీవనశైలిని మెరుగుపరచడమే పీ4' కాన్సెప్ట్ అసలు ఉద్దేశ్యమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టీజీ భరత్ గుప్తా వివరించారు.సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో "పి4 వార్షికోత్సవ స్వర్ణాంధ్ర ఏ 2047" కార్యక్రమమును నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏడాది క్రితం రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టినపీ4 కాన్సెప్ట్ ఒక కొత్త కాన్సెప్ట్ అన్నారు. జూ= అంటే ఏదైనా అవసరం ఉన్నప్పుడు కేవలం డబ్బు సహాయం చేసి వదిలేయడం అన్నారు. కానీపీ4 కాన్సెప్ట్ అనేది బంగారు కుటుంబాలకు కేవలం డబ్బు సహాయం చేయడం మాత్రమే కాకుండా, వారి పిల్లల భవిష్యత్తు, వారి ఆలోచనా విధానం మరియు జీవనశైలిని మెరుగుపరచడమే ఈ కాన్సెప్ట్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. జిల్లాలో మార్గదర్శకులు బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవడంలో ఇంకా పెండింగ్ ఉందన్నారు. జిల్లాలో దాదాపు 59,000 మంది బంగారు కుటుంబాలను, కర్నూలు నియోజకవర్గంలో 2,137 బంగారు కుటుంబాలను మార్గదర్శకులు దత్తత తీసుకోవాల్సి ఉందన్నారు. ఇక్కడ హాజరైన మార్గదర్శులందరూ మీ వారందరికీ దీని యొక్క ప్రాముఖ్యతను వివరించి, దత్తత తీసుకునే విధంగా వారిని ప్రోత్సహించాలన్నారు.. డాక్టర్లు, రియల్టర్లు, వ్యాపారవేత్తలు మరియు బంగారు నగల వ్యాపారుల వద్దకు వెళ్లి ఈ కాన్సెప్ట్ గురించి వివరించి, వారిని భాగస్వాములను చేయాలని మంత్రి సిపిఓ కి సూచించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఉన్న ధనిక మరియు మధ్యతరగతి వర్గాల వారికి అవగాహన కల్పించేలా టీమ్‌లను పంపాలని మంత్రి సిపిఓ కు సూచించారు. దత్తత తీసుకునే ప్రక్రియలో నిజంగా అర్హులైన వారు ఎవరో గుర్తించి ముందుకు వెళ్లడం చాలా ముఖ్యం అన్నారు. పేదరికం లేని సమాజం సాధించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. కర్నూలు అసెంబ్లీ పరిధిలో ఉన్న పెండింగ్ లక్ష్యాన్ని త్వరగా పూర్తి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. స్థిరమైన ప్రభుత్వం ఉంటే ఒక రాష్ట్రం ఎలా అభివృద్ధి చెందుతుందో మహారాష్ట్ర, గుజరాత్ ఒక ప్రధాన ఉదాహరణ అన్నారు. సింగపూర్, దుబాయ్ వంటి విదేశాలను చూసినా, అక్కడ స్థిరమైన ప్రభుత్వాలు ఉండటం వల్లే అభివృద్ధి సాధ్యమైందన్నారు. ఈ రోజు ప్రపంచవ్యాప్తంగా ఎన్నో సంక్షోభాలు ఉన్నా, మోదీ నాయకత్వంలో భారతదేశం సురక్షితంగా ఉందన్నారు. ప్రస్తుతం అరబ్ దేశాల నుండి ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టడానికి చాలా ఆసక్తి చూపిస్తున్నారన్నారు. జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాలను సమన్వయం చేసుకుంటూ పేదరిక నిర్మూలన కోసం పాటుపడటమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. పేదరికం అంటే కేవలం ఆర్థిక సమస్య మాత్రమే కాదని, మౌలిక వసతులు, విద్య మరియు వైద్య సౌకర్యాలు లేకపోవడం కూడా అని కలెక్టర్ వివరించారు. సమాజంలో ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉన్నవారు లేదా నైపుణ్యం కలిగిన వ్యక్తులు మరియు సంస్థలు మార్గదర్శులుగా వ్యవహరిస్తారన్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలను బంగారు కుటుంబాలుగా గుర్తించి, వారిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం ఈ పథకం యొక్క లక్ష్యం అన్నారు. సమాజంలో ఆర్థికంగా బాగున్న 10% మంది వ్యక్తులు, వెనుకబడిన 20% మందిని దత్తత తీసుకుని వారి అభివృద్ధికి తోడ్పడతారన్నారు.

జిల్లాలో ఈ పథకం కింద ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఒక ఊరిలో బ్రిడ్జి నిర్మాణం, పాఠశాలలో ప్లేగ్రౌండ్ లెవలింగ్ మరొక్క పాఠశాలల్లో కాంపౌండ్ వాల్ నిర్మాణం, ఒక ప్రాంతంలో లైబ్రరీ ఏర్పాటు, పైప్‌లైన్ పనుల ద్వారా దాదాపు 200 కుటుంబాలకు నీటి సదుపాయం కల్పించడం జరిగిందన్నారు. కర్నూలు జిల్లాలో మరియు నియోజకవర్గాల్లో విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ల ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ యూనిట్లలో యువ నిపుణులను భాగస్వాములను చేస్తూ, ప్రభుత్వానికి, ప్రజా ప్రతినిధులకు మరియు అధికారులకు మధ్య వారు ఒక వారధిలా పనిచేస్తారన్నారు. గ్రామాల్లో ఉన్న అవసరాలను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకురావడం, అలాగే 'మార్గదర్శులు' ఆ గ్రామాలను దత్తత తీసుకుని అక్కడ మౌలిక సదుపాయాలను కల్పించడం వంటివి చేస్తారన్నారు. జిల్లాలోని పెద్ద కంపెనీలు మరియు సంస్థలను ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కలెక్టర్ కోరారు. జిల్లాలో ఇప్పటికే 91 వేల కుటుంబాలు మార్గదర్శులుగా నమోదయ్యాయన్నారు. పీ4 కార్యక్రమం ద్వారా 32 వేల కుటుంబాలకు చేయూతను అందించడం జరిగిందన్నారు. జిల్లాలోపీ4 కార్యక్రమం ద్వారా అనేక సేవా కార్యక్రమాలు విజయవంతంగా అమలు అవుతున్నాయన్నారు. కర్నూలు జిల్లా ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని రాయనగర్ వార్డు నంబర్ 37 ప్రాంతంలో మార్గదర్శి గుడిసె కృష్ణమ్మ లక్ష రూపాయల వ్యయంతో ఐరన్ బ్రిడ్జిని నిర్మించారన్నారు. మంత్రాలయం మండలం మాధవరం గ్రామం ఎన్టీఆర్ కాలనీ లో మార్గదర్శి రాకేష్ రెడ్డి లక్ష రూపాయలతో తాగునీటి పైపులైన్ ఏర్పాటు చేసి 200 కుటుంబాలకు నీటి సౌకర్యం కల్పించారన్నారు.పీ4 అనేది కేవలం ఒక పథకం మాత్రమే కాదని, ఇదొక సామాజిక ఉద్యమమని, అందరూ కలిసికట్టుగా పనిచేస్తేనే 'జీరో పావర్టీ' (పేదరికం లేని సమాజం) లక్ష్యాన్ని సాధించగలమని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం టీబీ పేషెంట్స్ మరియు న్యూట్రిషన్ కోసం 15 లక్షల రూపాయలు విరాళం ఇచ్చిన, అమరావతిలోని అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి కోటి రూపాయలు విరాళం ఇచ్చిన, జిల్లాలోని అనేక సాంస్కృతిక మరియు కళారంగ కార్యక్రమాలకు చేయూతనిచ్చిన, ++ఎ పే బ్లాక్స్ కోసం కోటి రూపాయలు విరాళం ఇచ్చిన, అలాగే ఉర్దూ యూనివర్సిటీకి కూడా కోటి రూపాయలు విరాళంగా ఇచ్చిన మంత్రి గారికి కలెక్టర్ ఘన సన్మానం చేశారు. అదే విధంగా మార్గదర్శులు విజయమ్మ, డా. సుధాకర్ రావు, తిరుపల్ రెడ్డి, కే.వి.సుబ్బారెడ్డి, ఆర్సనల్ మెటల్ ఎగ్జిక్యూటివ్ వారికి ఘన సన్మానం చేశారు. కార్యక్రమంలో డి ఆర్ ఓ సి.వెంకట నారాయణమ్మ, సిపిఓ భారతి, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్ లు, మార్గదర్శకులు, బంగారు కుటుంబాలు పాల్గొన్నారు.



# కార్మికహక్కులు హరించే లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

### జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం ఐక్య ఉద్యమాలు ::
### ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మునెప్ప

**కర్నూలు నందిపత్రిక** కేంద్రంలో ఉండే నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికుల హక్కులు ఉద్యోగ భద్రత హరించే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు అయ్యేవరకు ఉద్యమాలు ఉధృతం చేస్తామని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్ మునెప్ప తెలిపారు. సోమవారం ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం నందు విలేకరుల సమావేశంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్ మునెప్ప మాట్లాడుతూ ఈనెల 28 29 తేదీలలో ఆలూరు పట్టణంలో ఏఐటీయూసీ 21వ జిల్లా మహాసభలు ఘనంగా నిర్వహించడం జరిగిందని ఈ మహాసభల్లో కార్మిక హక్కులు అదేవిధంగా జిల్లా సమగ్రాభివృద్ధి కోసం అనేక అంశాలపై చర్చించి చేసిన తీర్మానాలు ఆ తీర్మానాలను విలేకరుల సమావేశంలో వివరించారు.స్వాతంత్ర పూర్వం నుండి కార్మికులకు ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు, సంక్షేమ పథకాలు అమలు కోసం కార్మికులు పోరాటాలు నిర్వహించి సాధించుకున్నటువంటి 29 కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం వాటిని రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ అమలు చేసి యాజమాన్యాలకు లాభాలు వచ్చే విధంగా కుట్ర చేయడం సిగ్గుచేటని విమర్శించారు. కార్మికుల కనీస అవసరాలు తీర్చేందుకు ప్రజాస్వామ్యబద్ధంగా సమ్మె చేసే హక్కులను కూడా లేబర్ కోడ్స్ హరించే విధంగా ఉన్నాయని వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో నూతన పరిశ్రమలు ఏర్పాటు కాకపోవడంతో నిరుద్యోగం పెరగడంతో పాటు ఉద్యోగం ఉపాధి లేక కోట్లాది యువత తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మరోవైపు ఉద్యోగ భద్రత లేకుండా ప్రభుత్వ రంగ సంస్థలు అన్నీ కూడా ప్రైవేటీకరణ చేసేందుకు మోడీ ప్రభుత్వం ఆనిర్ణయాన్నివిరమించుకోవాలని కోరారు. తిరుపతిలో రాష్ట్ర మహాసభల ఏప్రిల్ 26 నుండి 28 వరకు ఏఐటీయూసీ18వ రాష్ట్ర మహాసభలో తిరుపతి నగరంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్ కృష్ణయ్య ప్రధాన కార్యదర్శిగా లెనిన్ బాబు ఏకగ్రీవ ఎన్నిక ఏఐటీయూసీ 21వ జిల్లా మహాసభల సందర్భంగా నూతన జిల్లా కమిటీని 69 మంది కౌన్సిల్ సభ్యులను మరియు 15 మంది జిల్లా ఆఫీస్ బేరర్స్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర కార్యదర్శి ఎస్ మునెప్ప తెలిపారు. జిల్లా అధ్యక్షులుగా ఎన్ కృష్ణయ్య ఉపాధ్యక్షులుగా ఎం సి రాముడు (కోడుమూరు) ఎస్ రమీజాభి (ఆశా వర్కర్స్ యూనియన్) ఏ ఈశ్వర్ (ఆటో వర్కర్స్ యూనియన్) వడ్డే రంగన్న (ఆలూరు) ఎస్ రంగన్న (పత్తికొండ)

**జిల్లా గౌరవ అధ్యక్షులుగా ఎస్ మునెప్ప**

జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్ లెనిన్ బాబు కార్యదర్శులుగా కాంతమ్మ (అంగడి వాడి వర్కర్స్ హెల్పర్స్ అసోసియేషన్ )ఓబి నాగరాజు (ఆదోని )జి చంద్రశేఖర్ ( కర్నూలు) కే తిమ్మ గురుడు (ఎమ్మిగనూరు) పులగం మద్దిలేటి ( మున్సిపల్ వర్కర్స్ యూనియన్)

**కోశాధికారిగా బి వెంకటేష్ (కర్నూల్)** 21వ జిల్లా మహాసభ సందర్భంగా చర్చించి తీర్మానించిన తీర్మానాలు వీటి అమలు కోసం భవిష్యత్తులో ఉద్యమాలు ఉధృతం చేస్తామని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎన్ కృష్ణయ్య యన్ లెనిన్ బాబు అన్నారు

**తీర్మానాలు** 1) అంగన్వాడీ వర్కర్స్ కు ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు ,వేసవి సెలవులు కల్పించి, ఖాళీగా ఉన్న సిడిపిఓ పోస్టుల భర్తీలో అంగన్వాడి వర్కర్స్ కు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు పిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలి, సొంత భవనాలు నిర్మించి అనేక యాప్స్ పని భారం తగ్గించాలి.

2) బిల్డింగ్ వర్కర్స్ కు సంక్షేమ బోర్డుని పున ప్రారంభించి, పెండింగ్ లో ఉన్న 40 వేల క్లైయిమ్స్ ని క్లియర్ చేయాలి, ప్రమాదవశాత్తు చనిపోతే 10 లక్షలు అదేవిధంగా తీవ్రంగా గాయపడి వికలాంగుల మారితే ఐదు లక్షల రూపాయలు వీటితోపాటు పింఛన్ ఇవ్వాలి. మహిళ కార్మికులకు కాన్పులు కొరకు 50 వేల రూపాయలు ఇవ్వడంతోపాటు ఎన్ని కానుపులు జరిగినా అన్ని 50వేల రూపాయలు ఇవ్వాలి ,ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్కువ మంది పిల్లలు కణాలని హామీ ఇచ్చిన మేరకు ఉచిత విద్య అందించాలి. 3) ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడంతో పాటు వాహన మిత్ర లైసెన్స్ కలిగిన ప్రతి ఆటో కార్మికులకు వర్తింప చేయడంతో పాటు ఆటోనగర్ మరియు ఆటోల కొనుగోలుకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలి. 4) ఆశ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి సుప్రీంకోర్టు తీర్పు మేరకు వేతనం నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలి. నాణ్యమైన యూనిఫామ్, మరియు సంక్షేమ పథకాలన్నీ అందించాలి. 5) హమాలీ కార్మికులకు కూలి రేట్లు పెంచడంతోపాటు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడం మరియు వయసు మళ్లిన 55 సంవత్సరాలు వారికి పింఛన్లు ఇవ్వాలి 6) మున్సిపల్ కార్మికులకు పిఆర్సి అమలతోపాటు జీతాలు పెంచాలి ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు వర్కర్స్ పర్మినెంట్ చేయాలి. 7) హోటల్ కార్మికులకు కనీస వేతనాలు నిర్ణయించి ప్రమాదం జరిగితే యాజమాన్యం 10 లక్షల రూపాయలు, అదేవిధంగా వంటలు గ్యాస్ కట్టెల పొయ్యి చేయడం వల్ల అనారోగ్యానికి కి గురి అయ్యే అవకాశం ఉన్నందున ఇన్సూరెన్స్ లు యాజమాన్యాలు చేయించాలి.కార్మిక సంఘాలు కేవలం జీతాలు పెంచడం, ఉద్యోగ భద్రత కాకుండా జిల్లా సమాగ్రాబ్ది కోసం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కూడా పోరాటాలు నిర్వహించాలని ఈ క్రింది తీర్మానాలు చేయడం జరిగింది 8) హంద్రీనీవా కాలువను వెడల్పు చేసి పత్తికొండ ఆలూరు నియోజకవర్గంలో పంట పొలాలకు సాగునీరు అందించేందుకు పిల్ల కాలువలు ఏర్పాటు చేయాలి

9) 8 టీఎంసీల సామర్థ్యంతో ఏర్పాటు చేయవలసిన వేదవతి ప్రాజెక్టును నిధులు కేటాయించి వెంటనే పూర్తి చేయాలి. 10) ఆర్డీఎస్ కుడి కాలువ నిర్మాణం పూర్తి చేసి ఎమ్మనూరు ప్రాంతంలో సాగునీరు త్రాగునీరు అందించాలి.

11) ఓర్వకల్ పారిశ్రామిక కారిడార్ లో ఉద్యోగాలు, ఉపాధి కల్పనలో జిల్లా ప్రజలకు 80 శాతం ప్రాధాన్యత ఇవ్వాలి. 13) కర్నూలు నగరం నుండి విజయవాడకు వెళ్లేందుకు ప్రతిరోజు రైలు నడిపించాలి. 14) కర్నూల్ ప్రభుత్వ హాస్పిటల్ ను ఎయిమ్స్ తరహాలో అభివృద్ధి చేసేందుకు నిధులు కేటాయించి స్పెషలిస్టులు మరియు రెగ్యులర్ డాక్టర్లను నియమించాలి. 15) ప్రభుత్వ పాఠశాలలో స్కూలు ఆయాలు కేవలం నెలకు 4000 మాత్రమే జీతాలు వస్తున్నాయి ,వాటిని పదివేలకు పెంచి నేరుగా వారి అకౌంట్లోనే వేయాలి. పై తీర్మానాల అమలు కోసం కార్మిక లోకాన్ని ప్రజలను ఐక్యం చేస్తూ ఐక్య ఉద్యమాల ద్వారా ఉద్యమాలు ఉధృతం చేస్తామని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎన్ కృష్ణయ్య లెనిన్ బాబు తెలిపారు ఈ సమావేశంలో ఏఐటీయూసీ సీనియర్ నాయకులు ఎన్ మనోహర్ మాణిక్యం, నగర అధ్యక్ష కార్యదర్శులు జి చంద్రశేఖర్ బి వెంకటేశ్వర్లు, ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఏ ఈశ్వర్, హోటల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి టి రామాంజనేయులు, నగర నాయకులు కృష్ణారెడ్డి , బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు నల్లన తదితరులు పాల్గొన్నారు.




# ప్రతి మహిళకు సొంత ఇల్లు ఉండాలనేది జీవితకాల స్వప్నం



### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**పాలకొల్లు బ్యూరో చీఫ్ మార్చి 30నంది పత్రిక** సొంత ఇల్లు ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రతతో పాటు గౌరవాన్ని కూడా అందిస్తుందని, ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా వేలాది కుటుంబాల కలలను సాకారం చేస్తోందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. పాలకొల్లు పట్టణం 26వ వార్డులో గేదెల సత్యవతిరాంబాబు దంపతులు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ( పి ఎం ఏ వై ) పథకం కింద నిర్మించుకున్న గృహాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రారంభించారు. అనంతరం ఆమె గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని దంపతులను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, ప్రతి మహిళకు సొంత ఇల్లు ఉండాలనేది జీవితకాల స్వప్నమని, ఆ స్వప్నాన్ని నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. సొంత ఇల్లు ఉంటే కుటుంబానికి ఆర్థిక స్థిరత్వం, భద్రత పెరుగుతుందని, పిల్లల భవిష్యత్తుకు కూడా అది బలమైన పునాది అవుతుందని వివరించారు. జిల్లా వ్యాప్తంగా గృహ నిర్మాణ కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నామని, ఈ రోజు ఒకేసారి 5,056 టిడ్కో గృహాలు మరియు 536 పీఎంఏవై గృహాలను లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని తెలిపారు. రానున్న నెలల్లో మిగిలిన గృహాలను కూడా పూర్తి చేసి, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి అందజేయడానికి చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. గేదెల సత్యవతిరాంబాబు దంపతులకు జిల్లా కలెక్టర్ గృహ0 తాళం చెవులను అందజేసి, వారి కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ప్రభుత్వానికి, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ జి. పిచ్చయ్య, తహసీల్దార్ వై.కృష్ణ కిషోర్, స్థానిక అధికారులు, లబ్ధిదారులు మరియు ప్రజలు పాల్గొన్నారు.



## మెగా జాబ్ మేళాలో 60 మందికి ఉద్యోగాలు

**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 30 నంది పత్రిక** ఆళ్లగడ్డ పట్టణంలోని అనంత డిగ్రీ కాలేజీలో సోమవారం నిర్వహించిన మెగా జాబ్ మేళాలో 60 మందికి ఉద్యోగాలు లభించాయి. జాబ్ మేళాకు సుమారు 300 మంది నిరుద్యోగ యువత పాల్గొనగా దాదాపు 15 కంపెనీలు పాల్గొని అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ జాబ్ మేళాలో మొత్తం 60 మంది అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఎంపికయిన వారికి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ చేతుల మీదుగా శాంక్షన్ లెటర్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో అనంత విద్యాసంస్థల అదినేత అనంత రామసుబ్బారెడ్డి, కంపెనీల అధినేతలు, సిబ్బంది పాల్గొన్నారు.



# పట్టణ పేదల సొంతింటి కల సాకారం.. ప్రభుత్వ సాయం అభినందనీయం



## జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖా మంత్రి ఎస్. సవిత జేసీ, ఎమ్మెల్యే లతో కలిసి కడప నగరంలో టిడ్కో గృహాలకు గృహ ప్రవేశం

**కడప,బ్యూరో చీఫ్ మార్చి 30 నంది పత్రిక :** పట్టణ పేదల సొంతింటి కలను సాకారం చేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదే అని.. జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖా మంత్రి ఎస్. సవిత పేర్కొన్నారు రాష్ట్ర రాజధాని అమరావతి నుండి ఆంధ్రప్రదేశ్ టౌన్షిప్ మరియు ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఏపీ టిడ్కో), హౌసింగ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది గృహాలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ నేపథ్యంలో మన జిల్లా స్థాయి ప్రారంభోత్సవ కార్యక్రమానికి.. కడప లక్ష్మీ నగర్ టిడ్కో కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా ఇంచార్జి మంత్రి ఎస్. సవిత తోపాటు ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే ఆర్. మాధవి రెడ్డి, జేసీ డా. నిధి మీనా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి మంత్రి మాట్లాడుతూ.. ఇళ్లు లేని పట్టణ పేదింటి మహిళలకు వారి సొంతింటి కలను సాకారం చేయడంలో ప్రభుత్వం చేపడుతున్న విధానాలు అభినందనీయం అన్నారు. హౌసింగ్ పథకం కింద వైఎస్ఆర్ జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం పట్టణ ప్రాంతాల్లోని కుటుంబాలకు టిడ్కో సంస్థ ద్వారా అభివృద్ధి చేసిందన్నారు. ఈ పంపిణీ చేయడంతో పాటు ఇళ్లను మంజూరు చేయడంలో, లబ్ధిదారుల ఎంపిక అత్యంత పారదర్శకంగా చేపట్టడం జరిగిందన్నారు.. కడప మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన – అర్బన్ పథకంలోని అఫోర్డబుల్ హౌసింగ్ ఇన్ పార్ట్నర్షిప్ ( ఏ హెచ్ పి ) పథకం ద్వారా ఏపీ టిడ్కో నిర్మించిన ++3 గృహాల ప్రారంభోత్సవం జరుగుతున్న ఈ శుభ సందర్భంగా మీ అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (అర్బన్) పథకం ద్వారా పట్టణ పేదలకు సొంత ఇంటి కలను నిజం చేయడం మన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ఆ లక్ష్యాన్ని సాధించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు.ఏపీ టిడ్కో ద్వారా ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (అర్బన్) ఎహెచ్పి పథకం కింద కడప నగరపాలక సంస్థ పరిధిలో మొత్తం 2,432 ++3 గృహాలు నిర్మించబడుతున్నాయి. వాటి వివరాలు క్రింది విధంగా ఉన్నాయన్నారు. కడప నగరంలో పేస్-1, 2 లలో కలిపి మొత్తంగా 2432 గృహాలకు ప్రారంభోత్సవం చేయడం జరిగిందన్నారు. ఫేస్-1 లో భాగంగా.. లక్ష్మీ నగర్ లో మొత్తం 992 గృహాలు నిర్మించడమైనదన్నారు. వీటి నిర్మాణానికి రూ. 78.16 కోట్ల అంచనా వ్యయంమంజూరు కాగా.. ఫేస్-1, లక్ష్మీ నగర్ లో గృహ నిర్మాణ పనులు పూర్తిస్థాయిలో పూర్తయ్యాయన్నారు. ఫేస్-11 లో భాగంగా.. చలమారెడ్డి పల్లి నగర్లో మొత్తం 1,440 నిర్మించబడుతున్నాయి. వీటి నిర్మాణానికి అంచనా వ్యయం రూ. 100.52 కోట్లు. ప్రస్తుతం గృహ నిర్మాణ పనులు సుమారు 80 శాతం పూర్తయ్యాయి. మిగిలిన పనులను త్వరలో పూర్తి చేసి లబ్దిదారులకు అందించడం జరుగుతుందన్నారు. గృహాల కోసం ప్రత్యేకంగా (+తీశీబఌం ావజవశ్రీ ావతీజఱఎవ =వంవతీజశీఱతీ) మరియు ఞూ (ావఘ్తువ ఎతీఞ్ఎవఞ్ ాశ్రీఖఞ్) ఏర్పాటు చేయబడిందన్నారు. అదేవిధంగా విశాలమైన రహదారులు, వీధి దీపాలు మరియు మురుగు నీటి కాలువల సదుపాయాలు కల్పించబడ్డాయి. ఈ భవనాలు ఆధునికమైన షియర్ వాల్ టెక్నాలజీ (షేర్ వాల్ టెక్నాలజీ ) ద్వారా నిర్మించబడినవి. ఇందులో గోడలు అన్నీ ఆర్ సి సి కాంక్రీట్ తో నిర్మించబడ్డాయని, అందువల్ల ఈ గృహాలు అత్యంత నాణ్యతతో, మరియు దీర్ఘకాలం ఉపయోగపడే విధంగా నిర్మించబడ్డాయన్నారు ఏపీటిడ్కో ద్వారా నిర్మించబడిన గృహాలు లబ్దిదారుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి. ఈ గృహాల అందజేత ద్వారా లబ్దిదారులు సురక్షితమైన, స్థిరమైన నివాసాన్ని పొందుతూ తమ కుటుంబాలతో ఆనందంగా జీవించగలుగుతారన్నారు.ఈ మహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వాములైన ముఖ్యమంత్రి కి, ప్రజాప్రతినిధులకు, అధికారులు, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నా మన్నారు. ప్రత్యేకంగా, ఈ గృహాలను పొందిన లబ్దిదారులందరికీ హృదయపూర్వక అభినందనలు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మీ కుటుంబ భవిష్యత్తును మరింత మెరుగుపరచుకోవాలని కోరుకుంటున్నాను. ముఖ్యంగా మహిళల భాగస్వామ్యం ఈ కార్యక్రమానికి ఎంతో



బలం ఇచ్చిందన్నారు. ఎమ్మెల్యే మాధవి రెడ్డి మాట్లాడుతూ.. ఈ రోజు పేద ప్రజలందరికీ పండుగ రోజు అని, వారి సొంతింటి కల సాకారం అయిన శుభదినం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "సొంతింటి ఇళ్లు" ఎన్టీఆర్ హౌసింగ్ పథకం పేదల సొంతింటి కలను సాకారం చేసిందని, ఇది రాష్ట్ర చరిత్రలోనే మహత్తరమైన ఘట్టం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో పట్టణ,. ప్రాంత పేద ప్రజలకు లక్షల మందికి పైగా పేదప్రజల సొంతింటి కల సాకారం చేసిన రాష్ట్ర ప్రభుత్వం.. సంక్షేమానికి మారుపేరుగా నిలిచిందన్నారు. కేవలం ఇంటి స్థలాల పంపిణీనే కాకుండా.. పట్టణ ప్రాంత లబ్ధిదారులకు అన్ని రకాల వసతులతో బహుళ అంతస్తుల భవనాలను నిర్ణయించి ఇవ్వడం పట్ల పట్టణ పేద ప్రజల్లో ఆనందం వెల్లివిరుస్తోందన్నారు. పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం హౌసింగ్ పథకాన్ని పరిపూర్ణ స్థాయికి తీసుకొచ్చి అన్ని వసతులతో రూపుదిద్దుకున్న లబ్ధిదారుల గృహాలకు ఈ రోజు సామూహిక గృహ ప్రవేశాలు చేసే శుభ కార్యక్రమాన్ని చేపట్టడం సంతోషించదగ్గ విషయం అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా.. ల్లఓ బృహత్తర కార్యంగా, పండుగ వాతావరణంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం శుభపరిణామం అన్నారు. అంతకుముందు.. జిల్లా ఇంచార్జి మంత్రి సవిత, ఎమ్మెల్యే. మాధవి రెడ్డి, జాయింట్ కలెక్టర్ డా.నిధి మీనా, శోభాయమానంగా ముస్తాబైన నూతన గృహాలకు గృహ ప్రవేశాలు చేసి.. పలు గృహాల్లోకి వెళ్లి లబ్ధిదారులకు అభినందనలు తెలుపుతూ వారి సొంతింటి కల సాకార సంబరాల్లో పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర కార్పోరేషన్ చైర్మన్ గండికోట వెంకటసుబ్బయ్య, షేక్ కార్పోరేషన్ చైర్మన్ ముక్తియర్, పాల కొండ్రాయుడు దేవస్థానం చైర్మన్ రెడ్డెయ్య యాదవ్, నగర కమిషనర్ రాకేష్ చంద్రం, ఆర్. శ్రీనివాసులు రెడ్డి, జిల్లా నాయకులు భూపేష్ రెడ్డి, పలువురు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ టీచర్ వెంకటేశ్వర్లు మృతి ఎమ్మెల్సీ డీసీ గోవింద రెడ్డి ఘన నివాళి



**పోరుమామిళ్ల మార్చి 30 (నంది పత్రిక ):**పోరుమామిళ్ల టౌన్ ఉద్దికట్ట వీధికి చెందిన రిటైర్డ్ టీచర్ పొట్టి వెంకటేశ్వర్లు మృతి చెందడంతో ప్రాంతంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్సీ డీసీ గోవింద రెడ్డి వారి స్వగృహానికి చేరుకుని పార్థివ దేహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటేశ్వర్లు ఎంతో ఆప్యాయ స్వభావం కలిగిన వ్యక్తి అని, ఎక్కడ కలిసినా ప్రేమగా పలకరించే మంచి మనసున్న గురువుగా గుర్తు చేసుకున్నారు. విద్యాబోధన ద్వారా అనేక మంది విద్యార్థుల భవిష్యత్తులను వెలుగొందించిన గొప్ప ఉపాధ్యాయుడిగా ఆయనను అభివర్ణించారు. సమాజానికి మంచి వ్యక్తులను అందించిన గురువుగా ఆయన సేవలను కొనియాడారు. అలాగే రచన, కవిత్వం, పాటల పట్ల ఆయనకు ఉన్న ఆసక్తి ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు రాజీవ్ భాష, జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ రాళ్లపల్లి నరసింహులు, బట్టు కాశయ్య, హుస్సేన్ పీరా, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరంగాపురం ఫీల్డ్ అసిస్టెంట్ పై అధికారుల విచారణ



**రుద్రవరం ప్రతినిధి మార్చి 30 (నంది పత్రిక):** శ్రీరంగాపురం ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ విశ్వనాథ రెడ్డి పై అధికారులు విచారణ జరిపారు. సోమవారం ఉపాధి ఏపీ డి సాంబశివరావు, ఎంపీడీవో భాగ్యలక్ష్మి, ఏపీఎం గౌరీ బాయి, ఫీల్డ్ అసిస్టెంట్ పై విచారణ చేపట్టారు. గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న విశ్వనాథరెడ్డి వికలాంగుల కోటా కింద పెన్షన్ తీసుకుంటున్నారని నంద్యాలలోని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో గ్రామస్తులు అతనిపై ఫిర్యాదు చేశారన్నారు. దీంతో అధికారులు అతనిపై విచారణ జరిపి నివేదికను అందజేయాలని ఉన్నతాధికారులు ఆదేశించడంతో అధికారులు విచారణ జరిపారు. ఈ విచారణలో ఉపాధి ఈసీసుబ్బన్న సిబ్బంది పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలనే పీ4 కార్యక్రమం

## టీడీపీ ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి



**మంత్రాలయం , న్యూస్ :-** పేదరిక నిర్మూలన లక్ష్యంగా రూపొందించిన పీ4 కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని మంత్రాలయం టీడీపీ ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన మంత్రాలయం ఎంపిడివో కార్యాలయంలో మార్గదర్శి బంగారు కుటుంబాలు 10-20 స్వర్ణాంధ్ర 2047 కార్యక్రమం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరిక నిర్మూలన లక్ష్యంగా రూపొందించిన పీ4 కార్యక్రమం సాధారణ పథకం కాదని, సమాజంలో ఆర్థిక అసమానతలను తగ్గించి ప్రతి కుటుంబాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లే మహత్తర కార్యక్రమన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు గారి దూరదృష్టితో స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ పేద కుటుంబాలను స్వయం సమృద్ధి వైపు తీసుకెళ్లడం జరుగుతుందన్నారు.మార్గదర్శి బంగారు కుటుంబాల కార్యక్రమం ద్వారా కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపడటంతో పాటు భవిష్యత్తుపై నమ్మకం పెరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జీరో పావర్టీ పీ4 ప్రోగ్రాం వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని స్వర్ణాంధ్ర 2047 విజన్ను డిజిటల్ ప్రదర్శన ద్వారా వివరించారు. గత ఏడాది కాలంలో పేద కుటుంబాల అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలు మరియు లబ్ధిదారులకు అందిన ప్రయోజనాలను అధికారులు వివరించారు.ఈ కార్యక్రమంలో యువనేత ఎన్.రాకేష్ రెడ్డి, కౌతళం సొసైటీ చైర్మన్ వెంకటపతి రాజు కి అందిన అవార్డులు మన నియోజకవర్గానికి గర్వకారణం. సమాజ అభివృద్ధికి కృషి చేస్తున్న వారిని సత్కరించడం అంటే సేవా భావానికి గౌరవం ఇవ్వడం అన్నారు. ప్రభుత్వం, పరిశ్రమలు మరియు సమాజం కలిసి పనిచేస్తేనే పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించవచ్చని పేర్కొంటూ, సంస్థలు తమ సీఎస్ఆర్ కార్యక్రమాల ద్వారా ముందుకు రావడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ డీపీవో భాస్కర్ తహశీల్దార్ రమాదేవి ఎంపీడీఓ నూర్జాహాన్, పెద్దకడుబురు ఎంపీడివో,విజినరీ ప్లానింగ్ ఆఫీసర్ రాజు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం ...

## కర్నూలు ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

**కర్నూలు నందిపత్రిక** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 98 ఫిర్యాదులు వచ్చాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన ... జిల్లా ఎస్పీ.కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 98 ఫిర్యాదులు వచ్చాయి.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...**

1) హైదరాబాద్ లో ఈదర వెంకట రమేష్ డైరెక్షన్ డిపార్ట్మెంట్ ప్రోగ్రామర్ గా పనిచేస్తున్నాడు, నేను శేఖర్ డాన్స్ మాస్టర్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్నపుడు పరిచయం అయ్యాడు .



పలు టీవీ లలో డైరెక్షన్ డిపార్ట్మెంట్ లలో ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి రూ.11 లక్షల 13 వేలు తీసుకొని మోసం చేశాడని కర్నూలు, వెంకటరమణ కాలనీకి చెందిన లోకేష్ ఫిర్యాదు చేశారు. 2) ఎస్సీ బ్యాక్ లాగ్ పోస్టులలో ఒక అటెండర్ పోస్టు ఖాళీ గా ఉందని, ఆ ఒక్క ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి గవర్నమెంట్ పాలిటెక్నిక్ లో పనిచేసే ఒక అడ్మినిస్ట్రేషన్ అధికారి రూ. 3 లక్షలు తీసుకొని మోసం చేశాడని కర్నూల్, గౌలీగేరి కి చెందిన అర్జున్ ఫిర్యాదు చేశారు. 3) ప్రభుత్వ పాఠశాలలలో విద్యాంజలి పథకం కింద కాంట్రాక్టు బేసిక్ ప్రకారము కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగశీ ఇప్పిస్తానని చెప్పి గూడూరుకు చెందిన కరుణాకర్ రూ.3 లక్షలు తీసుకొని ఒక నెలలో జాయినింగ్ లెటర్ వస్తుందని చెప్పి మోసం చేశాడని కర్నూలు, ముజఫర్ నగర్ కు చెందిన శివకుమార్ ఫిర్యాదు చేశారు. 4) కర్నూల్ ఆగ్రో స్కై కంపెనీకి చెందిన ఒక వ్యక్తి రూ. 5 లక్షల 95 వేలకు అగ్రికల్చర్ స్ప్రేయింగ్ డ్రోన్ ఇప్పిస్తామని , ఉపాధి , శిక్షణ కూడా ఇప్పిస్తామని, నెలకు లక్ష దాకా ఆదాయం వస్తుందని మోసపూరిత మాటలు చెప్పి ఫేక్ డ్రోన్ ప్రోడక్ట్ ఇచ్చి మోసం చేశాడని కర్నూలు, రేమట చెందిన కు ప్రభాకర్ శెట్టి ఫిర్యాదు చేశారు. 5) మిర్చి పంటను కొనుగోలు చేసి డబ్బులు ఇవ్వకుండా మోసాలకు పాల్పడుతున్న వారి పై చర్యలు తీసుకోవాలని కల్లూరు మండలం కు చెందిన హుస్సేన్ ఫిర్యాదు చేశారు. 6) నాకు ఇద్దరు కుమారులు ఉన్నారు, నా భర్త గుండెపోటుతో చనిపోతే వచ్చిన (ఇన్సూరెన్స్) భీమా డబ్బులు ఇవ్వకుండా నా మరిది , అత్త కలిసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని న్యాయం చేయాలని ఆలూరుకు చెందిన సుగుణ ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా కర్నూలు ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ శ్రీ హుస్సేన్ పీరా , సిఐలు శివ శంకర్, విజయలక్ష్మి పాల్గొన్నారు.

# పోటాపోటీగా జరిగిన శిరివెళ్ల మేజర్ పంచాయతీ వేలం పాటల్లో 15లక్షల రాబడి



**శిరివెళ్ల :(నంది పత్రిక)** సిరివెళ్ల మండల కేంద్రంలోని శిరివెళ్ల మేజర్ గ్రామపంచాయతీ బహిరంగ వేలం పాటల్లో 15 లక్షల 30 వేల రూపాయలు రాబడి వచ్చినట్లు డిప్యూటీ ఎంపీడీవో ఇన్చార్జి ఈవో అశ్విన్ కుమార్ తెలియజేశారు. సర్పంచ్ లక్కాకుల సాలమ్మ చంద్ర అధ్యక్షతన జరిగిన మేజర్ గ్రామ పంచాయతీ వేలంపాటలకు డిఎల్పిఓ రాంబాబు ముఖ్య పర్యవేక్షణ అధికారిగా హాజరయ్యారు.డైలీ మార్కెట్ ఆరు లక్షల 50,000, సంత మార్కెట్ 8 లక్షలు, కబేలా మార్కెట్ 80 వేల రూపాయలతో అధిక వేలంపాటదారులు కైవసం చేసుకున్నారని తెలియజేశారు. పోటాపోటీగా జరిగిన వేలం పాటల్లో అధిక రాబడి వచ్చిందని మేజర్ గ్రామ పంచాయతీ నిబంధనల మేరకు శిస్తు వసూలు చేస్తారని ఈ సందర్భంగా ఈవో పేర్కొన్నారు. ఈ వేలం పాటల్లో నీటి సంఘం ప్రెసిడెంట్ సూర రామ, , ఉప సర్పంచ్ బసాపురం ఇంతియాజ్, లక్కాకుల చంద్ర, జనసేన మండల కన్వీనర్ పసుల నరేంద్ర, ఇతర గ్రామ ప్రముఖులు వేలంపాటదారులు గ్రామపంచాయతీ సిబ్బంది, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మేచరాజుపల్లిలో శతాధిక వృద్ధురాలు మృతి.




## 106 సంవత్సరాల వయస్సులో 5 తరాలను చూసిన అదృష్టవంతురాలు.

**మహబూబాబాద్, మార్చి 30(నంది పత్రిక):** మహబూబాబాద్ జిల్లా మేచరాజుపల్లి గ్రామంలో శతాధిక వృద్ధురాలు కొమ్మినేని తిరుపతమ్మ మరణం గ్రామాన్ని విషాదంలో ముంచెత్తింది. 106 సంవత్సరాల సుదీర్ఘ జీవితం గడిపిన ఆమె, ఆదివారం సాయంత్రం కన్ను మూయడంతో కుటుంబ సభ్యులు మాత్రమే కాకుండా గ్రామస్థులంతా తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. నెల్లికుదురు మండలం మేచరాజుపల్లి గ్రామానికి చెందిన కొమ్మినేని తిరుపతమ్మ ఒక గొప్ప జీవన గాథకు నిదర్శనం. సాధారణ కుటుంబంలో జన్మించి, ఎన్నో కష్టసుఖాలు ఎదుర్కొంటూ, కాలానుగుణంగా మారుతున్న ప్రపంచాన్ని ప్రత్యక్షంగా చూసిన అరుదైన వ్యక్తిగా ఆమె నిలిచారు. ఆమెకు ఒక్కడే కుమారుడైన కొమ్మినేని సోమయ్య ఉండగా, ఆయన ద్వారా నలుగురు మనుమలు సుధాకర్, వెంకన్న, యాకయ్య, వీరన్నలు ఉన్నారు. వీరందరికీ వివాహాలు జరగడంతో పాటు, వారి పిల్లలు కూడా పెళ్లిళ్లు చేసుకుని తమ కుటుంబాలను విస్తరించారు. ఈ విధంగా తిరుపతమ్మ ఐదు తరాల వారిని తన కళ్లారా చూసే అదృష్టం పొందారు. ఇటీవలే ఆమె 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కుటుంబ సభ్యులు ఎంతో ఘనంగా శతదినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఆ వేడుకల్లో తిరుపతమ్మ ఆనందం, చిరునవ్వు అందరినీ ఆకట్టుకుంది. ఇంటిల్లిపాది సంతోషంతో నిండిన ఆ ఇంటిలో, నిన్నటివరకు హర్షోత్సాహాలు కనిపించగా, ఈరోజు విషాద ఛాయలు అలుముకున్నాయి. గత నెల రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న తిరుపతమ్మ చివరకు ఆదివారం సాయంత్రం తుది శ్వాస విడిచారు. ఆమె మృతి కుటుంబ సభ్యులకు తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ముఖ్యంగా ఇప్పటికే నాలుగు తరాలను చూసిన కుమారుడు సోమయ్య చిన్న పిల్లాడిలా విలపించడం అక్కడ ఉన్న వారిని కలచివేసింది. తల్లి కోల్పోయిన బాధ ఎంత లోతైనదో ఆయన ఆవేదన స్పష్టంగా తెలియజేసింది. తిరుపతమ్మ మరణంతో మేచరాజుపల్లి గ్రామం ఒక గొప్ప వృద్ధురాలిని కోల్పోయింది.



ఆమె జీవితం కుటుంబానికి మాత్రమే కాదు, గ్రామానికి కూడా ఒక స్ఫూర్తిదాయక గాథగా నిలిచిపోతుంది. ఆమె చూపిన విలువలు, ప్రేమ, కుటుంబ బంధాలు తరతరాలకు ఆదర్శంగా నిలుస్తాయి.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన జింకల బ్రదర్

## అతిధులకు ఘన స్వాగతం పలికిన కొలిమి బ్రదర్స్



**శిరివెళ్ల (నంది పత్రిక)** సిరివెళ్ల మండల పరిధిలోని బోయలకుంట్ల గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కొలిమి హిదాయతుల్లా వివాహానికి మాజీ ఆలయ చైర్మన్ జింకల నారాయణ, మాజీ సొసైటీ చైర్మన్ జింకల శివలింగం ఇతర జింకల బ్రదర్స్ మరియు ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు కొలిమి రహింస కొలిమి ఖాజాపిర్ కొలిమి ఇస్మాయిల్ ల ఆహ్వానం మేరకు జింకల బ్రదర్స్ వివాహానికి హాజరయ్యారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఆదర్శ దంపతులుగా జీవనం సాగించాలని దంపతులను ఆశీర్వదించారు. అనంతరం కొలిమి బ్రదర్స్ ఏర్పాటుచేసిన ప్రత్యేక విందులో జింకల బ్రదర్స్ పాల్గొని ఆతిథ్యాన్ని స్వీకరించారు. జింకల బ్రదర్స్ వెంట పలువురు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ముస్లిం మైనారిటీ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కొలిమి బ్రదర్స్ నివాసంలో జరిగిన వివాహానికి అతిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# ప్రకాశ్ రాజ్‌కు మాతృవియోగం... స్పందించిన పవన్ కల్యాణ్

ప్రముఖ నటుడు ప్రకాశ్ రాజ్ మాతృమూర్తి సువర్ణలత మరణం పట్ల ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మాతృవియోగంతో బాధపడుతున్న ప్రకాశ్ రాజ్‌కు, ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పవన్ కల్యాణ్ ఒక సంతాప సందేశాన్ని పంచుకున్నారు. "ప్రముఖ నటుడు ప్రకాశ్ రాజ్ గారి మాతృమూర్తి సువర్ణలత గారు కన్నుమూశారని తెలిసి చింతించాను.

సువర్ణలత గారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. మాతృ వియోగానికి లోనైన ప్రకాశ్ రాజ్ గారికి, ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను" అని పవన్ కల్యాణ్ తన సందేశంలో పేర్కొన్నారు. సినిమా రంగంలో విలక్షణ నటుడిగా గుర్తింపు పొందిన ప్రకాశ్ రాజ్ ఇంట్లో జరిగిన ఈ విషాద ఘటన పట్ల పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు సంతాపం తెలుపుతున్నారు.

# ప్రతి పేదవానికి సొంతిల్లు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం





## శాసనసభ్యులు మరియు పిఏసి చైర్మన్ పులపర్తి రామాంజనేయులు

**భీమవరం బ్యూరో చీఫ్ మార్చి 30 నంది పత్రిక** భీమవరం మున్సిపాలిటీ పరిధిలో నిర్మించిన 1920 టిడ్కో గృహాలకు సోమవారం సామూహిక గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి భీమవరం శాసనసభ్యులు మరియు పిఏసి చైర్మన్ పులపర్తి రామాంజనేయులు ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు గృహాలను అందజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ, ప్రతి పేదవానికి సొంత ఇల్లు కల్పించాలనే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా బృహత్తర గృహ నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టాయని తెలిపారు. భీమవరం మున్సిపాలిటీ పరిధిలో నిర్మించిన 1,920 టిడ్కో గృహాలను సామూహిక గృహప్రవేశాల ద్వారా లబ్ధిదారులకు అందజేయడం సంతోషకరమని పేర్కొన్నారు. పేదల జీవనోపాధిని మెరుగుపరచాలనే ఉద్దేశంతో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని అన్నారు. కొత్తగా ఏర్పడిన కాలనీల్లో రేషన్, ఎల్పిజి గ్యాస్ సరఫరా వంటి మౌలిక సేవలు నిరంతరంగా అందించబడతాయని, కాలనీవాసులు పరిశుభ్రతను కాపాడుకోవాలని సూచించారు. పొడి, తడి చెత్తను వేర్వేరుగా డస్ట్ బిన్లలో వేయాలని, కాలనీని పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. ఇంకా గృహాలు పొందని లబ్ధిదారులకు జూన్‌జూలై నెలలలోపు గృహాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న టిడ్కో గృహాలకు గృహప్రవేశాలు జరగడం ఆనందకరమని అన్నారు. మార్చి 2026 నాటికి 1920 ఇళ్లను లబ్ధిదారులకు అందజేసినట్లు తెలిపారు. పాలకొల్లు, తాడేపల్లిగూడెం నియోజకవర్గాలలో కూడా గృహాల పంపిణీ జరుగుతుందని చెప్పారు. కాలనీలో మున్సిపల్ సర్వీసులు, డ్రైనేజీ, విద్యుత్, చెత్త సేకరణ వంటి మౌలిక సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. సమస్యల పరిష్కారానికి ఫిర్యాదు రిజిస్టర్ ఏర్పాటు చేసినట్లు, అందులో నమోదు చేసిన ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అనంతరం భీమవరం పట్టణం గాంధీనగర్, 7వ వార్డు లెప్రసీ కాలనీలో పీఎంఏవై 2.0 పథకం కింద నిర్మించిన గృహాలను ప్రారంభించి, లబ్ధిదారులు కోమటి సుశీల, తోమంద్రి హేమలతలకు గృహాలను అందజేశారు. ఈ కార్యక్రమాలలో రెవెన్యూ డివిజనల్ అధికారి కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ కలిదిండి సుజాత, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ ఎ.రాంబాబు, మాజీ రాజ్యసభ సభ్యురాలు టి.సీతామహాలక్ష్మి, రాష్ట్ర కృష్ణ బలిజ కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు, గృహ నిర్మాణ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



# పేదలు, మహిళల కళ్లల్లో వెల్లివిరిసిన ఆనందం





## 2,016 టిడ్కో ఇళ్లను ప్రారంభిన కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి లబ్ధిదారులకు ఇంటి తాళాలతో పాటు చీరలు అందజేత

**పాలకొల్లు బ్యూరో చీఫ్ మార్చి 30,నంది పత్రిక** ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న సొంతింటి కల నెరవేరడంతో పేదలు, ముఖ్యంగా మహిళల కళ్లల్లో ఆనందం వెల్లివిరిసింది. పాలకొల్లులో రాష్ట్ర జలవనుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో 2016 టిడ్కో ఇళ్ల గృహప్రవేశాలు అటహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ, పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ సి. నాగరాణి తదితరులు పాల్గొన్నారు. వేలాది మంది లబ్ధిదారులతో ఎల్ & టి కాలనీ ప్రాంగణం పండగ వాతావరణాన్ని తలపించింది. కార్యక్రమం ప్రారంభంలో టిడ్కో ఇళ్ల గృహప్రవేశాల శిలాఫలకాన్ని మంత్రులు శ్రీనివాస్ వర్మ, నిమ్మల రామానాయుడు, కలెక్టర్ చదలవాడ నాగరాణి సంయుక్తంగా ఆవిష్కరించారు. అనంతరం లబ్ధిదారులకు ఇంటి తాళాలు అందజేసి, చీరలు, పసుపు, కుంకుమ, గాజులు పంపిణీ చేశారు. కుటుంబ సభ్యులతో కలిసి లబ్ధిదారులు కొత్త ఇళ్లలో గృహప్రవేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభకు మంత్రి నిమ్మల రామానాయుడు అధ్యక్షత వహిస్తూ, టిడ్కో వాసులకు ఇది పండుగరోజని పేర్కొన్నారు. 201419 కాలంలో తెలుగుదేశం ప్రభుత్వం 6140 టిడ్కో ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని, వాటిలో కొన్నింటిని పూర్తిచేసి, మరికొన్నింటిని 70 నుంచి 90 శాతం వరకు పూర్తి చేసినట్లు తెలిపారు. 2019లో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఆ ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయకుండా, మౌలిక సదుపాయాలు కల్పించకుండా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. ఇప్పటికే పూర్తయిన ఇళ్లను బ్యాంకుల్లో లబ్ధిదారుల పేరుతో తాకట్టు పెట్టి రూ.160 కోట్ల రుణాన్ని మళ్లించారని ఆరోపించారు. గత పాలనలో ఐదేళ్ల పాటు ఈ గృహాలకు కనీసం సిమెంట్ బస్తా కూడా ఖర్చు చేయలేదని మంత్రి నిమ్మల విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో టిడ్కో ఇళ్ల కోసం తాను పెద్ద ఎత్తున పోరాటం నిర్వహించానని, పోస్ట్‌కార్డు ఉద్యమాలు, నిరాహార దీక్షలు, ఆర్డీవో కార్యాలయాల వరకు పాదయాత్రలు, లబ్ధిదారులతో కలిసి నిరసనలు చేపట్టానని తెలిపారు. అమరావతికి సైకిల్ యాత్ర కూడా నిర్వహించానని గుర్తుచేశారు. ఆ సమయంలో తనపై పోలీసులు బలవంతంగా అరెస్టులు చేసి, అనేక పోలీస్ స్టేషన్లకు తరలించడంతో పాటు సుమారు 25 కేసులు నమోదు చేశారని పేర్కొన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పాడైన గృహాలు, పూర్తికాని ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేసి లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. సంబంధిత అధికారులతో ప్రతి వారం సమీక్షలు నిర్వహిస్తూ పనులను పురోగతిలో ఉంచుతున్నామని చెప్పారు. ఈరోజు 2,016 టిడ్కో ఇళ్ల గృహప్రవేశాలు నిర్వహించడం ఆనందంగా ఉందని, మిగిలిన మరో 1,500 ఇళ్లను వచ్చే జూలై నాటికి పూర్తి చేసి అందజేస్తామని మంత్రి వెల్లడించారు.

కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ, రాష్ట్రంలోని 164 మంది కూటమి ఎమ్మెల్యేలలో మంత్రి నిమ్మల రామానాయుడు ఎప్పటికీ నెంబర్ వన్ స్థానంలో ఉంటారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా ఈ విషయాన్ని వెల్లడించారని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన కూటమి ఎమ్మెల్యేల సమీక్ష సమావేశంలో తాను పాల్గొన్నానని, ప్రజలతో మమేకమై ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్న నాయకుడిగా మంత్రి నిమ్మలను అభినందించారని చెప్పారు. ప్రజల కోసం పనిచేసే నిజమైన ప్రజా నాయకుడు నిమ్మల రామానాయుడు మీ ఎమ్మెల్యేగా ఉండడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వేగంగా అమలవుతున్నాయని పేర్కొన్నారు. మండుటెండలో లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక టెంట్లు ఏర్పాటు చేసి, శీతల పానీయాలు, భోజన వసతులు కల్పించడం మంత్రి నిమ్మల ప్రజల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని తెలిపారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రతి మహిళ కల సొంత ఇల్లు అని, అది నేడు సాకారం అయిందన్నారు. ఇందుకు స్థానిక శాసన సభ్యులు, మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు కృషి ఎంత చెప్పుకున్న తక్కువే అన్నారు. వారి మెరుగైన పనితీరుతో పాలకొల్లు నియోజకవర్గం రాష్ట్రం లోనే మొదటి స్థానంలో నిలుస్తుందన్నారు. నేడు జిల్లా వ్యాప్తంగా 5,056 టిడ్కో గృహాలను, 536 పీఎంఏవై గృహాలను లబ్ధిదారులకు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపురం ఆర్డీవో దాసిరాజు, ఎమ్మార్వో యడ్ల కిషోర్, మున్సిపల్ కమిషనర్ విజయ్ సారథి, కూటమి నాయకులు బోణం చినబాబు, ఉన్నమట్ల కబర్ధి, పెచ్చెట్టి బాబు, యర్రంశెట్టి పద్మారావు, గండేటి వెంకటేశ్వరరావు, కర్నేన రోజారమణి, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, మామిడి శెట్టి పెద్దిరాజు, పాముల రజిని కుమార్, తుల రామలింగేశ్వరరావు, జక్కంపూడి కుమార్, మహమ్మద్ జానీ, రమేష్ రాజు, కొల్లి కొండ ప్రసాద్, అల్లూరి పద్మ తదితరులు పాల్గొన్నారు.









# హోరా హోరీగా బండలాగుడు పోటీలు

**- విజేతగా చిన్న నేలటూరి వృషభాలు**





**కొత్తపల్లి - నంది పత్రిక:** మండల పరిధిలోని ఎదురుపాడు గ్రామంలో శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా సోమవారం గ్రామ పెద్దలు కమిటీ మెంబర్ల అధ్వర్యంలో 4 పళ్ళవిభాగ వృషభాల బండలాగుడు పోటీలను నిర్వహించారు. ఈపోటీల్లో గోనెగండ్ల మండలం, చిన్న నెలటూరు గ్రామానికి చెందిన దొడ్డి హనుమంతు వృషభాలు 4582.2 అడుగుల దురాన్ని లాగి మొదటి బహుమతి రూ.40 వేలు కైవసం చేసుకున్నాయి. పాములపాడు మండలం తుమ్మలూరు గ్రామం తెలుగు పల్లవి, వైఎసార్ జిల్లా పాలూరు గ్రామం వెంకట హేమలత రెడ్డి కి చెందిన వృషభాలు 4482.2 అడుగులు లాగి రెండవ బహుమతి రూ.30 వేలు గోశాపాడు మండలం ఒంటెలు గలు గ్రామానికి చెందిన గురువర్ధన్ వృషభాలు 3600 అడుగులు లాగి మూడవ బహుమతి రూ. 20 వేలు, గద్వాల జిల్లా ఉండవెల్లి మండలం ఇటిక్యాల గ్రామంకు చెందిన వెంకట రాముడు వృషభలు 3568.1 అడుగులు లాగి నాలుగవ బహుమతి 15 వేలు కొత్తపల్లి మండలం శివపురం గ్రామానికి చెందిన షేక్ భాయ్ చిన్న మౌలాలి వృషభాలు 3040.2 అడుగులు లాగి ఐదవ బహుమతి రూ.10వేలు గడివేముల మండలం పెసరవాయి గ్రామానికి చెందిన గిత్త నాగేశ్వరావు వృషభలు 2714.4 అడుగులు బండను లాగి ఆరవ బహుమతి రూ.5 వేలు సొంతం చేసుకున్నాయి. పోటాపోటిన జరిగిన ఈ ఎద్దుల బండలాగుడు పోటీలను వీక్షించేందుకు మండలంలోని ఆయా గ్రామాల నుండి నియోజకవర్గంలోని మండలాల నుండి అధిక సంఖ్యలో ప్రజలు తరలి వచ్చారు.

# తిమ్మాపురం ఏపీ మోడల్ స్కూల్ లో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం




**మహానంది, మార్చి 30 (నంది పత్రిక):-** మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్లో 2026-27 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కొరకు నోటిఫికేషన్ విడుదలైనట్లు ప్రిన్సిపాల్ లక్ష్మణరావు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ..పదవ తరగతిలో సాధించిన మెరిట్ మార్కుల ఆధారంగా ఇంగ్లీష్ మీడియంలో ఎంపిసి, బైపిసి, ఎంఈసీ, సీఈసీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పించబడతాయన్నారు. ఆసక్తి గల విద్యార్థులు ఏప్రిల్ 30, 2026 లోగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ఈ ప్రవేశ ప్రక్రియలో ప్రభుత్వం నిర్దేశించిన రిజర్వేషన్ నిబంధనలు ప్రకారం సీట్లు కేటాయించబడతాయని, ఎంపికైన విద్యార్థుల జాబితాను మే 5న ప్రకటించి, మే 6న ధృవీకరణ పత్రాల పరిశీలన చేపడతారని తెలిపారు. ఈ పాఠశాలలో చేరిన విద్యార్థులకు ఉచిత విద్యతో పాటు అత్యాధునిక ల్యాబ్, లైబ్రరీ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ముఖ్యంగా ఐఐటి-జెఈఈ, నీట్ వంటి పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థుల కోసం 'మిషన్ మోడల్ మైండ్స్' ద్వారా ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఎటువంటి ఆఫ్-లైన్ దరఖాస్తులు స్వీకరించబడవని, అభ్యర్థులు నిర్ణీత గడువులోగా ఆన్‌లైన్ లోనే దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఓసి, బిసి విద్యార్థులకు రూ.200, ఎస్సి, ఎస్టీ విద్యార్థులకు రూ.150 ప్రభుత్వం ఫీజు నిర్ణయించిందన్నారు. మరింత సమాచారం కోసం పాఠశాల కార్యాలయాన్ని సంప్రదించవ చ్చునని ప్రిన్సిపాల్ తెలిపారు.

# మహానందీశ్వరుడి హుండీ ఆదాయం రూ.32.29 లక్షలు



**మహానంది, మార్చి 30 (నంది పత్రిక):-** మహానంది పుణ్యక్షేత్రంలో శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివారి హుండీ, ఉభయ దేవాలయాల హుండీ లెక్కింపు కానుకలు నిర్వహించగా రూ. 32,29,396 లక్షలు ఆదాయం వచ్చినట్లు మహానంది దేవస్థానం ఈవో ఎన్.శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం మహానంది ఆలయంలోని అభిషేకం మండపంలో స్వామివారి హుండీతో పాటు ఉభయ దేవాలయాల హుండీల్లో భక్తులు సమర్పించిన కానుకల ద్వారా 31 రోజులకు గాను స్వామివారికి రూ. హుండీ కానుకల ద్వారా రూ.31,91,727, అన్న ప్రసాదం హుండీ ద్వారా రూ. 22,986 , గో సంరక్షణ హుండీ ద్వారా రూ.14,683, మొత్తం రూ. 32,29,396.లక్షల ఆదాయం వచ్చిందన్నారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో దేవాదాయ శాఖా తరుపున బండిఆత్మకూరు గ్రూప్ టెంపుల్ ఈఓ నాగప్రసాద్, ఏఈఓ మధు, పర్యవేక్షకులు, ఇన్స్పెక్టర్లు మరియు ఆలయ అర్చకులు, సిబ్బంది, వివిధ జిల్లాల నుండి విచ్చేసిన బాలాజీ సేవా ట్రస్ట్, తిరుమల బాలాజీ సేవా సమితి సేవకులు పాల్గొన్నారు.

# అమెరికాకు స్పెయిన్ షాక్

## గగనతలంలో విమానాలకు అనుమతి నిరాకరణ

అమెరికా విమానాలకు తమ గగనతలాన్ని మూసివేస్తున్నట్లు స్పెయిన్ ప్రకటించింది. ఇరాన్‌తో జరుగుతోన్న యుద్ధంలో పాలు పంచుకొనే విమానాలను అనుమతించమని ఆ దేశ రక్షణ మంత్రి మార్గరెటా రొబెల్స్ సోమవారం వెల్లడించారు. ఇరు దేశాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న సైనిక స్థావరాలను పశ్చిమాసియా ఘర్షణల కోసం వినియోగించడాన్ని ఇప్పటికే స్పెయిన్ నిరాకరించింది. 'ఇరాన్ యుద్ధానికి సంబంధించిన కార్యకలాపాల కోసం మిలిటరీ స్థావరాలు లేక గగనతలాన్ని వియోగించడానికి అనుమతి ఇవ్వబోం. ఏక పక్షంగా, అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధంగా ప్రారంభించిన యుద్ధంలో సహకరించకూడదని మా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దానిలో భాగంగానే తాజా ప్రకటన వచ్చింది' అని రక్షణ, ఆర్థిక మంత్రులు స్థానిక మీడియాలో వెల్లడించారు.

# సోలార్ విద్యుత్ వ్యవస్థ ద్వారా గృహాలకు అవసరమైన విద్యుత్తు మనమే ఉత్పత్తి చేసుకోవచ్చు





## గొట్టిపాటి రవికుమార్

**భీమవరంబ్యూరో చీఫ్ మార్చి 30నంది పత్రిక** సోలార్ విద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడం ద్వారా గృహాలకు అవసరమైన విద్యుత్ మనమే ఉత్పత్తి చేసుకోవచ్చు అని జిల్లా ఇంచార్జ్ మంత్రి మరియు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు సోమవారం కొవ్వాడ గ్రామంలో ఎస్సీ, ఎస్టీ గృహాలపై సోలార్ విద్యుత్ యూనిట్లను జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ, రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ పీఎం సూర్య ఘర్ పథకం కింద కొవ్వాడ గ్రామంలో ఎస్సీ లబ్ధిదారుల గృహాలకు ఉచితంగా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు ద్వారా కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. నేటి నుండి రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని విస్తరించనున్నట్లు పేర్కొన్నారు. అంబేద్కర్ జయంతి నాటికి ప్రతి నియోజకవర్గంలో కనీసం 2,000 సోలార్ కనెక్షన్లు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. గృహాలపై సోలార్ యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం గణనీయమైన సబ్సిడీ అందిస్తున్నదని మంత్రి వెల్లడించారు. 2 కిలోవాట్ల సామర్థ్యానికి రూ.60,000 వరకు సబ్సిడీ, 3 కిలో వాట్ల సామర్థ్యానికి రూ.78,000 వరకు సబ్సిడీ సోలార్ యూనిట్ ఏర్పాటు చేయాలనుకునే లబ్ధిదారులకు ప్రాధాన్యత ఇచ్చి వెంటనే ప్యానెల్స్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. సోలార్ ద్వారా ఉత్పత్తి అయిన విద్యుత్తును వినియోగించుకుని, మిగిలిన విద్యుత్తును ప్రభుత్వానికి విక్రయించవచ్చని మంత్రి వివరించారు. డిస్కంలు యూనిట్‌కు రూ.2 కు పైగా ధరకు కొనుగోలు చేస్తాయని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోలార్ విద్యుత్ ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి పెట్టి, పెద్ద ఎత్తున అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా, పీఎం సూర్య ఘర్ పథకం కింద త్వరలోనే వ్యవసాయ కనెక్షన్లకు రోజుకు 9 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసే కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ దేశంలో పెరుగుతున్న విద్యుత్ అవసరాలు, కొరతను దృష్టిలో ఉంచుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో సోలార్ విద్యుత్ రంగానికి పెద్దపీట వేశారని తెలిపారు. మొదటగా గుజరాత్‌లో ప్రారంభమైన సోలార్ కార్యక్రమాలు ప్రస్తుతం దేశవ్యాప్తంగా విస్తరించాయని వివరించారు. పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా సోలార్ యూనిట్ల ఏర్పాటుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారీ సబ్సిడీలను అందిస్తున్నాయని ఆయన చెప్పారు. సోలార్ ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్తును గృహ అవసరాలకు వినియోగించుకోవడంతో పాటు, మిగులు విద్యుత్తును గ్రిడ్‌కు పంపించి ఆదాయం పొందవచ్చని తెలిపారు. మిగులు విద్యుత్తుకు యూనిట్‌కు సుమారు రూ.2.06 చెల్లింపు జరుగుతుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో సోలార్ విద్యుత్ వ్యవస్థ దేశంలో విద్యుత్ రంగంలో విప్లవాత్మక మార్పులకు దారితీస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు పాకా వెంకట సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, భీమవరం శాసనసభ్యులు మరియు పీఏసీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు, ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యురాలు తోట సీతరామలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ కలిదిండి సుజాత, జిల్లా విద్యుత్ శాఖ అధికారి పులి ఉషారాణి, ప్రజా ప్రతినిధులు, విద్యుత్ శాఖ అధికారులు, స్థానిక నాయకులు, గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఆంధ్రప్రదేశ్ సామాజిక ముఖచిత్రాన్ని మార్చే విప్లవాత్మక కార్యక్రమం పి-ఫోర్



## రాష్ట్రంలో జీరో పావర్టీ లక్ష్య సాధన దిశగా ప్రభుత్వ కృషి

### జిల్లా ఇన్‌చార్జి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

**భీమవరం బ్యూరో చీఫ్ మార్చి30 నంది పత్రిక** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి-ఫోర్ కార్యక్రమం విజయవంతంగా ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా తొలి వార్షికోత్సవ కార్యక్రమం సోమవారం భీమవరం త్యాగరాజ్ భవన్‌లో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఇన్‌చార్జి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ, పి-ఫోర్ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ సామాజిక ముఖచిత్రాన్ని మార్చే విప్లవాత్మక చర్యగా అభివర్ణించారు. సమాజంలోని అట్టడుగు, మధ్య తరగతి పేదవారిని గుర్తించి వారికి ఆర్థిక సహాయం అందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఆర్థిక అసమానతలను తగ్గించి బలహీన వర్గాలను బలోపేతం చేయడమే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. జిల్లాలో 49,118 బంగారు కుటుంబాలు గుర్తించబడగా, వాటిలో 22,762 కుటుంబాలను 2,331 మంది మార్గదర్శకులు దత్తత తీసుకున్నారని తెలిపారు. సంపన్నులు, పారిశ్రామికవేత్తలు, ఉద్యోగులు, వ్యాపారవేత్తలు ఈ కార్యక్రమంలో భాగస్వాములవుతూ తమ సామాజిక బాధ్యతను చాటుతున్నారని పేర్కొన్నారు. ఎన్నారైలు కూడా ముందుకు వచ్చి కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ, ప్రభుత్వంతో పాటు ప్రైవేట్ వ్యక్తుల భాగస్వామ్యంతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమని అన్నారు. కార్పొరేట్ సంస్థలు సిఎస్ఆర్ నిధుల ద్వారా గ్రామాభివృద్ధికి తోడ్పడుతున్నాయని, పి-ఫోర్ కార్యక్రమంలో వినియోగించే ప్రతి రూపాయికి సమగ్ర రికార్డులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంపై ప్రజల్లో మరింత అవగాహన పెంచాలని అధికారులను సూచించారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ముందుచూపుతో ఈ పి-ఫోర్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. పింఛన్లు, తల్లికి వందనం, రైతు భరోసా వంటి పథకాలతో పాటు మార్గదర్శకుల సహకారంతో పేదలకు మరింత చేయూత అందుతోందన్నారు. జిల్లాలో మరింత మంది మార్గదర్శకులు ముందుకు రావాలని కోరారు. భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ, స్వర్ణాంధ్ర2047 లక్ష్య సాధనలో భాగంగా పి-ఫోర్ కార్యక్రమం కీలకమని తెలిపారు. ఒక వ్యక్తి మరొకరికి చేసే ఆర్థిక సహాయం మొత్తం ఈ కార్యక్రమంలో భాగమేనని పేర్కొన్నారు. ఆచంట ఎమ్మెల్యే సత్యనారాయణ మాట్లాడుతూ, అట్టడుగు మరియు మధ్యతరగతి కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నదని తెలిపారు. ఎన్ఆర్ఐలు, దాతలు ముందుకు వచ్చి భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ఏఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు మాట్లాడుతూ, పి-ఫోర్ కార్యక్రమం ద్వారా బంగారు కుటుంబాల అభివృద్ధి సాధ్యమవుతుందని, పారిశ్రామికవేత్తలు, దాతలు ముందుకు వచ్చి పేద విద్యార్థులకు సహాయం అందించాలని సూచించారు. జిల్లాలో మార్గదర్శకులకు సన్మానం పి-ఫర్ కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకొని మార్గదర్శిగా ముందుకు పలువురిని ఈ కార్యక్రమంలో సన్మానించారు. వీరిలో

ప్రభుత్వ విప్ తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్, కాళ్ల మండలం ప్రాతళ్ళ మెరకకు చెందిన వేగిరాజు



శివ వర్మ, ఆకివీడు మండలం చెరుకుమిల్లి గ్రామానికి చెందిన దాతల సత్యనారాయణ రాజు, తాడేపల్లిగూడెం అరుగోలను గ్రామానికి చెందిన ఉప్పలపాటి వర వెంకట సత్యనారాయణ లను జిల్లా ఇన్చార్జ్ మరియు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, కేంద్ర ఉక్కు మరియు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ మరియు తాడేపల్లి గూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జుత్తిగ నాగరాజు, జిల్లా స్వర్ణ వార్డు స్వర్ణ గ్రామం అధికారి వై.దోసిరెడ్డి, జిల్లా చేనేత జౌళిశాఖ అధికారి ఎ.అప్పారావు, భీమవరం ఏఎంసి చైర్మన్ కలిదిండి సుజాత, తాడేపల్లిగూడెం జెడ్ పి టి సి ముత్యాల ఆంజనేయులు, మెంటే పార్థసారథి, కోళ్ల నాగేశ్వరరావు, మార్గదర్శకులు గ్రంధి సురేష్, ఉప్పలపాటి వీర వెంకట సత్యనారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## మౌనిక శరీర భాగాలు స్వాధీనం

### సీన్ ర ఈకన్‌స్టక్షన్‌లో రవీంద్రపై స్థానికుల దాడి

విశాఖ గాజువాక హత్య కేసు సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. డబ్బుల కోసం ప్రియురాలు వేధిస్తోందని మౌనిక అనే మహిళను నిందితుడు రవీంద్ర అత్యంత దారుణంగా హత్య చేశాడు. అనంతరం మృతదేహాన్ని ముక్కలుగా చేసి సగం ఫ్రిజ్‌లో మిగతా భాగం మూట కట్టి ఇంట్లోనే ఓ మూలన పెట్టాడు. అనంతరం పోలీసుల వద్దకు వెళ్లి లొంగిపోయాడు. ఈ ఘటన ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకోగా రెండు తెలుగు రాష్ట్రాలు సహా దేశవ్యాప్తంగా కలకలం రేపింది. ఘటనపై పోలీసులు, క్లూస్ , ఫోరెన్సిక్ టీమ్‌లు వివరాలు సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. మరోవైపు రవీంద్ర ఇంటినుంచి శరీర భాగాలను పోలీసులు స్వాధీనం చేసుకుని పోస్ట్‌మార్టమ్‌కు పంపారు. సంచులు, కత్తులను కూడా స్వాధీనం చేస్తున్నారు. అయితే, ఈ కేసులో తాజాగా మరో కీలక ట్విస్ట్ చోటు చేసుకుంది. సీన్ రీకన్‌స్టక్షన్ చేసేందుకు ఘటనా స్థలానికి నిందితుడు రవీంద్రను పోలీసులు తీసుకెళ్లారు. అక్కడే ఉన్న మౌనిక కుటుంబసభ్యులు, బంధువులు ఆగ్రహానికి గురయ్యారు. పోలీసుల అదుపులో ఉన్నా అతనిపై దాడికి పాల్పడ్డారు. స్థానిక మెంట్ వాసులు సైతం రవీంద్రపై దాడి చేశారు. దీంతో అక్కడ ఒక్కసారిగా గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు వారిని నిలువరించేందుకు ప్రయత్నించినా బాధితులు ఆవేదనతో రెచ్చిపోయారు. చివరికి పోలీసులు సర్దిచెప్పడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. రవీంద్రను కఠినంగా శిక్షించాలని, మౌనికకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా పోలీసులను మౌనిక తరఫు బంధువులు వేడుకున్నారు.

# సిసి రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్ రవి నాయక్ వాంకుడోత్



**కేసముద్రం, మార్చి 30(నంది పత్రిక):** కేసముద్రం మండలం లోని బిచ్యనాయక్ తండ గ్రామ పంచాయతీ పరిధిలోని రాజీవ్ నగర్ తండాలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రూ.5 లక్షలతో కలెక్టర్ మంజూరు చేసిన సిసి రోడ్డు పనులను ఆదివారం గ్రామ సర్పంచ్ రవి నాయక్ వాంకుడోత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ కు బిచ్యనాయక్ తండ గ్రామ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. సీసీ రోడ్డు ప్రారంభ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శాంతి వీరన్న, వార్డు సభ్యులు శ్రీదేవి సంతోష్, రాజేష్, నరేష్, మంగీలాల్, గ్రామ పంచాయతీ గ్రామ పెద్దలు తేజావత్ బాలు, జాడో భద్రు, చిలికి భద్రు, భీక్య, కాళో, మోహన్, కిషన్, సురేష్, కోటి, వెంకన్న, యూత్ సభ్యులు తరుణ్, మహేష్, జీపీ సిబ్బంది రవి, సోమ్లా, మహిళలు స్వాతి, జ్యోతి, సాల్లి, మారు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సేవల్లో పశ్చిమగోదావరి జిల్లా రాష్ట్రంలో మూడో స్థానం

### జిల్లా ఇన్‌చార్జి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్




**భీమవరం బ్యూరో చీఫ్ మార్చి 30 నంది పత్రిక** జిల్లా పర్యటనలో భాగంగా సోమవారం మంత్రి భీమవరం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి విశాఖపట్నంలో ఉన్న ఏపీ ఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజతో గూగుల్ మీట్ ద్వారా విద్యుత్ శాఖ పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా విద్యుత్ శాఖ అధికారి పి. ఉషారాణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పీఎం సూర్య ఘర్, పీఎం కుసుమ్ పథకాలు, లో వోల్టేజీ సమస్యలు, నూతన సబ్ స్టేషన్లు, గోదావరి పుష్కరాల ఏర్పాట్లు, వినియోగదారుల స్పందన వంటి అంశాలపై జిల్లాల వారీగా సమీక్షించారు. భీమవరంలో ఎస్సీ, ఎస్టీ గృహాలకు సోలార్ విద్యుత్ యూనిట్ల ఏర్పాటు కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుపై ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని పేర్కొన్నారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు సోలార్ విద్యుత్ అందించే ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎక్కడా వోల్టేజీ సమస్యలు లేకుండా ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. శాసనసభ్యుల నుంచి వస్తున్న నూతన సబ్ స్టేషన్ల ప్రతిపాదనలపై ప్రాధాన్యతతో చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. రానున్న గోదావరి పుష్కరాల సందర్భంగా విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా ఒక నెల ముందుగానే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. జిల్లాలో విద్యుత్ సేవలను మరింత మెరుగుపరచి ప్రజల నుంచి 100 శాతం సానుకూల స్పందన సాధించే దిశగా పనిచేయాలని అధికారులకు సూచించారు.

# విష్ణ హాస్పిటల్ నందు ఘనంగా మొదటి వార్షికోత్సవ వేడుకలు...



**నంద్యాల మార్చి 30నంది పత్రిక:** నంద్యాల పట్టణంలోని విష్ణ హాస్పిటల్ మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా 5000/- రూపాయల మెడికల్ టెస్టులు మరియు డాక్టర్ కన్సల్టెన్సీలు కేవలం 499 రూపాయలకు అందించి, ఆ వచ్చిన మొత్తం నగదును మరియు వారి వంతు సహాయంగా మరికొంత నగదును జమాయించి తల సేమియా చిన్నారుల తల్లిదండ్రులకు అందజేయడం జరిగింది.అలాగే హాస్పిటల్ నందు విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్క ఉద్యోగికి గౌరవార్థంగా మొమెంటో ఇచ్చి సత్కరించారు. విష్ణ హాస్పిటల్ నంద్యాల పట్టణంలో ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలు అందించాలని బ్లడ్ అచ్చు కోరారు.

# భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి.

## నూతన లాడ్జీ నీ ప్రారంభించిన వై సీతారామిరెడ్డి

**మంత్రాలయం , న్యూస్** రాఘవేంద్రస్వామి దర్శనార్థమై మంత్రాలయం వచ్చి లాడ్జీలో బస చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని వైసిపి రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యులు టిటిడి పాలకమండలి మాజీ సభ్యులు వై సీతారామిరెడ్డి సూచించారు. సోమవారం స్థానిక వైసీపీ నాయకులు ఎంపిటిసి సభ్యులు గణదాళం వెంకటేష్ శెట్టి మాధవరం రహదారిలో నూతనంగా నిర్మించిన శ్రీ వాసవి సన్నిధి లాడ్జీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లాడ్జీ నిర్వహణలో భక్తులకు సౌకర్యాలు కల్పించి మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. అంతకు ముందు నిర్వహించిన శ్రీ సత్యనారాయణ స్వామి వారి పూజలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆయన వెంట రిటైర్డ్ తహసీల్దార్ వర్మ వైసిపి మండల ఉపాధ్యక్షులు గ్రామ సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య ఉప సర్పంచ్ హోటల్ పరమేష్ స్వామి మాజీ ఉప సర్పంచ్ గోర్కల్ కృష్ణస్వామి వైస్ ఎంపీపీ పులికుక్క రాఘవేంద్ర నాయకులు వీరయ్య శెట్టి బొంబాయి శివ దామోదర గుప్తా హండే శాంతయ్య ఆడిట్ శంకర్ స్వామి మహేష్ స్వామి రాఘన్న శెట్టి సాల్మన్ రాజు తదితరులు ఉన్నారు.



# నలుగురి హత్య కేసులో 12 మందికి జీవిత ఖైదు





## హత్య జరిగిన 14 ఏళ్లకు కోర్టు తీర్పు

**నంద్యాల బ్యూరో, మార్చి30(నంది పత్రిక):-** : రాయలసీమలో 14 ఏళ్ల క్రితం సంచలనం సృష్టించిన పెద్ద చింతకుంట గ్రామంలో జరిగిన ఫ్యాక్షన్ హత్య కేసులో నంద్యాల కోర్టు సోమవారం కీలక తీర్పు వెలువరించింది. 2012 ఫిబ్రవరి 22వ తేదీన ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద చింతకుంట గ్రామంలో ఇంజేటి కృష్ణారెడ్డి ఇంటిపై ప్రత్యర్థులు వాహనంతో గేటును బద్దలు కొట్టి ఇంట్లోకి వెళ్లి దాడి చేసి నలుగురిని కత్తులతో దారుణంగా హత్య చేశారు. ఈ ఘటనలో ఇంజేటి కృష్ణారెడ్డితో పాటు ఆయన భార్య గోవిందమ్మ, కుమారుడు మల్లికార్జున రెడ్డి, మామ రామ సుబ్బారెడ్డి మృతి చెందారు. ఈ కేసులో ఆళ్లగడ్డ పోలీసులు మొత్తం 19 మంది పై కేసు నమోదు చేశారు. కేసు విచారణ సమయంలో 7 మంది నిందితులు మృతి చెందగా, మిగిలిన 12 మంది పై అభియోగాలు రుజువయ్యాయి. దీంతో ఈ కేసులో నంద్యాల మూడవ అదనపు జిల్లా జడ్జి అమ్మన్న రాజా సంచలన తీర్పు ఇస్తూ 12 మంది నిందితులకు జీవిత ఖైదు శిక్ష విధించారు. ఈ తీర్పుతో దీర్ఘకాలంగా కొనసాగిన కేసుకు ముగింపు లభించింది. ఇంజేటి శివకుమార్ రెడ్డి, కుందూరు రామిరెడ్డి, హుస్సేన్ వలి, కమాల్ వలి , కమ్ము బాయ్ గారి మహబూబ్బాషా , బాబు బాషా , చిన్న మాబు వలి , ఫకీర్ వలి , చాంద్ బాషా , పెద్ద అంకాలు, పొట్టి తిరుపాలు, లక్కు శ్రీను లకు జీవిత ఖైదు ఖరారు అయినట్టు కోర్టు వర్గాలు తెలిపాయి. దోషులను తరలించడానికి పోలీసులు ఎస్కార్టును సిద్ధం చేశారు. నంద్యాల స్పెషల్ జైలులో వసతి లేనందున కడపకు తరలించే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు. కాగా గ్రామంలో ఒకేసారి 12 మందికి జీవిత ఖైదు పడడంతో కోర్టు వద్ద తమ వారిని చూసి కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు.





# పేద కుటుంబాలను దత్తత తీసుకున్న మార్గదర్శకులను సన్మానించిన ఎమ్మెల్యే గిత్త జయసూర్య.





**నందికొట్కూరు మార్చి 30 ( నంది పత్రిక )** నందికొట్కూరు పట్టణంలోని సోమవారం జై కిసాన్ పార్కులో పి 4 వార్షికోత్సవం అధికారుల సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నందికొట్కూరు నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్త జయ సూర్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు మార్గదర్శకులుగా మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి, విజయవాణి స్కూల్ కరస్పాండెంట్ సుబ్బారెడ్డి, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ శాంతిరాజు వీరు కొన్ని కుటుంబాలను దత్తత తీసుకొని ఆర్థికంగా ఆదుకున్నారు. అందులో భాగంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి ఒక కుటుంబానికి మార్గదర్శులు ఆ కుటుంబాన్ని దత్తత తీసుకున్నారు. నందికొట్కూరు మండలం బొల్లవరం గ్రామం నందు బోరెల్లి సుగుణమ్మకు ముగ్గరు కుమార్తెలు కుటుంబ పోషణ ఆర్థికంగా ఇబ్బందు పడుతున్న ఆ కుటుంబాన్ని నందికొట్కూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి మార్గదర్సులుగా ముందుకు వచ్చి ఆ కుటుంబాన్ని దత్తతగా తీసుకున్నారు. రెండో అమ్మాయి శృతి చదువులో మంచి నైపుణ్యం కలిగిన ఆ అమ్మాయికి బిఎస్సి నర్సింగ్లో సీటు వచ్చింది చదువుకోడానికి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న చదువుకోడానికి ప్రోత్సహించి ఆర్థికంగా కాలేజీ ఫీజు 2 లక్షల 70 వేల తొ వారి కుటుంబంలో ఆర్థికంగా బలోపితం చేయడానికి కృషి చేశారు. అదేవిధంగా విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ శాంతిరాజు దామగట్ల రైతులను 24 కుటుంబాలను దత్తత తీసుకున్నారు . దత్తత తీసుకున్న కుటుంబాలకు శాంతి రాజు పురుగుమందులు, తెగుళ్ళ మందులు, సహాయం చేసి వారి కుటుంబాన్ని ఆదుకుంటున్నారు. పేదరిక నిర్మూలన ధ్యేయంగా పీపుల్ కార్యక్రమంలో భాగస్వాములైన మార్గదర్శకులను ఎమ్మెల్యే గిత్త జయ సూర్య అభినందిస్తూ శాలువలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం రాష్ట్రంలో మార్గదర్శకులు ఎంతోమంది ముందుకు వచ్చి ఇలాంటి పేద కుటుంబాలను మార్గదర్శకంగా దత్తత తీసుకొని రాష్ట్ర అభివృద్ధిలో తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమములో డిస్ట్రిక్ హార్టికల్చర్ ఆఫీసర్ నాగరాజు రెవెన్యూ డిపార్ట్మెంట్ ఆర్డిఓ వెంకట శివ, తాసిల్దార్స్, ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి, సిపిడిఓ మంగవల్లి అంగన్వాడి,మరియు మున్సిపల్ సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొనడం జరిగింది.

# ఆటో స్కూటర్ ఢీ .... ఒకరు మృతి



**మంత్రాలయం, న్యూస్)** : నందవరం మండలం ముగుతి గ్రామ సమీపన ఆటో బైక్ ఢీకొని ఒకరు మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మంత్రాలయం మండలం రచ్చుమర్రి గ్రామానికి చెందిన షాషావలి (40) తన సొంత పనులనిమిత్తమై ఎమ్మిగనూరుకు మోటార్ సైకిల్ పై బయలుదేరాడు. నందవరం మండలం ముగతి గ్రామ సమీపాన ఎదురుగా వస్తున్న ఆటో ఢీకొని కుడి కాలు దగ్గర తీవ్ర రక్త గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య దస్తగిరమ్మ, ఇద్దరు కుమారులు పీరా, మాబువలి కలరు. కుటుంబాన్ని పోషించే పెద్ద అకస్మాత్తుగా మరణించడంతో మృతి చెందడంతో కుటుంబ సభ్యులు రోదిస్తున్న తీరు పలువురుని కంటతడి పెట్టించింది. నందవరం పోలీసులు కేసు నమోదు చేసుకుని, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు వారు తెలిపారు.



# అనంతబాబు భార్య లక్ష్మీదుర్గకు ఊరట

## నాన్‌బెయిలబుల్ వారెట్ రద్దు చేసిన కోర్టు

వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు భార్య లక్ష్మీదుర్గకు జిల్లా కోర్టులో ఊరట లభించింది. డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసులో లక్ష్మీదుర్గపై జారీ చేసిన నాన్ బెయిలబుల్ అరెస్టు వారెంట్‌ను న్యాయస్థానం రద్దు చేసింది. 15 రోజులకు ఒకసారి పోలీస్ స్టేషన్‌లో హాజరు కావాలని.. పాస్ పోర్ట్ స్వాధీనం చేయాలని లక్ష్మీకి ఆదేశాలు జారీ చేసింది కోర్టు. ఈ సందర్భంగా డ్రైవర్ సుబ్రహ్మణ్యం తల్లిదండ్రుల రక్షణపై కాకినాడ జిల్లా ఎస్పీ పర్యవేక్షణ చేయాలని ఆదేశించింది. తనపై నాన్ బెయిలబుల్ అరెస్టు వారెంట్‌ను రద్దు చేయాలని కోరుతూ న్యాయస్థానాన్ని లక్ష్మి ఆశ్రయించారు. ఆ పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం ఆమె అభ్యర్థనపై సానుకూలంగా స్పందించింది. ఈ మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత తీర్పు వెలువరించారు.అయితే, తీర్పు అనంతరం డ్రైవర్ సుబ్రహ్మణ్యం కుటుంబం తరపు న్యాయవాది ముప్పాళ్ల సుబ్బారావు కీలక విషయాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..'నాన్ బెయిలబుల్ వారెంట్ రీకాల్ చేసినంత మాత్రాన కేసు బలహీన పడినట్లు కాదు. మా న్యాయపోరాటం ఆగదు. నిందితులు తప్పించుకోలేరు, శిక్ష తప్పదు. డ్రైవర్ సుబ్రహ్మణ్యం తల్లిదండ్రుల ఇంటి వద్ద గుర్తుతెలియని వ్యక్తులు తిరుగుతున్నారు. నవంబర్ 30లోగా కేసు విచారణ పూర్తై తీర్పు వస్తుంది. నాన్ బెయిలబుల్ వారెంట్ రద్దు తప్పుడు సంకేతాలు తీసుకువెళ్తుంది. హత్య కేసులో ఎమ్మెల్సీ అనంతబాబు భార్య లక్ష్మీదుర్గ పాత్రపై ఆధారాలు ఉన్నాయని తెలిపారు.

# పేదరిక నిర్మూలన కోసమే పీ4 స్వర్ణాంధ్ర 2047 కార్యక్రమం..

### ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ





**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 30 నంది పత్రిక** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర 2047 కార్యక్రమం మొదటి వార్షికోత్సవ సందర్భంగా ఆళ్లగడ్డ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు.పి4 కార్యక్రమం ద్వారా నిరుపేద కుటుంబాలకు వారికి ఆర్థిక సాయం అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ముందు తీసుకెళ్లడం జరిగిందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు అందులో భాగంగా ఆళ్లగడ్డ నియోజవర్గంలో మొత్తం 936 మంది మార్గదర్శిలు 9133 మంది బంగారు కుటుంబాలను ఎంచుకోవడం జరిగిందని వారికి మార్గదర్శి బంగారు కుటుంబాలను అందించి సేవలను గుర్తించి ఆళ్లగడ్డ నియోజకవర్గం నుంచి ముగ్గరిని ఎంచుకోవడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'స్వర్ణాంధ్ర 2047' విజన్‌లో భాగంగా ' పి 4' (పబ్లిక్,ప్రైవేట్,పీపుల్ పార్ట్నర్షిప్)అనేది అత్యంత ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం. 2047 నాటికి రాష్ట్రంలో జీరో పావర్టీ (పేదరికం లేని సమాజం) సాధించడం దీని ముఖ్య ఉద్దేశం.ఇది ప్రభుత్వం,ప్రైవేటు సంస్థలు మరియు ప్రజల భాగస్వామ్యంతో అత్యంత పేద కుటుంబాలను ఆదుకునేలా రూపొందించబడింది.రాష్ట్రంలోని అత్యంత నిరుపేద కుటుంబాలను గుర్తించి, వారికి ఆర్థిక స్వావలంబన కల్పించి పేదరికం నుండి బయటపడేయడం.10% సంపన్న కుటుంబాలు,కార్పొరేట్ సంస్థలు లేదా దాతలు పేద కుటుంబాలను దత్తత తీసుకుని 'మార్గదర్శకులు'గా వ్యవహరిస్తారు. గ్రామ సచివాలయాలు,మండల, జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో పి 4 సొసైటీలు ఏర్పాటు చేసి పేదరిక నిర్మూలన పర్యవేక్షిస్తారు. ఇప్పటికే వేలాది మంది 'మార్గదర్శకులు' రిజిస్టర్ చేసుకుని,పేద కుటుంబాలను దత్తత తీసుకునే ప్రక్రియ కొనసాగుతోందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. ఈ సందర్భంగా బంగారు కుటుంబాలకు అందించిన సేవలను గుర్తించి నియోజకవర్గ నుండి ముగ్గురు ఎన్నుకోవడం జరిగిందని ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన హుస్సేన్ భాష మరియు మహేశ్వర్ రెడ్డిలకు ప్రశంసా ప్రశంసా లను అందజేసి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నూర్జహాన్ బేగం, ఎమ్మార్వోజ్యోతి రత్నకుమారి, ఇతర మండల ఎమ్మార్వోలు ఎంపీడీవోలు అన్ని శాఖల అధికారులు టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# తెలుగుదేశం పార్టీలో కార్యకర్తలకే అగ్ర తాంబూలం ఎమ్మెల్యే బుడ్డా.



**వెలుగోడు మార్చి 30 నంది పత్రిక**: తెలుగుదేశం పార్టీలో పార్టీ కోసం పాటుపడిన కార్యకర్తకే పార్టీలో అగ్ర తాంబూలం అని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న కార్యకర్తలకు కూడా రాష్ట్రస్థాయి పదవులు రావడం ఇందుకు నిదర్శనం అన్నారు. నియోజకవర్గంలోనీ ఐ టి డి పి నియోజకవర్గ ఇన్చార్జ్ షేక్ హుస్సేన్ సాహెబ్ తన టీం తో తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం చేసిన సేవలకు ప్రతిఫలంగా నియోజకవర్గం ఐ టీడీపీ ఇంచార్జ్ హుస్సేన్ సాహెబ్ తో పాటు కమిటీ సభ్యులందరినీ శాలువలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా షేక్ హుస్సేన్ మాట్లాడుతూ తన కుటుంబం నందమూరి కుటుంబ అభిమానులుగా మరియు బుడ్డా కుటుంబ విధేయులుగా ఉంటూ తెలుగుదేశం పార్టీకి సేవలందించామన్నారు. అదేవిధంగా తాను కూడా ఊహ తెలిసినప్పటి నుండి అదే బాటలో నడుస్తూ బుడ్డా రాజశేఖర రెడ్డి వర్గంగా ,విధేయులుగా, అభిమానులుగా ఉంటూ, ఆయన ఆదేశాలను పాటిస్తూ, పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు. తాను మొదట వెలుగోడు మండల స్థాయిలో సి బి ఎన్ ఆర్మీ మండల కన్వీనర్ గా, తర్వాత నియోజక వర్గం సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా, విధులు నిర్వహించామన్నారు. ప్రస్తుతం ఐ టి డి పి నియోజకవర్గం ఇన్చార్జిగా కొనసాగుతున్నమన్నారు. తాము బుడ్డా అభిమానులుగా, ఆయన సలహాలు సూచనలు పాటిస్తూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. నేడు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి తనను తన ఐటిడిపి సభ్యులను ఘనంగా సన్మానించడం తామంతా హర్షిస్తున్నామని, బుడ్డా రాజశేఖర రెడ్డి గారికి కృతజ్ఞులుగా ఉంటామన్నారు. మాకు అన్ని విధాలుగా సహకరించిన నియోజక వర్గం నాయకులకు, కార్యకర్తలకు మరి ముఖ్యంగా వెలుగోడు మండల తెలుగుదేశం నాయకులకు, కార్యకర్తలకు, ఐ టి డి పి టీం సభ్యులకు, కృతజ్ఞునిగా ఉంటానన్నారు.

## బంగారు గని వద్ద దాడి - 70మంది మృత్యువాత

దక్షిణ సూడాన్ మరోసారి మృత్యుఘోషతో విలవిలలాడిపయింది. రాజధాని జుటా శివార్లలోని ఓ బంగారు గని వద్ద తలెత్తిన వివాదంలో గుర్తు తెలియని వ్యక్తులు కాల్పులు జరపగా.. 70 మందికి పైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. 'ఓ బంగారు గనిపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారు. ఈ ఘటనలో 70 మందికిపైగా మరణించారు. అనేక మంది గాయపడ్డారు' అని పోలీసులు తెలిపారు. దక్షిణ సూడాన్ ప్రతిపక్ష పార్టీ 'సూడన్ పీపుల్స్ లిబరేషన్ మూవ్‌మెంట్ ఇన్ అపోజిషన్' ఈ దాడిని ఖండించింది. ప్రభుత్వ బలగాలే ఈ దుశ్చర్యకు పాల్పడ్డాయని ఆరోపించింది.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com